# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 131 | శనివారం 10-05 -2025 | పేజీలు : 12 | వెల - 3




## హై అలర్ట్!

- భద్రత.. కట్టుదిట్టం
- తీరాన ముమ్మర గస్తీ
- కోస్ట్‌గార్డ్, మెరైన్ బృందాల తనిఖీ
- చమురు నిక్షేపాలకు ప్రత్యేక రక్షణ
- విమానాశ్రయంలో రెడ్ అలర్ట్
- 800 ఏపీఎస్‌పీఎఫ్ సిబ్బంది
- 3 రోజులుగా సాగుతున్న మాక్‌డ్రిల్

ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో దేశ సంపదలో కీలకంగా ఉండే క ృషా? గోదావరి బేసిన్ పరిధిలోని చమురు, సహజ వాయువు క్షేత్రాల వద్ద హైఅలర్ట్ ప్రకటించారు. తీర ప్రాంతం వెంబడి ఉన్న అపార చమురు నిక్షేపాలు కలిగిన ప్లాంట్ల వద్ద




గ్రామాల్లో రెవెన్యూ సమస్యల పరిషారం కోసం గ్రామానికి ఒక పాలనాధికారి (జీపీవో)ను నియమించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. గతంలో గ్రామ రెవెన్యూ అధికారి (వీఆర్వో) గ్రామ రెవెన్యూ అసిస్టెంట్ (వీఆర్ఏ)గా పనిచేసిన వారిలో ఆసక్తి ఉన్న వారి నుంచి ప్రభుత్వం దరఖాస్తులను ఆహ్వానించింది. వీఆర్వోల నుంచి 39 మంది, వీఆర్ఏల నుంచి 71 మంది, మొత్తం 110 మంది దరఖాస్తు చేసుకున్నారు. వచ్చే వారంలో వీరికి స్క్రీనింగ్ పరీక్ష నిర్వహించి ఎంపిక చేసి నియామకపత్రాలను అందజేయనున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 2015లో రెవెన్యూ చట్టంలో మార్పులు, చేర్పులు చేసేందుకు భూ ప్రక్షాళన చేపట్టిన విషయం తెలిసిందే. పాత పట్టాదారు పాసు పుస్తకాల స్థానంలో హైసెక్యూరిటీ పాసు పుస్తకాలను ప్రభుత్వం జారీ చేసింది. భూ రికార్డుల ప్రక్షాళనలో భాగంగా చాలా వకు తప్పిదాలు జరిగాయి. పట్టాదారుల పేర్లు, సర్వే నంబర్లు తప్పుగా రావడం, విస్తీర?ం ఎక్కువ, తక్కువ చూపడం, తదితర తప్పులు దొర్లాయి. అవే తప్పులతో భూముల వివరాలన్నింటికీ కంప్యూటరైజ్డ్ చేశారు. తప్పొప్పుల సవరణకు అవకాశం ఇవ్వకుండానే ప్రభుత్వం ధరణి పోర్టల్‌ను తీసుకు వచ్చింది. భూముల వివరాలను పోర్టల్‌లో పెట్టింది. ఆ వివరాలను ఎవరైనా చూసుకునే వీలు కల్పించింది. పహాణి పుస్తకాల్లో అనుభవదారు పేరు, కబ్జా కాలాన్ని తొలగించింది. తహసీల్దార్ కార్యాలయాల్లోనే వ్యవసాయ భూములను రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం కల్పించారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న వెంటనే మ్యుటేషన్ పూర్తి చేసి వారం, పది రోజుల్లో పట్టాదారు పాసు పుస్తకం ఇంటికి వచ్చేలా చేశారు. భూముల రిజిస్ట్రేషన్ కోసం స్లాట్ బుకింగ్ విధానాన్ని తీసుకువచ్చారు. ధరణి పోర్టల్‌లో పట్టాదారులుగా ఉన్న వారు మాత్రమే భూములను విక్రయించుకునే అవకాశం కల్పించారు. భూ రికార్డుల ప్రక్షాళన సమయంలో ఆన్‌లైన్‌లో ఒకరికి బదులు

- వచ్చే నెల నుంచి భూభారతి చట్టం అమల్లోకి..
- పూర్వ వీఆర్వో, వీఆర్ఏల నుంచి దరఖాస్తుల స్వీకరణ
- రెవెన్యూ సమస్యల పరిష్కారానికి గ్రామానికో అధికారి
- 110 దరఖాస్తుల రాక, స్క్రీనింగ్ టెస్టు ద్వారా ఎంపిక

## అవ్వ కోరిక తీర్చిన మనవడు

కాకినాడ చీఫ్ బ్యూరో మే 9 నంది పత్రిక పిఠాపురం ఎమ్మెల్యే ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ప్రజా ప్రతినిధి అయినప్పటికీ సినీ అభిమానులు ఉన్నారు అభిమానం ఆదరణ అలాగే ఉంటుంది పిఠాపురం నియోజకవర్గం, యు.కొత్తపల్లి మండలం కొత్త ఇసుకపల్లికి చెందిన 96 ఏళ్ల పోతుల పేరంటాలు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ మీద అభిమానంతో, ఆయన విజయం సాధించాలని



## మహానాడుపై సందిగ్ధత




## మిస్ వరల్డ్ పోటీలను వాయిదా వేయాలి






- కాంట్రాక్టర్ల మధ్య జగడం
- మార్కాపురం పట్టణ ప్రజలకు శాపం
- సాగర్ పైప్‌లైన్ పనులు పూర్తి చేయని వైనం
- దూపాడు-బోడిరెడ్డిపల్లి మధ్య నిలిచిన పనులు
- త్వరగా చేయకుంటే తాగునీటికి ఇబ్బందే

మార్కాపురం పట్టణ వాసుల దాహార్తిని తీర్చేది సాగర్ నీటి పథకమే. త్రిపురాంతకం మండలం దూపాడు నుంచి 28 కిలోమీటర్ల మేర పైప్‌లైన్ ద్వారా నీటి సరఫరా సక్రమంగా జరిగితే పురప్రజలకు ఎలాంటి ఇబ్బంది ఉండదు. గత కొన్నేళ్లుగా ఓ కీలకమైన పని పెండింగ్‌లో ఉండటంతో సమ్మర్ స్టోరేజీ ట్యాంకు నిండా నీళ్లు ఉన్నా సక్రమంగా తాగునీటిని అందించలేని దుస్థితి నెలకొంది. వాస్తవానికి మూడు రోజులకొకసారి పట్టణ ప్రజలకు సాగర్ నీటిని అందించాలి. కానీ ప్రస్తుతం ఆ పరిస్థితి లేదు. వారం పదిరోజులకొకసారి ఇస్తున్నారు. సాగర్ పైప్‌లైన్ పనులు పూర్తికాకపోవడం వల్లనే ఈ పరిస్థితి నెలకొంది.




## జిల్లా కాఫీ టేబుల్ బుక్ ను ఆవిష్కరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

- : జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశాలతో కాఫీ టేబుల్ బుక్ సిద్ధం
- : జిల్లా యొక్క గొప్ప వారసత్వం, సంస్కృతి, సంప్రదాయాలు, కళ, సాంప్రదాయ పద్ధతులు మరియు ఆచారాలు, జనాభా, భౌగోళిక శాస్త్రం, పర్యాటకం, ఆర్థిక వ్యవస్థ, వ్యవసాయం మరియు ఇతర ముఖ్యమైన అంశాల కలబోత "కాఫీ టేబుల్ బుక్"

అనంతపురం, చీఫ్ బ్యూరో మే 9 పల్లె వెలుగు

ఉరవకొండ నియోజకవర్గం వజ్రకరూరు మండలం ఛాయాపురంలో శుక్రవారం ఏర్పాటుచేసిన ప్రజావేదిక సభలో గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా కాఫీ టేబుల్ బుక్ ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక %d% ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్, జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందరరేగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ జిల్లా కాఫీ టేబుల్ బుక్ ని అదుతేమైన బుక్ గా అభివరి?ంచారు. జిల్లా కాఫీ టేబుల్ బుక్ తయారుచేయడం పట్ల జిల్లా కలెక్టర్ కి అభినందలు తెలిపారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశాలతో జిల్లా కాఫీ టేబుల్ బుక్ ను బెంగళూరుకు చెందిన బంక్ ల్యాబ్ ప్రతినిధులు 128 పేజీలతో తయారు చేశారు. అన్ని శాఖల జిల్లా అధికారులతో సమాచారం సేకరించి బంక్ ల్యాబ్ ప్రతినిధులు జిల్లా కాఫీ టేబుల్ బుక్ సిద్ధం చేశారు. అనంతపురం జిల్లా యొక్క గొప్ప వారసత్వం, సంస్కృతి, సంప్రదాయాలు, కళ, సాంప్రదాయ పద్ధతులు మరియు ఆచారాలు, జనాభా, భౌగోళిక శాస్త్రం, పర్యాటకం, ఆర్థిక వ్యవస్థ, వ్యవసాయం మరియు ఇతర ముఖ్యమైన అంశాలను సంగ్రహించి, దాని యొక్క ఆకర్షణీయమైన కథనాన్ని అల్లడమే లక్ష్యంగా జిల్లా కాఫీ టేబుల్ బుక్ తయారు చేయడం ఆకర్షణీయంగా నిలిచింది.

## తెలుగు జవాను వీరమరణం

- పాక్ సైనికులతో వీరోచితంగా పోరాడుతూ అమరుడైన అగ్నివీర్ మురళీనాయక్
- ఆపరేషన్ సిందూర్ కోసం జమ్ము సరిహద్దులకు
- అంతకుముందే తల్లిదండ్రులతో ఫోన్‌లో కబుర్లు
- అమ్మానాన్న జాగ్రత్త అంటూ స్నేహితుడికి ఫోన్
- తర్వాత గంటల వ్యవధిలోనే అమరుడైన మురళి
- జవాను కుటుంబానికి సీఎం పరామర్శ.. 5 లక్షల సాయం
- నేడు శ్రీ సత్యసాయి జిల్లా కళ్లితండాకు భౌతికకాయం





జమ్ము కశ్మీర్‌లో తెలుగు జవాన్ మురళీ నాయక్(23) వీరమరణం పొందారు. దేశ రక్షణకు సేవలందిస్తూ పాక్ జవాన్ల తూటాలకు బలయ్యారు. సరిహద్దుల్లో హోరాహోరీగా జరిగిన కాల్పుల్లో ఆయన మృతిచెందినట్లు శుక్రవారం ఉదయం కుటుంబ సభ్యులకు ఆర్మీ క్యాంప్ అధికారులు

# నీళ్లున్నా.. ఇక్కట్లే!

ఆ పనులు చేపట్టిన కాంట్రాక్టర్ల మధ్య బిల్లుల చెల్లింపుల విషయంలో ఏర్పడిన వివాదమే ఇందుకు కారణం.

**పైప్‌లైన్‌తోనే సమస్య అంతా** 2007లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం మార్కాపురం పట్టణానికి సాగర్ నీటిని అందించేందుకు రూ.45కోట్లతో దూపాడు నుంచి మార్కాపురం వరకు పైప్‌లైన్ నిర్మాణం చేపట్టింది. అప్పట్లో మొత్తం 28 కిలోమీటర్లకుగాను దూపాడు నుంచి బోడిరెడ్డిపల్లె జంక్షన్ వరకు 3.5 కిలోమీటర్ల మేర ప్రయోగాత్మకంగా జీఆర్పీ పైప్‌లైన్ ఏర్పాటు చేశారు. అక్కడ నుంచి మార్కాపురం వరకు 24.5 కిలో మీటర్ల వరకు డీఐ పైప్‌లైన్ వేశారు. పథకం ప్రారంభమైన నాటి నుంచి సుమారు దశాబ్ద కాలంపాటు ఆ 3.5 కిలోమీటర్ల పరిధిలోనే నెలకు రెండుసార్లైనా లీకులు ఏర్పడేవి. దీంతో మరమ్మతుల ఖర్చులు మునిసిపాలిటీకి తలకుమించిన భారమైంది. ఈనేపథ్యంలో 2018లో అప్పటి టీడీపీ ప్రభుత్వం పాతదాని స్థానే నూతన పైప్‌లైన్ ఏర్పాటుకు టెండర్లు పిలిచింది. ఎన్నికలకు ముందు కావడంతో కాంట్రాక్టర్లు ఎవరూ ముందుకు రాలేదు. తదనంతరం 2022లో వైసీపీ హయాంలో మళ్లీ ఈ పనికి టెండర్లు పిలిచింది. ఏవీఆర్ ఇన్‌ఫ్రా సంస్థ పనులను దక్కించుకుని వేరొకరికి సబ్ కాంట్రాక్ట్ ఇచ్చింది. కాంట్రాక్టర్ మాత్రం బిల్లులు పడడం లేదనే కారణంతో మూడేళ్ల కాలంలో ఇప్పటికి రెండు కిలోమీటర్ల మేర మాత్రమే పైప్‌లైన్ వేశారు. ఒప్పందం ప్రకారం ఆరు నెలల్లో ఆ పనిని పూర్తి చేయాల్సి ఉంది. ప్రస్తుతం ఇంకా 1.5 కిలోమీటర్ల మేర పని పెండింగ్‌లో ఉంది.

**కాంట్రాక్టర్ల మధ్య బిల్లుల గొడవతోనే జాప్యం** పైప్‌లైన్ పనులను 2022లో ప్రారంభించిన సబ్ కాంట్రాక్టర్ మొదటి నుంచి నత్తనడకనే సాగించారు. అప్పటివరకు చేసిన 2 కిలోమీటర్ల పనికి 2024 సాధారణ ఎన్నికలకు మూడు మాసాల ముందు రూ.2కోట్ల మేర బిల్లులను ప్రభుత్వం చెల్లించింది. మిగిలిన 1.5 కిలోమీటర్ల మేర పనులు గట్టిగా చేస్తే నెలరోజుల్లోనే పూర్తయ్యేవి. కానీ ఆ దిశగా సబ్ కాంట్రాక్టర్ చొరవ చూపలేదు. ప్రధాన కారణం కాంట్రాక్టర్ ఏవీఆర్ ఇన్‌ఫ్రా యజమాని అయిన ఓ మాజీ ఎమ్మెల్యే 2024 ఎన్నికల్లో వైసీపీ తరపున పోటీ చేసినప్పుడు బిల్లులు వాడుకున్నారని అప్పట్లో విమర్శలు వచ్చాయి. పనిచేసింది సబ్ కాంట్రాక్టర్ అయినా బిల్లులు ప్రధాన కాంట్రాక్టర్ వాడుకోవడంతోనే పనులను నిలిపివేసినట్లు తెలిసింది. వారి మధ్య బిల్లుల లెక్కలు తేలకపోవడంతోనే నేటికీ పనుల్లో ఎలాంటి పురోగతి లేదని సమాచారం. వాస్తవానికి సబ్ కాంట్రాక్టర్ ప్రస్తుత ప్రభుత్వ నాయకుడైనా కీలకమైన ఈ పనిని పూర్తి చేయకపోవడంతో ప్రజలు బహిరంగంగానే విమర్శలు చేస్తున్నారు.

# తెలుగు జవాను వీరమరణం

పేద కుటుంబం నుంచి.. సమాచారం అందించారు. శ్రీసత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కల్లి తండాకు చెందిన మురళీ నాయక్ 2022 నవంబరులో అగ్నివీర్‌లో ఉద్యోగం సాధించి, నాసిక్‌లో శిక్షణ తీసుకున్నారు. అస్సాంలో విధుల్లో ఉంటున్న ఆయన్ను ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా జమ్మూకశ్మీర్ సరిహద్దులకు పిలిపించారు. గురువారం అర్ధరాత్రి 12గంటల సమయంలో రాజౌరీ సెక్టార్‌లోని ఎల్‌వోసీ వద్ద పాక్ సైన్యం కాల్పులకు తెగబడింది. వారికి తగిన బుద్ధి చెప్పడానికి భారత్ కూడా ఎదురుకాల్పులు ప్రారంభించింది. యుద్ధ రంగంలో వీరోచితంగా పోరాడుతున్న మురళీ నాయక్‌కు పాక్ సైనికుల తూటాలు తగలడంతో తీవ్రంగా గాయపడ్డారు. మెరుగైన చికిత్స కోసం విమానంలో ఢిల్లీకి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే వీరమరణం పొందినట్టు తెలిసింది. ఒక్కగానొక్క కూమారుడు ఇక లేడన్న విషయం తెలియగానే తల్లిదండ్రులు శోకసముద్రంలో మునిగిపోయారు. మురళీనాయక్ భౌతిక కాయాన్ని శనివారం కల్లితండాకు తీసుకురానున్నారు. ఆయన అంత్యక్రియలను ప్రభుత్వ లాంచనాలతో నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. గడ్డం తండా పంచాయతీ పరిధిలోని కల్లితండాకు చెందిన శ్రీరామ్‌నాయక్, జ్యోతిబాయి దంపతులకు మురళీ నాయక్ ఒక్కరే సంతానం. వీరికి తండాలో ఒకటిన్నర ఎకరం పొలం ఉంది. వ్యవసాయ పనులు ఉన్నప్పుడు తండాలో ఉంటారు. ఆ తర్వాత ఉపాధి కోసం తల్లిదండ్రులు ముంబై వెళ్తుంటారు. అక్కడ శ్రీరామ్‌నాయక్ చిరువ్యాపారం చేసేవారు. తల్లి ఇళ్లలో పనిచేస్తారు. మురళికి మూడేళ్ల వయసు ఉన్నప్పటి నుంచి వీరు ముంబైకి వలస వెళుతున్నారు. దీంతో మురళీనాయక్ సోమందేపల్లి మండలం నాగినాయినిచెరువు తండాలో అమ్మమ్మ శాంతిబాయి, తాతయ్య నానేనాయక్ వద్ద ఉంటూ చదువుకున్నారు. అగ్నివీర్‌లో చేరాక ఏడాది క్రితం స్వగ్రామం కల్లితండాకు వచ్చి, వారం రోజులు ఉన్నారు. తండాలో జాతర ఉండటంతో మురళి తల్లిదండ్రులు రెండు నెలల క్రితం ముంబై నుంచి స్వస్థలానికి తిరిగి వచ్చారు. కుమారుడికి ఫోన్ చేసి, జాతరకు రావాలని పిలిచారు. కానీ సెలవులు దొరకడం లేదని, రాలేనని చెప్పారు.

**ఒక్కరోజైనా ఆర్మీలో..** అగ్నివీర్ శిక్షణకు వెళ్లే సమయంలో మురళీ నాయక్‌ను తల్లిదండ్రులు వారించారు. ఈ ఉద్యోగం వద్దని, మరొకటి చూసుకోవాలని వారు ఎంత చెప్పినా మురళి ఒప్పుకోలేదు. 'ఒక్కరోజైనా ఆర్మీలో పనిచేయాలని ఉంది' అని తన సంకల్పాన్ని తల్లిదండ్రులకు వివరించి, ఒప్పించాడని అతని స్నేహితులు రాజశేఖర్, బాలు, రాజ్‌కుమార్ గుర్తు చేసుకున్నారు.

**మంత్రి సవితను తండాకు పంపిన సీఎం** అనంతపురం జిల్లా పర్యటనకు శుక్రవారం వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు, పుట్టపర్తి విమానాశ్రయంలో దిగిన వెంటనే మురళీ నాయక్ వీరమరణం గురించి తెలుసుకున్నారు. వెంటనే తండాకు వెళ్లి వీర జవాను కుటుంబానికి ధైర్యం చెప్పాలని మంత్రి సవితను ఆదేశించారు. దీంతో ఆమె కల్లి తండాకు వెళ్లి మురళి తల్లిదండ్రులను ఓదార్చారు. ఆ కుటుంబానికి రూ.5లక్షల ఆర్థిక సాయం అందజేశారు. తీవ్ర భావోద్వేగానికిలోనైన మంత్రి.. కంట తడిపెట్టారు. మురళీ నాయక్ విగ్రహాన్ని శ్రీసత్యసాయి జిల్లా గోరంట్ల సర్కిల్‌లో ఏర్పాటు చేస్తామని మంత్రి సవిత ప్రకటించారు.

**ఫోన్‌లో జగన్ పరామర్శ** మురళీ నాయక్ తల్లిదండ్రులను మాజీ సీఎం జగన్ ఓదార్చారు. వైసీపీ జిల్లా అధ్యక్షురాలు ఉష శ్రీచరణ్ తండాకు వెళ్లి ఆ కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం జగన్‌కు ఫోన్‌చేసి వారితో మాట్లాడించారు. 'మీ కుటుంబానికి దేశం, వైసీపీ, నేను అండగా ఉంటాం. అధైర్యపడవద్దు. త్వరలో వచ్చి మిమ్మల్ని కలుస్తా..' అని వారితో జగన్ చెప్పారు.

**దేశం కోసం..** తన ఒక్కగానొక్క కుమారుడు దేశం కోసం వీరమరణం పొందడం ఎంతో గర్వంగా ఉందని మురళీ నాయక్ తండ్రి శ్రీరామ నాయక్ అన్నారు. చిన్నప్పటి నుంచి ఆర్మీలో చేరాలని చెప్పేవాడని, ఆఖరికి దేశం కోసమే ప్రాణాలు అర్పించాడని అన్నారు. 'జైహింద్... జై భారత్' అని ఉద్వేగంగా అన్నారు.

**రాత్రి గడిస్తే పునర్జన్మే..**

మురళీ నాయక్ గురువారం రాత్రి 7 నుంచి 8 గంటల మధ్యలో తల్లిదండ్రులకు ఫోన్‌చేసి, క్షేమసమాచారాలు అడిగారు. తరువాత 9 గంటల సమయంలో స్నేహితుడు వినోద నాయక్‌కి ఫోన్ చేశారు. సరిహద్దుల్లో భీకర పోరు సాగుతోందని అక్కడి పరిస్థితిని వివరించారు. 'నా గురించి భయం లేదు. కానీ అమ్మనాన్నలపైనే బెంగ. నాకు ఏదైనా జరగరానిది జరిగితే వారిని బాగా చూసుకో' అని కోరారు. ఈ రాత్రి గట్టెక్కితే తనకు పునర్జన్మే అన్నాడని వినోద్ ఆవేదన వ్యక్తం చేశారు. కుమారుడి మరణవార్త విన్న తల్లి జ్యోతిబాయి సొమ్మసిల్లి పడిపోయారు. స్ప ృహలోకి వచ్చిన తరువాత గుండెలవిసేలా రోదించారు.

**పవన్ కల్యాణ్ నివాళులు** సరిహద్దుల్లో వీరమరణం పొందిన జవాన్ మురళీ నాయక్ త్యాగాన్ని భారత జాతి ఎన్నడూ మరచిపోదని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నివాళు లర్పించారు. యువ జవాన్ దేశ రక్షణకు అంకితమై, సమర భూమిలో అమరులయ్యారని పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. మురళి తల్లిదండ్రులకు, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆ కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటుందని పవన్ భరోసా ఇచ్చారు.

**మీ ఆవేదన తీర్చలేనిది..: సీఎం** 'దే'శం కోసం మీ బిడ్డ ప్రాణత్యాగం చేశారు. ఆ త్యాగం ఊరికే పోదు. మేమందరం మీ వెంట ఉంటాం. ధైర్యంగా ఉండండి' అని మురళీనాయక్ తల్లిదండ్రులను సీఎం చంద్రబాబు ఫోన్‌లో ఓదార్చారు. 'మీ ఆవేదన తీర్చలేనిది. అధైర్యపడవద్దు. దేశం మీ వెంట ఉంటుంది. మీ కుటుంబాన్ని అన్ని విధాలా అదుకుంటాం' అని వారికి భరోసా ఇచ్చారు. కాగా, అనంతపురం జిల్లా వజ్రకరూరు మండలం ఛాయాపురం గ్రామంలో నిర్వహించిన ప్రజావేదికలో మురళీ నాయక్ ఆత్మశాంతి కోసం సీఎం రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతపురం జిల్లా పర్యటన అనంతరం తిరుగు ప్రయాణంలో భాగంగా సాయంత్రం సీఎం చంద్రబాబు కర్నూలు (ఓర్వకల్లు) విమానాశ్రయానికి చేరుకున్నారు. వీరజవాను మురళీ నాయక్ చిత్రపటం ఎదుట పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. అనంతరం ప్రత్యేక విమానంలో సీఎం అమరావతికి బయలుదేరి వెళ్లారు.

**రాష్ట్రానికి గర్వకారణం: మంత్రి లోకేశ్**

'యుద్ధభూమిలో పాక్ సైనికులతో పోరాడుతూ మురళీనాయక్ వీర మరణం పొందారు. ఈ విషయం తీవ్ర ఆవేదనకు గురిచేసింది. మురళీ నాయక్ చూపిన ధైర్యసాహసాలు రాష్ట్రానికే గర్వకారణం. ఆయన కుటుంబానికి అన్నివిధాలా అండగా నిలుస్తాం' అని మంత్రి పేర్కొన్నారు. కాగా, దేశ రక్షణలో మురళి చూపిన ధైర్యసాహసాలు, పోరాట పటిమకు యూవత్ దేశం గర్విస్తోందని మంత్రి అచ్చెన్నాయుడు నివాళులు అర్పించారు. యువ జవాన్ పేరు చరిత్రపుటల్లో చిరస్మరణీయంగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. కాగా, దేశ రక్షణ కోసం మురళీ నాయక్ ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని ఎమ్మెల్యే నందమూరి బాలక ృష? అన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# హై అలర్ట్!

భద్రతను కట్టుదిట్టం చేశారు. శాటిలైట్ ద్వారా నిఘా పెంచారు. సముద్రం వెంబడి కోస్టుగార్డు, మెరైన్ పోలీసుల గస్తీ నౌకలు పర్యవేక్షిస్తున్నాయి. గత మూడు రోజులుగా కోనసీమలోని సముద్ర తీరం వెంబడి ఉన్న చమురు, గ్యాస్ నిక్షేపాల కేంద్రాల వద్ద సీఐఎస్ఎఫ్, పోలీసు, అగ్నిమాపక సిబ్బంది మాక్‌డ్రిల్ నిర్వహిస్తున్నారు. అనివార్య పరిస్థితుల్లో సైరన్ వినిపిస్తే ప్రజలు ఎలా స్పందించాలి అనే దానిపై కూడా వారు స్థానికులకు అవగాహన కల్పిస్తున్నారు. రహదారులపై అర్ధరాత్రుళ్లు తనిఖీ లు చేస్తున్నారు. అనుమానితులను ప్రశ్నిస్తున్నారు. ఎక్కడి నుంచి వస్తున్నారు? ఎక్కడికి వెళు తున్నారు? వంటి విషయాలపై ఆరా తీస్తున్నారు. మొత్తంగా కోస్తా తీరంలో బలగాలన్నీ అప్రమత్తమయ్యాయి.

**తీరాన నిఘా...** కోనసీమ జిల్లా పరిధిలోని అంతర్వేది నుంచి ఐ.పోలవరం మండలం హెూప్‌ఐలాం డ్ వరకు ఉన్న సముద్ర తీరం వెంబడి అపార చమురు, సహజ వాయువుల నిక్షేప కేంద్రాలు ఉన్నాయి. సముద్రపు లోతు జలాల్లో బావుల ద్వారా ఉత్పత్తి అయ్యే గ్యాస్, ఆయిల్‌ను ప్లాంట్ల ద్వారా శు ద్ధిచేసి విశాఖ లేదా ఇతర రాష్ట్రాలకు తరలించడం ద్వారా వేల కోట్ల ఆదాయాన్ని ఆ సంస్థలు ఆర్జిస్తున్నాయి. జిల్లా పరిధిలోని రిలయన్స్, జీఎస్‌పీఎస్, ఎస్.యానాంలోని వేదాంత, ఓడలరేవులోని ఓఎన్జీసీ ప్లాంటు, కేశనపల్లి, కరవాక ప్రాంతాల్లో ఉన్న ప్లాంట్లతో పాటు అత్యంత కీలకంగా ఉండే నగరంలోని జీసీఎస్‌లతో పాటు కోనసీమవ్యాప్తంగా 30కు పైగా ప్రాంతాల్లో చమురు, సహజవాయువుల అన్వేషణ కేంద్రాలు ఉన్నాయి. సీఎస్ఎఫ్, అగ్నిమాపక, పోలీస్‌తో పాటు స్థానికంగా ఉండే వివిధ శాఖల అధికారుల పర్యవేక్షణలో మాక్‌డ్రిల్ నిర్వహిస్తూ ఆయా ప్రాంతాల్లోని ప్రజలను చైతన్యవంతులను చేస్తున్నారు. అగ్ని ప్రమాదాలు, పేలుళ్లు, అనుమానాస్పద వస్తువులు కనిపించినప్పుడు తీసుకోవాల్సిన చర్యలపై ఉప్పలగుప్తం మండలం ఎస్.యానాంలో రూరల్ సీఐ ప్రశాంత్‌కుమార్, మెరైన్ పోలీసులు, వేదాంత సిబ్బంది స్థానిక ప్రజలకు అవగాహన కల్పించారు. ప్లాంట్ల పరిసరాల్లో ప్రజల కదలికలపై నిఘా ఉంచాల్సిందిగా సూచించారు. చమురు క్షేత్రాల వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆయా కంపెనీలకు చెందిన ప్రతినిధులతో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్, జిల్లా ఎస్పీ బి.క ృష?రావు సమీక్ష నిర్వహించి సూచనలు చేశారు. సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని, ఇతర వ్యక్తుల సంచారంపై నిఘా ఉంచాలని, సంస్థల్లో పనిచేసే ఉద్యోగులు, వారి కదలికలపై కూడా నిఘాను పటిష్టం చేయాల్సిందిగా సూచించారు. సముద్రపులోతు జలాల్లో ఉన్న వివిధ సంస్థలకు చెందిన ఆఫ్‌షోర్ ప్లాట్‌ఫారాల వద్దకు నౌకలు, భారీ బోట్‌లు వంటివి ప్రయాణించకుండా కోస్ట్‌గార్డు బ ృందాలు నిఘా ఉంచాయి. రిలయన్స్, గుజరాత్ పెట్రోలియం, ఓఎన్జీసీ సంస్థలతోపాటు ఇతర ప్రైవేటు సంస్థలకు చెందిన ఫ్లాట్‌ఫారాల ద్వారా చమురు, సహజవాయువుల అన్వేషణ జరుగుతోంది. మరో వైపు కాకినాడ యాంకరేజ్, డీప్‌వాటర్ పోర్టులో భద్రతా సిబ్బందిని ఏర్పాటు చేశారు. కేసీపీఎల్‌లో కూడా వచ్చే, వెళ్లే షిప్‌లను పరిశీలిస్తున్నారు. సముద్రంలో కేజీ బేసిన్ చమురు క్షేత్రాలు సమీపంలోకి ఎవరూ రాకుండా ముమ్మర గస్తీ నిర్వహిస్తున్నారు. సీకోస్టల్‌లో ఎక్కువగా కర్మాగారాలు, ఆయిల్ రిఫైనరీలు అధికంగా ఉన్న నేపథ్యంలో స్థానిక సెక్యూరిటీ విభాగాలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కాకినాడ జిల్లా ఎస్పీ బిందుమాధవ్ ఆదేశాల మేరకు తీర ప్రాంతంలో పెట్రోలియం స్టోరేజ్ కేంద్రాలు, కర్మాగారాల్లో భద్రతా సిబ్బందిని జిల్లా పోలీ సు యంత్రాంగం అప్రమత్తం చేసింది. ఐవో సీఎల్, బీపీసీఎల్,హెచ్‌పీసీఎల్ వంటి పెట్రోలియం స్టోరేజ్ కేంద్రాలు, కార్మాగారాల్లో ఇత రులను అనుమతించొద్దని భద్రత సిబ్బందికి హెచ్చరికలు జారీచేశారు. అలాగే బాంబ్ స్క్వాడ్స్, డ్రోన్ బ ృందాలు, కోస్ట్ గార్డ్స్, కేఎస్‌పీఎల్ సెక్యూరిటీ సిబ్బందికి సూచించారు.

**విమానాశ్రయంలో అణువణువు తనిఖీలు..** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాలతో ఆంధ్ర ప్రదేశ్ ప్రత్యేక రక్షక దళం(ఏపీఎస్‌పీఎఫ్) అప్రమత్త మైంది.కమాండెంట్ కేఎన్ రావు స్వీయ పర్యవేక్ష ణలో భద్రత కట్టుదిట్టం చేశారు. ఉమ్మడి తూర్పు గోదావరిలోని అన్నవరం దేవస్థానం, కాకినాడ రిల యన్స్,ఓఎన్జీసీ రిగ్‌లు, యాంకరేజీ పోర్టు, రాజమండ్రి ఓఎన్జీసీ బేస్ పరిధిలోని కోనసీమ జిల్లాలోని క ృష?-గోదావరి బేసిన్ బావులు, రాజ మహేంద్రవరం విమానాశ్రయం, బ్యాంకు చెస్ట్‌ల కు ఏపీ ఎస్‌పీఎఫ్ సుమారు 800 మంది సుశిక్షి తులైన పోలీసులతో భద్రత కల్పిస్తోంది. కోనసీ మలోని గ్యాస్ పైపులైన్లను నిరంతరంగా పహారా కాస్తున్నారు. రాజమండ్రి ఎయిర్ పోర్టులో రెండంచెల భద్రత ఏర్పాటు చేశారు. వీవీఐపీ, వీఐపీ వంటి హెూదాలతో సంబంధం లేకుండా ప్రయాణికులను క్షుణ?ంగా తనిఖీ చేస్తున్నారు. అన్నిచోట్లా నిఘా ముమ్మరం చేశారు. మెటల్, లగేజీ డిటెక్టర్లను ఏర్పాటు చేశారు. సందర్శకు లను ఇప్పటికే నిషేధించారు. రాజమండ్రి రైల్వే స్టేషన్‌లో స్వీయ రక్షణపై మాక్ డ్రిల్ నిర్వహిం చారు. రైల్వే రక్షణ దళం (ఆర్పీఎఫ్), ప్రభుత్వ రైల్వే పోలీసులు (జీఆర్పీ), సిబ్బంది ఎప్పుడైనా అవాంఛనీయ సంఘటనలు జరిగితే ఎలా స్పం దించాలనే దానిపై అవగాహన కల్పించారు.

**దేశ సరిహద్దుల్లో..** మా కుమారుడు దేశ రక్షణలో భాగస్వామి కావడం ఆనందంగా ఉంది. ఇటువంటి విపత్కర పరిస్థితుల్లో దేశ రక్షణకై పోరాడడం మామూలు విషయం కాదు.. ప్రాణాలెదురొడ్డి పోరాడాలి. మనం ఇక్కడ భయపడితే వారు అక్కడ భయపడతారు. అలా కాదు.. మనం ధైర్యంగా ఉండాలి.. వారిలో ధైర్యాన్ని నింపాలి.. ఇదీ అల్లవరం మండలం ఈటివారి గ్రామానికి చెందిన యీటి చిన శివకుమార్ తల్లిదండ్రులు గోపాలరావు, కాశీరామేశ్వరి స్పందన. మా రెండో అబ్బాయి యీటి చినశివకుమార్ 20 ఏళ్లుగా ఆర్మీ ఎయిడ్ డిఫెన్స్ విభాగంలో విధుల్లో ఉంటున్నాడు. ప్రస్తుతం భారత్-పాకిస్తాన్ దేశాల మధ్య యుద్ధం నెలకొన్న నేపథ్యంలో చినశివకుమార్ జమ్మూ బోర్డర్ సమీపాన ఉద్దంపూర్‌లో సైనిక విధుల్లో ఉన్నాడని వారు తెలిపారు. కుటుంబ పరంగా ఆందోళన కలిగిస్తున్నా, దేశం తరపున పోరాడుతున్నందుకు గర్వంగా ఉందని తెలిపారు.




## జిల్లా కాఫీ టేబుల్ బుక్ ను ఆవిష్కరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



ఐదు విభిన్న విభాగాలుగా నిర్మించబడిన ఈ పుస్తకం, అనంతపురం యొక్క సమ ృద్ధి (అనంత) యొక్క సారాంశాన్ని బహుళ ద ృక్కోణాల నుండి అన్వేషిస్తుంది, జిల్లా యొక్క ప్రత్యేక గుర్తింపుపై లోతైన మరియు ఆకర్షణీయమైన అంతర్ద ృష్టిని అందిస్తుంది. ప్రతి పాఠకుడిని ఆకర్షించే పుస్తకాన్ని స ృష్టించడమే లక్ష్యంగా, ప్రతి పేజీని మునుపెన్నడూ లేని విధంగా అనంతపురము జిల్లాను అన్వేషించడానికి ఈ పుస్తకం ఎంతో ఉపయోగపడుతుంది. రాయదుర్గంలో నేయబడిన చేతితో నేసిన శాలువాలో జిల్లా కాఫీ టేబుల్ బుక్ ని ఉంచి రాష్ట్ర ముఖ్యమంత్రితో ఆవిష్కరింపజేయడం అందరి ద ృష్టిని ఆకర్షించింది. ఈ బుక్ యొక్క ఉద్దేశ్యం పుస్తకంతో పాటు ఒక జ్ఞాపకాన్ని తీసుకెళ్లడం. ముడి విప్పడం ద్వారా జీరో వేస్ట్ ప్యాకేజీని స్వీకరించడం ఆవిష్కరిస్తుంది. పుస్తకం దాని చుట్టుతో అనంతపురము యొక్క సమ ృద్ధి యొక్క శ్వాస కథనాన్ని ఆవిష్కరిస్తోంది. జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ నేత ృత్వంలో 128 పేజీల ద ృశ్య ఆనందంతో కూడిన ఈ కాఫీ టేబుల్ పుస్తకం అన్ని విభాగాలలోని జిల్లా స్థాయి అధికారులు మరియు జిల్లా పర్యాటక మండలి సహకారంతో బహుళస్థాయి బుక్ గా రూపుదిద్దుకుంది. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో బెంగళూరులో ఉన్న డిజైన్ స్టూడియో అయిన బంక్ ల్యాబ్స్‌తో గత నాలుగు నెలలుగా ఈ కాఫీ టేబుల్‌ను రూపొందించారు. డిజైన్ బ ృందంలో ఆర్.అభిగ్న బి, ఆర్.సింధూర్ దత్తా మరియు ఆర్.నాగార్జున్ ఎన్.పి ఉన్నారు. మంచి బుక్ ను రూపొందించడం పట్ల జిల్లా కలెక్టర్ డిజైన్ బ ృందాన్ని అభినందించారు.

# జీపీవోల నియామకానికి కసరత్తు

మరొకరి పేరు వచ్చినప్పుడు, సదరు వ్యక్తి భూమిని విక్రయించి రిజిస్ట్రేషన్ ఈజీగా చేసుకునే వీలు కల్పించారు. ఈ భూమి తనది కాదని, రికార్డుల్లో పేరు తప్పుగా పడిందని, మోఖా మీద మేమే ఉన్నామని రిజిస్ట్రేషన్ ప్రక్రియను నిలిపివేయాలని తహసీల్దార్‌కు విన్నవించినా కూడా నిలిపివేసే అవకాశం లేకుండా పోయింది. ధరణి పోర్టల్‌కు భద్రత లేదు. తప్పొప్పుల సవరణ కోసంకలెక్టర్, తహసీల్దార్ల చుట్టూ తిరుగుతున్నా నేటికి కూడా పరిష్కారం కావడం లేదు. రెవెన్యూ కోర్టులను ఎత్తివేయడంతో పాటు వీఆర్‌వో, వీఆర్ఏ వ్యవస్థలను కూడా అప్పటి ప్రభుత్వం ఎత్తి వేసింది. ధరణి పోర్టల్ 2020 అక్టోబరు నెల నుంచి అందుబాటులోకి వచ్చింది. వీఆర్‌వో, వీఆర్ఏ వ్యవస్థను రద్దు చేసిన తర్వాత వారిని ఇతర శాఖల్లోకి సర్దుబాటు చేసేందుకు రెండు, మూడేళ్లు పట్టింది. వీఆర్‌వోలను సర్దుబాటు చేసే వరకు వారంతా ప్రతీ రోజు తహసీల్దార్ కార్యాలయాలకు వచ్చి హాజరు వేసుకుని వెళ్లారు. 2022లో జిల్లాలో 117 మంది వీఆర్‌వోలను వారి విద్యార్హతలను బట్టి మున్సిపల్, నీటి పారుదల శాఖ, తదితర శాఖల్లో సర్దుబాటు చేశారు. అలాగే 2023 ఆగస్టులో 407 మంది వీఆర్ఏలను వివిధ శాఖల్లో సర్దుబాటు చేశారు. వారి విద్యార్హతలను బట్టి జూనియర్ అసిస్టెంట్, రికార్డు అసిస్టెంట్, ఆఫీస్ సబార్డినేట్‌లుగా పోస్టింగులు ఇచ్చారు. రెవెన్యూ శాఖలో పది, పదిహేను సంవత్సరాలు పనిచేసిన వీఆర్‌వోలు, వీఆర్ఏల సర్వీస్ అంతా జీరో అయ్యింది. పదోన్నతులకు కూడా నోచుకోలేని పరిస్థితి ఏర్పడింది.

**– జిల్లాలో 215 రెవెన్యూ గ్రామాలు..** ధరణితో రైతులు, వివిధ వర్గాల ప్రజలు పడుతున్న ఇబ్బందులను గమనించిన కాంగ్రెస్ ప్రభుత్వం దాని స్థానంలో భూభారతి చట్టాన్ని తీసుకు వచ్చింది. దీని ద్వారా తహసీల్దార్లు, ఆర్డీవోలు, రెవెన్యూ విభాగం అదనపు కలెక్టర్లకు సైతం కొన్ని అధికారాలను కట్టబెట్టారు. భూ రికార్డులను ఆన్‌లైన్‌లోనే గాకుండా మ్యాన్యువల్‌గా కూడా నమోదు చేయనున్నారు. రెవెన్యూ సమస్యలను క్షేత్రస్థాయిలో వేగంగా పరిశీలించేందుకు గాను గ్రామానికి ఒక పరిపాలనాధికారిని నియమించాలని నిర?యించింది. జిల్లాలో 215 రెవెన్యూ గ్రామాలు ఉండగా, ఒక్కో అధికారిని నియమించనున్నారు. ఇందుకు మొదట పూర్వ వీఆర్‌వోలు, వీఆర్ఏలకు అవకాశం ఇచ్చింది. డిగ్రీ పూర్తి చేసిన వీఆర్‌వోలు, ఇంటర్ పూర్తి చేసి ఐదేళ్లు అనుభవం ఉన్న వీఆర్ఏలు దరఖాస్తు చేసుకోవాలని ప్రకటించింది. ఆ మేరకు జిల్లాలో 110 మంది దరఖాస్తు చేసుకున్నారు. వారి వివరాలను జిల్లా అధికారులు సీసీఎల్ఏకు పంపించారు. భూభారతి చట్టం వచ్చే నెల 3వ తేదీ నుంచి అమల్లోకి రానున్నందున ఆ లోపు గ్రామ పాలనాధికారులను నియమించనున్నారు. దరఖాస్తు చేసుకున్న వారికి వచ్చే వారంలో స్క్రీనింగ్ టెస్టు నిర్వహించి నియమించనున్నారు.

# అవ్వ కోరిక తీర్చిన మనవడు



వేగులమ్మ తల్లికి పొర్లు దండాలు పెట్టి, అమ్మవారికి గరగ చేయిస్తానని మొక్కుకున్నారు. తన పింఛను సొమ్ము నుంచి రూ.2,500 చొప్పున పోగు చేసి, రూ.27వేలతో గరగ చేయించి సమర్పించారు. ఆమెకు తనతో కలిసి భోజనం చేయాలని ఉందని తెలిసిన వెంటనే, శు క్రవారం నాడు పేరంటాలును తన క్యాంప్ కార్యాలయానికి ఆహ్వానించి, అవ్వను ప్రేమతో లింగనం చేసుకున్నాడు అవ్వ పలకరించారు నీ కోరిక మేరకు భోజనం తీసుకొచ్చాను ఆయనే దగ్గరుండి వడ్డించాడు ముచ్చటించారు ఎంతో కష్టపడి అమ్మవారికి మొక్కులు చెల్లించిందంటూ పవన్ కళ్యాణ్ మురిసిపోయారు , అవ్వకు ప్రేమతోచీరను, లక్ష రూపాయల నగదును అందించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇటు అభిమానులు పిఠాపురం ప్రజలు ఆనందంతో ఉప్పొంగి పోయారు



# కస్తూరీభాగాంధీ బాలికల విద్యాలయాలు అఫ్ గ్రేడ్, అవసరమైన వసతులకు నిధులు మంజూరు

**బాలికల విద్యకు మొదటి ప్రాధాన్యత.**
**- ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి**

నంద్యాల ప్రతినిధి. మే 09 . పల్లె వెలుగు): బాలికల విద్యకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమగ్ర శిక్ష పథకం ద్వారా కేంద్ర ప్రభుత్వంకు అందించిన ప్రతిపాధనకు కస్తూరీభాగాంధీ గురుకుల పాఠశాలలను ఆఫ్ గ్రేడ్ ( జూనియర్ కళాశాలలు)లుగా చేసి అవసరమైన వసతులకు నిధులు మంజూరు చేయడం జరిగిందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి తెలిపారు. శుక్రవారం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఓ ప్రకటనలో వివరిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 249 కస్తూరీభా గాంధీ బాలికల గురుకుల విద్యాలయాలను ఆఫ్ గ్రేడ్ చేసి అవసరమైన అదనపు తరగతి గదుల నిర్మాణం, ఇతర వసతులకు నిధులు మంజూరు చేయడం జరిగిందని,నంద్యాల జిల్లా లోని 22 కస్తూరీ భా గాంధీ బాలికల గురుకుల విద్యాలయాలను ఆఫ్ గ్రేడ్ చేసి జూనియర్ కళాశాలలుగా మార్చడం జరిగిందని, నంద్యాల జిల్లా లోని డోన్, గోస్పాడు, కొలిమిగుండ్ల, జూపాడు బంగ్లా, బండి ఆత్మకూరు, ఆత్మకూరు, పాములపాడు, వెలుగోడు, పగిడ్యాల, గడివేముల, నంద్యాల 2, ఆళ్లగడ్డ, దొర్నిపాడు, అవుకు, సిరివెళ్ల, పాణ్యం, మిడ్తూరు, బనగానపల్లె, కొత్తపల్లి, సంజామల తదితర మండలాల్లోని కస్తూరీభా గాంధీ గురుకుల పాఠశాలను జూనియర్ కళాశాలలుగా ఆఫ్ గ్రేడ్ చేసి అవసరమైన అదనపు గదులు, ఇతర మౌలిక వసతులకు నిధులు మంజూరు చేయడం జరిగిందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు. కేజీబీవీస్ 249 లను అప్‌గ్రేడ్ చేసి కేజీబీవీ జూనియర్ కాలేజీలుగా చేసి అవసరమైన అదనపు తరగతి గదులు, ఇతర మౌలిక వసతులకు నిధులు విడుదల చేయడం జరిగిందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు.



# ఆపరేషన్ విజయ గర్జన



శీర్షిక: వాయుసేన గర్జన, నావిక చతురత, వ్యూహం నడిచెను, శత్రువు మునిగెను.

సముద్ర ఆకాశ, రణరంగ జయం,సిందూర్ విజయం, భారత నీడలో.ఆపరేషన్ సిందూర్, ధైర్య జ్వాల,సీమలో శాంతి, వీర కాంతి తామర.రక్తం చిందెను, హ ృదయ దహనం,మాత ృభూమి కొరకు, జీవన సమరం.సిందూర రేఖ, యుద్ధ నీడలో,వీర త్యాగం, స్వాతంత్ర్య గీతలో.అమర గాథలు, హ ృదయ గర్జనై,భారత ఆత్మ, విజయ తేజమై.రాము కోలా.దెందుకూరు ఖమ్మం.9849001201.

# నిర్మాణాలు వేగవంతం చేయండి...



పల్లె వెలుగు0ంతతంతతంత వెలుగోడు: ప్రభుత్వ పక్కా గ ృహాలు మంజూరైన లబ్ధిదారులు గ ృహ నిర్మాణాలను వేగవంతం చేయాలని నంద్యాల డిఎఫ్ఓ, మండల ప్రత్యేక అధికారిని నాగ మునీశ్వరి సూచించారు. వెలుగోడు మండల పరిషత్తు కార్యాలయంలో గురువారం ఆమె గ ృహ నిర్మాణ సంస్థ అధికారులు ఇంజనీరింగ్ సహాయకులతో సమావేశం నిర్వహించారు అనంతరం పట్టణంలోని పక్కా గ ృహాల కాలనీలో నిర్మాణాలను ఆమె పరిశీలించారు జూన్ 10వ తేదీలోగా నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని సూచించారు ఇళ్ల నిర్మాణాలకు ప్రభుత్వం ఇస్తున్న అదనపు సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి హౌసింగ్ ఏఈ శ్రీనివాసులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించండి

**-మే 12వ తేది నుండి మే 20వ తేది వరకు సప్లిమెంటరీ పరీక్షలు**
**-మొదటి సంవత్సరం సప్లిమెంటరీ పరీక్షలు వ్రాయనున్న 10,779 మంది విద్యార్థులు**
**-ద్వితీయ సంవత్సర సప్లిమెంటరీ పరీక్షలకు హాజరు కానున్న 3325 మంది విద్యార్థులు**
**-42 పరీక్షా కేంద్రాల్లో పరీక్షల నిర్వహణ**
**-జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్**

నంద్యాల ప్రతినిధి. మే 09 . పల్లె వెలుగు ):ఇంటర్మీడియట్ మొదటి, ద్వితీయ సంవత్సర సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని డిఆర్ఓ ఛాంబర్ లో ఇంటర్మీడియట్ మొదటి, ద్వితీయ సంవత్సర సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణపై డిఆర్ఓ సమావేశం నిర్వహించారు. సమావేశంలో డిఐఓ సునీత, డిఈసి మెంబెర్స్ రామన్, క ృష?య్య, ప్రభాకర్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్ మాట్లాడుతూ జిల్లాలో ఇంటర్మీడియట్ మొదటి, ద్వితీయ సంవత్సర సప్లిమెంటరీ పరీక్షలు ఈ నెల 12వ తేది నుంచి 20వ తేది వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉ.9.గం.ల నుండి మ.12.గం.ల వరకు మొదటి సంవత్సర పరీక్షలు, మ.2:30.గం.ల నుండి సా.5:30 గం.లకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మొదటి సంవత్సరంకు సంబంధించి జనరల్ విభాగంలో 10,192 మంది, వొకేషనల్ 587 మొత్తంగా 10,779 మంది విద్యార్థులు, ద్వితీయ సంవత్సరానికి సంబంధించి జనరల్ విభాగంలో 2,959 మంది, వొకేషనల్ 366 మొత్తంగా 3325 విద్యార్థులు పరీక్షలకు హాజరు కావడం జరుగుతుందన్నారు. సప్లిమెంటరీ పరీక్షలను 42 పరీక్షా కేంద్రాల్లో (ప్రభుత్వ జూనియర్ కళాశాల-19, ఏపి మోడల్ స్కూల్స్-2, ప్రైవేటు అన్ఎయిడెడ్ జూనియర్ కళాశాలు-19) నిర్వహించడం జరుగుతుందన్నారు. అందుకు వైద్యశాఖ అధికారులు ప్రతి పరీక్షా కేంద్రం వద్ద ఆశా, ఎఎన్ఎంలతో మెడికల్ కిట్స్ ఏర్పాటు చేయాలని వైద్య సిబ్బందిని డిఆర్ఓ ఆదేశించారు. పరీక్షా సమయంలో నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చూడాలన్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి పరీక్షా కేంద్రాలకు వచ్చే విద్యార్థులకు ఇబ్బంది లేకుండా బస్సులను నడపాలని ఆర్టీసీ అధికారులను డిఆర్ఓ ఆదేశించారు. పరీక్షా కేంద్రాల పరిసరాల్లోని జిరాక్స్ సెంటర్స్ మూసి ఉంచేలా చూడాలన్నారు. అదే విధంగా పరీక్షా కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులను డిఆర్ఓ ఆదేశించారు. సున్నిత/సమస్యాత్మక పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షా పూర్తి అయిన తర్వాత పరీక్షా పత్రాలను ఎప్పటికపుడు పంపేలా చర్యలు తీసుకోవాలన్నారు.



# ఫోన్ పే కొట్టు స్టడీ సర్టిఫికెట్ పట్టు..

**(ఎం ఈ ఓ బ్రహ్మం నాయక్ కు ఫోన్ పే పంపిన వివరాలు)**




పల్లె వెలుగు వెలుగోడు: ఉపాధ్యాయ నియామక పరీక్షల దరఖాస్తు లో ధ్రువపత్రాలు సేకరణ అభ్యర్థులకు తలనొప్పిగా మారుతోంది. ఇదే అదునుగా భావించిన కొందరు అధికారులు చేతివాట ప్రదర్శిస్తున్నారు. గడివేములకు చెందిన కమలమ్మ డీఎస్సీకి దరఖాస్తు చేసుకునేందుకు తాను గతంలో చదివిన వెలుగోడు సెయింట్ జోసెఫ్ స్కూల్లో స్టడీ సర్టిఫికెట్ అవసరమైంది. ప్రస్తుతం స్కూలు మూతపడింది స్టడీ సర్టిఫికెట్ ఇచ్చేందుకు ఎంఈఓ కు అధికారం ఉంది ఇదే విషయమై అభ్యర్థిని ఎంఈఓ వద్దకు వెళ్లగా 2000 రూపాయలు డిమాండ్ చేసినట్లు బాధితురాలి కుటుంబ సభ్యులు తెలిపారు. 2000 ఫోన్ పే చేసేంతవరకు సర్టిఫికెట్ ఇవ్వలేదని వాపోయారు. ఇదే విషయమై ఎంఈఓ కు వివరణ అడగగా తాను ఎవరిని డబ్బు అడగలేదని గిట్టక దుష్ప్రచారం చేస్తున్నారని చెప్పుకొచ్చారు.

# శింగరాజుపల్లె శ్రీ సీతారామచంద్రమూర్తి, శ్రీ కాశీ విశ్వనాథ స్వామి వార్లను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి



నంద్యాల ప్రతినిధి. మే 09 . (పల్లె వెలుగు):ఎంతో పురాతన చరిత్ర గల గ్రామం శింగరాజుపల్లె గ్రామం అని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం నంద్యాల జిల్లా కొత్తపల్లి మండలం శింగరాజుపల్లె గ్రామంలో ఉదయం 09:45 ని.లకు హస్తానక్షత్రయుక్త మిథునలగ్న శుభపుష్కరాంశమందు శ్రీ సీతారామచంద్ర స్వామి, కామాక్షి సమేత శ్రీ కాశీ విశ్వనాథ స్వామి, పరివార దేవతల నాభి శిల విగ్రహా ప్రతిష్ట మహోత్సవం జరిగింది. నూతన దేవాళయాల ప్రారంభోత్సవంకు ముఖ్య అతిథిగా పాల్గొన్న బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి నూతన ఆలయాల్లో ప్రతిష్టించిన శ్రీ సీతారామచంద్రస్వామి, శ్రీ కామాక్షి సమేత శ్రీ కాశీ విశ్వనాథ స్వామి వార్లను దర్శనం అనంతరం బైరెడ్డి మాట్లాడుతూ తాను రెండు సార్లు ఎమ్మెల్యే గా ఉన్న సమయంలో శింగరాజుపల్లె గ్రామాభివ ృద్ధికి క ృషి చేశానని, గంగిరేవు చెరువు నిర్మాణం చేసి ఆయకట్టు, నాన్ ఆయకట్టు సుమారు 1000 ఎకరాలు సాగులోకి తెచ్చానని, వాటర్ షెడ్ పథకం ద్వారా చెక్ డ్యామ్ లు నిర్మించి భూగర ్జలాలు పెరిగేలా చర్యలు తీసుకున్నానని, నీటి ముంపు భాధితులకు పెండింగ్ బకాయి నిధులు అందేలా క ృషి చేశానని గుర్తు చేసుకున్నారు. తన కూతురు నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ద్వారా శింగరాజుపల్లె అభివ ృద్ధికి పాటు పడతానని బైరెడ్డి హామీ ఇచ్చారు.

# ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ నందు గల దిశ ఒన్ స్టాప్ కేంద్రం, మరియు మహిళాప్రాంగనాన్ని (శక్తి సదన్) పరిశీలించిన న్యాయమూర్తి

కర్నూలు పల్లె వెలుగు..... జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి శుక్రవారం ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ నందు గల దిశ ఒన్ స్టాప్ కేంద్రం మరియు, మహిళాప్రాంగనాన్ని (శక్తి సదన్) తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా కార్యాలయాలకు సంబందించిన రిజిస్టర్ లను పరిశీలించి వాటిని సక్రమంగా నిర్వహించాలని సిబ్బందికి సూచనలు చేశారు అనంతరం అక్కడ వున్న వారికి ఏమైనా న్యాయపరమైన సమస్యలు వస్తే 15100 అనే టోల్ ఫ్రీ నెంబర్ కి ఫోన్ చేస్తే వెంటనే న్యాయ సహాయం అందిస్తామని తెలియజేశారు. ప్రాంగణంలో సౌకర్యాలు, పరిశుభ్రతను పరిశీలించారు. అక్కడ ఉన్నవారు తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ సదస్సులో పాల్గొన్న వారికి లీగల్ సర్వీసెస్ ఆక్ట్ 1987 ద్వారా ఉచిత న్యాయ సహాయం పొందేందుకు అందరూ అర్హులని తెలిపారు. వన్ స్టాప్ సెంటర్ నందు ప్రభుత్వం ద్వారా అందజేసే బాధితుల పరిహారానికి సంబంధించిన రికార్డులను పరిశీలించి వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వన్ స్టాప్ సెంటర్ మరియు మహిళా ప్రాంగణం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఈనెల 11న పెద్దమ్మకు ముడుపు, మొక్కుబడులు ఉండవు



దొర్నిపాడు మే 9 పల్లె వెలుగు దొర్నిపాడు మండలంలోని డబ్ల్యూ గోవిందిన్నేగ్రామంలో వెలిసిన మూల పెద్దమ్మ తల్లి కి 11 సంవత్సరాల తర్వాత జరిగే దేవర సందర్భంగా ఈనెల11వ తేదీఆదివారం అమ్మవారి దీవెనలు పొందేందుకు ఆచార సాంప్రదాయం ప్రకారం ముడుపు కడుతున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు తలారి శీను, మిద్దెశంకరయ్య ,మిద్దె చిన్నన్న పెద్దన్న లుమాట్లాడుతూ ఆదివారం నుండి జూన్ 8 ,9 ,10 తేదీల లో జరిగే దేవర అయిపోయేంత వరకు ఎలాంటి శుభకార్య కార్యక్రమాలు మొక్కుబడులు ఉండవని వారు అన్నారు, భక్తులు యధా ప్రకారము అమ్మవారికి కాయ ,కర్పూరాలు సమర్పించుకోవచ్చు అన్నారు పెళ్లిళ్లు, పుట్టు వెంట్రుకలు మొక్కుబడులు లాంటివి ఉండమన్నారు జూన్ 10 తర్వాత 16 రోజుల పండుగ అయిన అనంతరం ముక్కు బడులుతీర్చుకోవచ్చు అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు

# వైభవంగా శ్రీ సీతారామచంద్రమూర్తి, శ్రీ కాశీ విశ్వనాథ స్వామి వార్ల విగ్రహాల ప్రతిష్ట



నంద్యాల ప్రతినిధి. మే 09 . పల్లె వెలుగు ):నంద్యాల జిల్లా కొత్తపల్లి మండలము శింగరాజుపల్లె గ్రామంలో స్వస్తిశ్రీ విశ్వావసు నామ సం.ర వైశాఖ శుద్ధ ద్వాదశీ తేది 09-05-2025 శుక్రవారము ఉదయం 09:45 ని.లకు హస్తానక్షత్రయుక్త మిథునలగ్న శుభపుష్కరాంశమందు శ్రీ సీతారామచంద్ర స్వామి, కామాక్షి సమేత శ్రీ కాశీ విశ్వనాథ స్వామి, పరివార దేవతల నాభి శిల విగ్రహా ప్రతిష్ట మహోత్సవం శాస్త్రానుసారాంగా కొలను భారతీ అర్చకులు శ్రీనివాసశర్మ పర్యవేక్షణ లో వేదపండితుల మంత్రోత్సరణల మధ్య కనుల పండువగా నిర్వహించారు. శుక్రవారం 09-05-2025-శాన్ తానాస్ (న్సన్‌కోలాట్):ఉదయం 06:00 గం.లకు ప్రభాత పూజ, గణపతి పూజ, విగ్రహాలకు, యంత్రాలకు అభిషేకం, కర్పూర హారతి,ఉదయం 09:40 ని.లకు హస్తానక్షయుక్త మిధున లగ్నము నందు యంత్ర ప్రతిష', ప్రాణ ప్రతిష', విగ్రహా ప్రతిష', కక్షజ్వాల కూష్మాండ బలిప్రధానం, ప్రధాన దేవతా హోమం, పూరా?హుతి, ఆశీర్వచనం, మహా మంగళహారతి, అన్న శాంతి నిర్వహించి,మధ్యాహ్నం 03:00 గం.లకు శ్రీ సీతారామచంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవము జరిపారు.రాత్రి 07:00 గంటలకు శ్రీ కామాక్షి సమేత శ్రీ కాశీ విశ్వనాథ స్వామి వారి కళ్యాణ మహోత్సవము వై భవంగా నిర్వహించారు. తదనంతరం అన్నశాంతి పూజ జరిపీ, చివరగా వేద బ్రాహ్మణులచే వేద ఆశీర్వచనం చేశారు. వేలాది మంది భక్తులకు మధ్యాహ్నం 01:00 గంట నుండి అన్నదాన కార్యక్రమ నిర్వహించారు.



# టెరిటోరియల్ ఆర్మీ సభ్యులుగా దోనీ, సచిన్.. బార్డర్ నుంచి పిలుపు



నంద్యాల రూరల్, మే 9 పల్లె వెలుగు అన్ని నిబంధనలు తుంగలోకి తొక్కి భారత్ పైకి దాడులతో రెచ్చిపోతున్న పాకిస్థాన్ కు ఇండియన్ ఆర్మీ గట్టి బుద్ధి చెబుతుతోంది. నిన్నటి నుంచి పాక్ చేస్తున్న క్షిపణి, డ్రోన్ దాడులను భారత్ తిప్పికొడుతోంది. ఈ క్రమంలో ఇవాళ రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ అనిల్ చౌహాన్, త్రివిధ దళాధిపతులతో సమావేశమయ్యారు. ఆపరేషన్ సిందూర్ తదనంతరం పరిణామాలపై ఈ భేటీలో చర్చించారు. ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది, నౌకాదళ చీఫ్ అడ్మిరల్ దినేష్ కే త్రిపాఠి, వైమానిక దళ అధిపతి ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్ లు హాజరైన ఈ సమావేశంలో కీలక నిర?యాలు తీసుకున్నారు. ఈ క్రమంలో ఇండియన్ ఆర్మీని మరింత ద ృఢంగా తయారు చేసేందుకు అవసరమైతే టెరిటోరియల్ ఆర్మీని రంగంలోకి దించాలని ఇవాళ కేంద్రం ఆర్మీ చీఫ్ కు అధికారాలు ఇచ్చింది.

**రంగంలోకి టెరిటోరియల్ ఆర్మీ:** భారత్ %--% పాక్ మధ్య నెలకొన్న టెన్షన్ వాతావరణం నేపథ్యంలో ఆర్మీ చీఫ్ అధికారాలను విస్తరిస్తూ కేంద్ర ప్రభుత్వం కీలక నిర?యం తీసుకుంది. టెరిటోరియల్ ఆర్మీలోని అందరు అధికారులను, నమోదు చేసుకున్న సిబ్బందిని పిలవడానికి అధికారం కల్పిస్తూ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. దేశం క్లిష్ట పరిస్థితులు ఎదురైనప్పుడు భారత ఆర్మీతో కలిసి ప్రత్యర్థితో తలపడేందుకు టెరిటోలన్ ఆర్మీ సిద్ధంగా ఉంటుంది. ఇందులో సిబ్బంది, అధికారులకు రెగ్యులర్ ఆర్మీ తరహాలోనే ట్రైనింగ్ ఇస్తారు. వీరంతా బయట ఉద్యోగాలు చేసుకుంటూనే స్వచ్ఛందంగా ఆర్మీతో పని చేస్తుంటారు. ఇందులో కనీస అర్హత సర్వీస్ పూర్తి చేసిన వారికి పింఛనుతోపాటు ఇతర ప్రయోజనాలు (క్యాంటీన్, మెడికల్, ఎల్టీ అలవెన్సులు) అందిస్తారు. 1962,1965, 1971 యుద్ధాల్లో భారత సైన్యంతో కలిసి ఈ టెరిటోరియల్ ఆర్మీ పనిచేశారు. అందులో ఇప్పటికిప్పుడు 14 టెరిటోరియల్ ఆర్మీ బెటాలియన్లను విధుల్లోకి తక్షణమే రప్పించాలని నిర?యించారు. పార్ట్ టైమ్ వాలంటీర్లతో కూడిన మిలటరీ రిజర్వ్ ఫోర్స్. ఇందులో అధికారులు, జూనియర్ కమిషన్డ్ ఆఫీసర్లు, నాన్-కమిషన్డ్ ఆఫీసర్లు ఇతర సిబ్బంది ఉంటారు. వీరు భారత సైన్యంలోని వారితో సమానమైన ర్యాంక్‌లను కలిగి ఉంటూనే సమాజంలో తమ పనులు తాము చేసుకుంటారు.

**ఇందులో ధోని, సచిన్..:** టెరిటోరియల్ ఆర్మీలో చాలా మంది ప్రముఖులు, సెలబ్రెటీలు ఉన్నారు. టీమిండియా మాజీ క్రికెటర్ సచిన్ టెండూల్కర్, టీమిండియా మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోని, మాజీ కెప్టెన్ కపిల్ దేవ్, షూటర్ అభినవ్ బింద్రా, అనురాగ్ ఠాకూర్, సచిన్ పైలట్, మలయాలం యాక్టర్ మోహన్ లాల్, నానా పటేకర్ తదితరులు ఈ టెరిడోరియల్ ఆర్మీలో ఉన్నారు. ఇందులో ఎంఎస్ ధోని, లెఫ్టినెంట్ కల్నల్ హోదాలో 106ఏ టీఏ బెటాలియన్ ప్యారా చూట్ రెజిమెంట్ లో ఉండగా సచిన్ టెండూల్కర్ భారత వైమానిక దళంలో గ్రూప్ కెప్టెన్ గా ఉన్నారు. అయితే దేశ రక్షణలో 'టెరిటోరియల్ ఆర్మీ' పాత్ర ముఖ్యమైనది. ఈ నేపథ్యంలో ధోని, సచిన్ వంటి క్రికెటర్లను యుద్ధానికి పంపితే, వారి పాత్ర కూడా ముఖ్యమైనది కావచ్చు. కానీ అది పూర్తిగా సైన్యం అవసరాలపై ఆధారపడి ఉంటుంది. గతంలో భారత స్టార్ క్రికెటర్ హేము అధికారి రెండవ ప్రపంచ యుద్ధంలో పాల్గొన్నారు. ఆ సమయంలో, అతనికి లెఫ్టినెంట్ కల్నల్ హోదా లభించింది.

# 340 సి రోడ్డు వెడల్పునకు భూమి యజమానులు సహకరించాలి

### మే 16 లోపల యజమానులు వారి డాక్యుమెంట్లు సమర్పించాలి జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య...




**కర్నూలు పల్లె వెలుగు.....**కర్నూలు నగరం గుండా వెళ్లే 2.3 కిలోమీటర్ల పొడవైన నంబర్ 340- సి రోడ్డు వెడల్పు చేయు కార్యక్రమానికి సంబంధించిన భూ యజమానులు మున్సిపల్ కార్పొరేషన్ కు సహకరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ బి. నవ్య కోరారు. శుక్రవారం ఉదయం మున్సిపల్ కౌన్సిల్ హాల్ సమావేశం మందిరంలో కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో శ్రీ దామోదరం సంజీవయ్య సర్కిల్ నుండి నందికొట్కూరు రోడ్డు లో శ్రీ సాయి గార్డెన్స్ వరకు రోడ్డు వెడల్పులో ప్రభావితమయ్యే భవన మరియు స్థలము యజమానులతో జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ... నాలుగు నెలల క్రితం జరిగిన సమావేశం లో మీ అందరి కోరికపై 120 అడుగుల వెడల్పు ఉండాల్సిన రోడ్డును 100 అడుగుల రోడ్డుగా మార్చడానికి ప్రభుత్వాన్ని ఒప్పించడం జరిగిందని, కావున భవన , స్థలం యజమానులు వెంటనే తమకు సంబంధించిన డాక్యుమెంట్లను మున్సిపల్ కార్పొరేషన్ కి అందించి మున్సిపల్ అధికారులకు కు సహకరించాలని కోరారు.ఈ సంవత్సరం ఫిబ్రవరిలో జరిగిన రివైజ్డ్ వాల్యుయేషన్ ( సబ్ రిజిస్టర్ కార్యాలయం వారి వాల్యుయేషన్ ) ప్రకారం ఖాళీ స్థలానికి టిడిఆర్ బాండ్ల రూపంలో మరియు భవనాలకు వాటి ప్లింత్ ఏరియా ను బట్టి ఆర్ అండ్ బి విభాగం వారు చేసే వ్యాల్యూషన్ బట్టి నగదు చెల్లించడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ భూ యజమానులకు తెలియజేశారు. మే 16 లోపల యజమానులు వారికి సంబంధించిన డాక్యుమెంట్స్ ని సమర్పించినట్లయితే వాటిని వెంటనే స్క్రూటీనీ చేసి అప్రూవల్ చేయడం జరుగుతుందని , తదుపరి సర్వే చేసి రోడ్డును నిర్మించడం కూడా జరుగుతుందని జాయింట్ కలెక్టర్ తెలిపారు. యజమానులు వీలైనంత త్వరగా డాక్యుమెంట్లను మున్సిపల్ కార్పొరేషన్ కు అందజేసి సహకరించవలసిందిగా కోరారు. ఈ సందర్భంగా కొంతమంది యజమానులు అడిగిన సమస్యలకు జాయింట్ కలెక్టర్ సమాధానమిచ్చారు. కర్నూల్ మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు మాట్లాడుతూ... భూమి యజమానులకు అనుకూలంగా ప్రభుత్వాన్ని 100 అడుగుల వెడల్పు ఉండే విధంగా ఒప్పించడం జరిగిందని కావున వెంటనే సంబంధిత డాక్యుమెంట్లు కార్యాలయానికి ఆలస్యం లేకుండా అప్పగించి సహకరించవలసిందిగా కోరారు. ఇంతవరకు 90 మంది డాక్యుమెంట్లు సమర్పించారని, మిగిలిన వారు వెంటనే సంబంధిత డాక్యుమెంట్లు సమర్పించే చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు. భూ యజమానుల అనుమానాలు , సమస్యలను సహృదయంతో పరిష్కరిస్తామని,ఎటువంటి అనుమానాలు లేకుండా డాక్యుమెంట్స్ ని సమర్పించినట్లయితే వేగంగా మిగిలిన పనులు చేస్తామని కమిషనర్ తెలియజేశారు. ఈ సమావేశానికి టౌన్ ప్లానింగ్ అధికారి ప్రదీప్ కుమార్ , భూ యజమానులు పాల్గొన్నారు.

# రైతు మార్కెట్‌లో క్రయవిక్రయాలు ప్రారంభమయ్యాయి



**గూడూరు పల్లె వెలుగు మే 9** గూడూరు నగర పంచాయతీలోనూ రైతు మార్కెట్‌లో క్రయ విక్రయాలు ప్రారంభమయ్యాయి. మార్కెట్‌లో రైతులు తమ ఉత్పత్తులను విక్రయించడానికి మరియు కొనుగోలుదారులు వాటిని కొనుగోలు చేయడానికి ఇది ఒక వేదికగా ఉపయోగపడుతుంది. రైతు మార్కెట్ స్థానికంగా పండించే పంటల మార్కెట్‌గా వ్యవహరిస్తుంది. ఈ మార్కెట్ రైతులకు గిట్టుబాటు ధర లభించేలా మరియు కొనుగోలుదారులకు నాణ్యమైన ఉత్పత్తులు లభించేలా చేస్తుందని పౌలు ప్రజలకు తెలిపారు మరి కోళ్ల ఫారం వాహీద్ . కౌన్సిలర్ కలాం భాష. బడేసా. అన్వర్. భాష..షేక్షావలి. పౌలు కు గజమాలతో సత్కరించి మార్కెట్లో సందడి చేశారు మార్కెట్ పాస్టర్ చేతుల మీదుగా రిబ్బన్ కటింగ్ చేసి రైతులందరూ చల్లగా ఉండాలని ప్రార్థనలు చేపట్టారు పౌలు మాట్లాడుతూ రైతులకు వారి ఉత్పత్తులను విక్రయించడానికి లాభాలను పొందడానికి ఒక మంచి అవకాశంగా రైతులకు ఎల్లప్పుడూ ఉండాలంటూ తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు గుడిపాడు మహేశ్వర్ రెడ్డి. నాగులాపురం సురేష్. కౌన్సిలర్ బుడ్డంగల్లి. డీలర్ ప్రభాకర్.డీలర్ సుందరరాజు. కూరగాయల ఆదాము. టిడిపి నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు

# ఉగ్రవాదుల స్థావరాలపై దాడి చేసి ధ్వంసం చేసిన భారత సైన్యానికి జేజేలు




**నంద్యాల ప్రతినిధి. మే 09 . పల్లె వెలుగు ):**పాకిస్తాన్ ఉగ్రవాద స్థావరాలు పై దాడి చేసి ధ్వంసం చేసిన భారత సైన్యానికి జేజేలు అని భారత సైన్యానికి సంపూర? మద్దతు అని సిపిఐ జిల్లా కార్యదర్శి. ఎన్. రంగనాయుడు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.బాబా ఫక్రుద్దీన్. తెలిపారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శిఎన్. రంగనాయుడు మాట్లాడుతూ పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా ఆపరేషన్ సిందూర్ చేపట్టి ఉగ్రవాదానికి భారత సైన్యం ఉగ్రవాద స్థావరాలపై దాడి చేసి ధ్వంసం చేయడాన్ని ఆనందించే విషయమని పాకిస్థాన్ భూభాగం నుంచి ఉగ్ర కార్యకలాపాలకు తావు లేకుండా ఉండేందుకు అక్కడి ఉగ్రవాద మౌలిక వసతులపై ఉక్కుపాదం మోపేలాఈ దాడి ఉగ్రవాదులకు ఒక సమాధానమని వారు అన్నారు. ఈ ఆపరేషన్ లో మహిళా నారీమణులు దేశం పైకి వస్తే ఏ మాత్రం సహించమని ముస్లిం మహిళ అయినా కల్నల్ సోఫియా ఖురేషి , హిలాల్ అహ్మద్ అలాగే వింగ్ కమాండర్ మహిళా వ్యోమికా సింగ్ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) తరపున అభినందనలు తెలియజేస్తున్నామని అదే సమయంలో ప్రాదేశిక శాంతి, దేశ సమగ్రతను, సమైక్యతను కాపాడుకోవాలని కేంద్ర ప్రభుత్వానికి సూచన చేశారు. అమాయకుల రక్తపాతం, కవ్వింపు చర్యలతో ఉగ్రవాదం మూలాలపై దాడి చేయడం ఉగ్రవాద శిబిరాలను, పాకిస్థాన్, పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే) లోని ఉగ్రవాద మౌలిక వసతులను ధ్వంసం చేయడం పాకిస్తాన్ దేశంలో ఉగ్రవాద నెట్వర్క్ లేకుండా చేయాలని ఆయన అన్నారు. అలాగే హిమానీ నర్వాల్, షైలా నేగి వంటి మహిళల పై ద్వేషాన్ని రెచ్చగొట్టే లాంటి వ్యాఖ్యలను నిరోధించాలని, ఈ దేశం జోలికొస్తే కుల మత లింగ బేధాలు లేకుండా అందరూ ఐక్యంగా ఉంటున్నారని ఒకపక్క దేశ ప్రజలు నిరూపిస్తున్నారని ఈ దేశం మాది మా దేహాలు ముక్కలైన ఈ దేశాన్ని ముక్కలు కానీ అనే నినాదంతో దేశమంతా ఉగ్రవాదంతాన్ని కోరుకుంటున్నారని ఆపరేషన్ కగార్' పేరుతో అమాయక గిరిజనుల పైన హత్యాకాండ చేస్తున్నారని విమర్శించారు.దేశంలోని మన్యంగిరిజన ప్రాంతంలో 500 మందిని హత్య చేయించి... కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా రాక్షసానందం పొందుతున్నారని వెంటనే ఆపరేషన్ కగార్ ను ఆపి మావోయిస్టులతో శాంతి చర్చలకు పిలవాలని కేంద్రంలో మోదీ ప్రభుత్వం ప్రకృతి సహజ సంపదలను, ఖనిజ నిక్షేపాలను అంబానీ, అదానీ లాంటి వారికి దోచిపెట్టి ప్రయోజనం కల్పించేందుకే పని చేస్తుందని మరోవైపు నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి సామాన్య, మధ్యతరగతి ప్రజలు ఇబ్బందులు పడుతున్నా... ధరలు తగ్గించడం ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని ఎన్నో సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న కార్మికులు కార్మిక చట్టాలను రూపుమాపి నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చి కార్మికుల హక్కులను హరిస్తున్నారని మరోవైపు ప్రభుత్వ సంస్థలన్నిటిని ప్రైవేటు వ్యక్తులకు ధారతత్వం చేస్తూ ప్రభుత్వ ఆధీనంలో పరిశ్రమలు ఏమీ లేకుండా చేస్తున్నారని వీటన్నిటి పైన ఈ నెల 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని పై నాయకులు పిలుపునిచ్చారు.

# నేడు విద్యుత్ సరఫరా అంతరాయం



**గూడూరు పల్లె వెలుగు మే 9** గూడూరు సబ్‌స్టేషన్ నందు ప్రతి రెండవ శనివారం సాధారణమరమ్మతుల్లో భాగంగా 33 కె.వీ బెలగల్ ఫీడర్ కు మరమ్మతులు చేపట్టనుండగా నేడు రెండవ శనివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సరఫరా నిలిపి వేయబడును .అదే సమయంలో గూడూరు,కోడుమూరు మరియు సి.బెళగల్ మండలాల్లో ఉన్న అన్ని 33/11 కె.వి సబ్ స్టేషన్లలలో మైంటెనెన్సు ఉంటుంది, కావున విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడుతుంది. పై విషయాన్ని గమనించి రైతులు ,వ్యాపారస్తులు, పారిశ్రామికవేత్తలు, ప్రజలు సహకరించవలసిందిగా కోరుచున్నాము మరియు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని కోరుచున్నాము. గమనిక:రెండవ శనివారం అన్ని అగ్రికల్చర్ ఫీడర్లకు ఉదయం 5 గంటల నుండి 3-ఫేస్ సప్లై ఇవ్వబడును.

# తెలుగు రాష్ట్రాల్లో ఉన్న కరాచీ బేకరీల పేర్లు తొలిగించాలి

### లేనిపక్షంలో దేశద్రోహం కేసు నమోదు చేయాలి శివసేన పార్టీ



**అమరావతి, మే 09.( పల్లె వెలుగు ) :** పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ప్రధాన నగరాల్లో ఉన్న 'కరాచీ బేకరి' పేరు ను తక్షణమే మార్చాలంటూ శివసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు నరసింహ రావు మరియు పదాధికారుల డిమాండ్ చేశారు. పాకిస్థాన్‌కు చెందిన నగరం పేరును భారతదేశంలో వ్యాపార సంస్థలకు పెట్టడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. పాకిస్థాన్‌లోని ప్రధాన నగరమైన 'కరాచీ' పేరును భారత్ లోని బేకరీలకు పెట్టడాన్ని వారు తీవ్రంగా వ్యతిరేకించారు. ఇది దేశ ప్రజల మనోభావాలను దెబ్బతీయడమేనని పార్టీ ప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బేకరీల యాజమాన్యం వెంటనే స్పందించి తక్షణమే పేరును మార్చాలని వారు డిమాండ్ చేశారు. తమ డిమాండ్‌ను తేలిగ్గా తీసుకోవద్దని హెచ్చరించిన శివసేన పార్టీ ప్రతినిధులు, యాజమాన్యం దిగిరాకపోతే తీవ్ర పరిణామాలుంటాయని హెచ్చరించారు. బేకరి పేరును తక్షణమే మార్చని పక్షంలో, కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని సదరు బేకరిల యాజమాన్యంపై దేశద్రోహం కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు.కార్యక్రమంలో రాష్ట్ర ఉప నేత భద్రకాళీ రాజశేఖర్, రాష్ట్ర మహిళా నేత సత్తి జ్యోతి రెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు భానుప్రకాష్ , దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రామకృష్ణ డిగ్రీ కళాశాల లో ఉచిత గ్రూప్ వన్ గ్రూప్ టూ కోచింగ్ ప్రారంభం.




**నంద్యాల ప్రతినిధి. మే 09 . పల్లె వెలుగు ):**రామక ృష? విద్యాసంస్థల అధినేత డాక్టర్ జి రామక ృషా?రెడ్డి తమ కళాశాల విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా సమ్మర్ కోచింగ్ నంద్యాల ఆర్డీవో విశ్వనాథ్ ముఖ్యఅతిథిగా ప్రారంభించడమైనది.ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మనోధైర్యంతో మౌలికంగా ఎన్సిఈఆర్టీ పుస్తకాలు చదివితే బేసిక్స్ చాలా వరకు తెలుసుకోవచ్చని అలాగే హై స్కూల్ బుక్స్ సంపూర?ంగా చదవాలని ఎప్పటికప్పుడు చాప్టర్ వైజ్ చదవాలని పర్సనల్ నోట్స్ కూడా తయారు చేసుకోవాలని అన్నారు.ముఖ్యంగా గడిచిన ప్రశ్నాపత్రాలను బాగా పరిశీలించాలని ఆబ్జెక్టివ్ మల్టిపుల్ చాయిస్ క్వశ్చన్స్ అని సాదాసీదాగా చదవడం వల్ల మెమరీ ఉండదని సంపూర?ంగా జ్ఞానాన్ని పొందాలి అంటే డిస్క్రిప్టివ్ పద్ధతిలోను చదివి స్వతహాగా ఆబ్జెక్టివ్స్ తయారు చేసుకోవాలని ఎక్కువగా శ్రమించాలని అనేక పర్యాయాలు చదవడం వల్ల మంచి మెమరీ ఉంటుందని తత్ఫలితంగా విజయాన్ని సాధిస్తారని తెలియజేశారు.ఒకవేళ విజయం సాధించలేక పోయినట్లయితే వారు సమాజంలో మంచి పౌరులుగా రాణించే అవకాశం ఉంటుం దని అంతేకాక సమాజంలో ఒక విజ్ఞానవంతులుగా రాణిస్తారని కుటుంబంలో ఒక మంచి తండ్రి గా వారు కొనసాగే అవకాశం అయినా ఉంటుందని సూచించడం అయినది.కళాశాల చైర్మన్ డాక్టర్ జి రామక ృషా?రెడ్డి మాట్లాడుతూ విద్యార్జన కాలంలోనే పోటీ పరీక్షలకు అనువైన జ్ఞానాన్ని అందించాలని అందుకు మంచి సబ్జెక్ట్ ఎక్సపర్ట్స్ ను తెప్పిస్తున్నానని ఇంకా మంచిగా ప్రతిభ కన బరిచే విద్యార్థులకు తానే స్వయంగా యుపిఎస్సి కోచింగ్ కు పంపిస్తానని కూడా తెలియజేశారు.

# గిరిజన ప్రాంతాల్లో త్రాగు నీరు, మౌలిక వసతులకు రూ. 156 కోట్లు విడుదల



### గిరిజన ప్రాంతాల్లోని అన్ని స్కూల్స్ లో కాంపౌండ్ వాల్స్ నిర్మాణం
### గిరిజన పథకాల అమలులో మెరుగైన ఫలితాలు సాధించాలి
### 9 ఐటీడీఏ ప్రాజెక్టు అధికారులు, లైన్ డిపార్ట్ మెంట్ ఆఫీసర్స్ తో సమీక్ష
### గిరిజన ఆడబిడ్డగా గిరిజన ప్రాంతాలను అభివృద్ధి చేస్తా
### గిరిజన సంక్షేమం మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ ల మంత్రిగుమ్మిడి సంధ్యారాణి

**విజయవాడ చీఫ్ బ్యూరో మే 9 పల్లె వెలుగు** రాష్ట్రంలోని అన్ని గిరిజన గ్రామాల్లో విద్య, వైద్యం, త్రాగు నీరు, రోడ్లను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని గిరిజన సంక్షేమం మరియు మహిళా,శిశు సంక్షేమ శాఖల మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తెలిపారు. రాష్ట్రంలోని 9 ఐటీడీఏ పీవోలు, ఇతర లైన్ డిపార్ట్ మెంట్ల అధికారులతో కలిసి సమీక్షా సమావేశాన్ని మంత్రి శుక్రవారం విజయవాడలోని గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మంత్రి గుమ్మిడి సంధ్యా రాణి మాట్లాడుతూ జూన్ లో స్కూల్స్ ప్రారంభించే నాటికి అన్ని స్కూల్స్ లో మౌలిక సదుపాయాలు కల్పించాలని అందుకు మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవతో రూ. 156 కోట్లు మంజూరు చేసి పనులు ప్రారంభించామన్నారు. 4,000 పై చిలుకు గిరిజన గ్రామాల్లోని ప్రజలకు త్రాగు నీరు అందించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారని ఇప్పటికే దాదాపు మెజారిటీ గ్రామాల్లో త్రాగు నీరు అందించామన్నారు. గిరిజన ప్రాంతాల్లో విద్య, వైద్యం, త్రాగు నీరు, సాగు నీరు, రోడ్లు ఉండాలని ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు. అందుకనుగుణంగా చర్యలు తీసుకోవడంతోపాటు కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత తీసుకున్న చర్యలను ఈ సమీక్షా సమావేశంలో పరిశీలించామన్నారు. గిరిజన ప్రాంతాల్లో జరిగే కార్యక్రమాల్లో కూడా ఐసీడీఎస్ కార్యక్రమాలను అనుసంధానం చేస్తున్నామన్నారు. గిరిజన ప్రాంతాల్లో పిల్లలకు మంచి పౌష్టిక ఆహారం అందించేలా చర్యలు చేపట్టామన్నారు. 2,000 అంగన్ వాడీ కేంద్రాలు, 1268 మినీ అంగన్ వాడీ కేంద్రాలు గిరిజన ప్రాంతాల్లో పనిచేస్తున్నాయన్నారు. వీటి ద్వారా గర్భిణీలకు, పిల్లలకు పౌష్టికాహారం అందిస్తున్నామన్నారు. పూరి గుడిసెల్లో ఉన్న వారికి పక్కా ఇళ్లు కట్టించాలి అని ముఖ్యమంత్రి నిర?యం తీసుకున్నారన్నారు. గ్రామాల్లో 3 సెంట్లు, మున్సిపాల్టీల్లో 2 సెంట్ల స్థలం ఇచ్చి అందులో పక్కా ఇళ్ల నిర్మాణం చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. పాడేరు, శ్రీశైలం ప్రాంతాల్లో ఎక్కువగా గిరిజనులు ఉన్నట్టు గుర్తించామన్నారు. కొందరు గిరిజనులకు ఆధార్, రేషన్ కార్డులు లేవని అలాంటి వారందరికీ ప్రత్యేక డ్రైవ్ పెట్టి ఇప్పించే ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ప్రపంచ ప్రసిద్ధి చెందిన అరకు కాఫీ ని ఈ ఏడాది లక్ష ఎకరాల్లో సాగు చేస్తున్నామని, ప్రత్యేకంగా వ్యవసాయం, ఉద్యాన పంటలపై ప్రత్యేక ధృష్టి పెట్టామన్నారు. గిరిజన ప్రాంతాల్లో డాక్టర్స్ ను నియామకం చేసినా వారు అక్కడ నివాసం ఉండటం లేదని అక్కడే ఉండేలా నియామకాలు చేసి గిరిజనులకు మంచి వైద్యం అందించ బోతున్నామన్నారు. గిరిజన గ్రామాల్లో యువతకు స్కిల్ డెవలప్మెంట్ కోర్సుల శిక్షణ అందించి వారికి ఉపాధి అవకాశాలను కల్పిస్తామన్నారు. గర్భిణీ మహిళలకు ఉపయోగపడే విధంగా బర్త్ వెయిటింగ్ హాల్స్ ఏర్పాటు చేశామన్నారు.. డెలివరీ అయిన గర్భిణీలను తల్లీబిడ్డ ఎక్స్ ప్రెస్ వాహనంలో సురక్షితంగా ఇంటివద్దకే పంపిస్తున్నామన్నారు. పట్టణాల్లో కన్నా గిరిజన ప్రాంతాల్లోనే నార్మల్ డెలివరీలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. మెగా డీఎస్సీలో 2 వేల పై చిలుకు ఉద్యోగాలు గిరిజనులకు వున్నాయన్నారు. దీనివల్ల అనేక మంది గిరిజన యువత జీవితాలు మెరుగుపడతాయన్నారు. జీవో నెంబర్ 3 గురించి గత ప్రభుత్వం పట్టించుకోలేదని, అందుకే సుప్రీం కోర్టు ఆ జీవోను కొట్టివేసిందన్నారు. ఆ జీవో స్థానంలో గిరిజనుల హక్కులు కాపాడేందుకు వేరే జీవో ఎలా తీసుకురావాలో ప్రభుత్వం ఆలోచన చేస్తుందన్నారు. రాష్ట్రంలో 9 ఐటీడీఏ లు వున్నాయని, విజయవాడ, నెల్లూలు ఐటీడీఏ ల్లో గిరిజన ప్రాంతాలు లేకపోవడం వల్ల వాటిని అధికారికంగా చూపించలేకపోతున్నామన్నారు. డోలి మోతలు లేని రాష్ట్రం గా ఆంధ్రప్రదేశ్ ఉండాలి అని ముఖ్యమంత్రి ఆకాంక్ష అని అందుకు మేమంతా కృత నిశ్చయంతో పనిచేస్తున్నామన్నారు.

# కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తులు మొదలు

**సి బెళగల్ పల్లె వెలుగు మే 9** సి.బెళగల్ మండలంలోని ప్రజలు కొత్త రేషన్ కార్డులు కొరకు దరఖాస్తు చేసుకోవచ్చని మండల తహసీల్దార్ పురుషోత్తముడు ఒక ప్రకటనలో తెలియజేశారు, ప్రభుత్వం వారు రేషన్ కార్డులనందు ఈ క్రింద తెలిపిన అంశాలను ఈనెల 7 నుండి అందుబాటులోనికి వచ్చిందన్నారు. కొత్త రేషన్ కార్డుల జారీ . కార్డుల విభజన . చిరునామా మార్పు. సభ్యులను నమోదు చేయడం.సభ్యులను తొలగించడం.రేషన్ కార్డులను సరెండర్ చేయడం.తప్పుగా నమోదు కాబడిన ఆధార్ నెంబరును సరిచేయడం. కావున పై సేవలు అవసరమైన వారు సంబందిత సచివాలయం నందు డిజిటల్ అసిస్టెంట్ లాగిన్ నందు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని తాహసిల్దార్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని మండల ప్రజలు అందరూ సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆయన కోరారు.



# బిఆర్ఏజీసీఈటీ -2025 సెట్ ఫలితాలు విడుదల చేసిన మంత్రి డోలా



**గురుకులాలపై ప్రజలకు నమ్మకం,**
**విశ్వాసం పెంచేలా చర్యలు తీసుకుంటాము**
**గురుకులాల్లో కేరీర్ గైడెన్స్ పై విద్యార్థులకు**
**క క్లాస్ నిర్వహిస్తాం**
**ఈ ఏడాది నుండే కాస్మోటిక్ కిట్ లను**
**పున:ప్రారంభిస్తాం. విద్యార్థులకు స్టేషనరీ తదితర**
**ఏమినిటీస్ ను ప్రతి ఏడాది అందిస్తాం.**
**విద్యార్థులకు వైద్య సదుపాయం నిమిత్తం**
**రూ.5 కోట్లతో నిధి ఏర్పాటు చేశామన్నారు**
**ఈ ఏడాది వంద పాఠశాలల్లో రూ. 10కోట్లతో**
**అధునాతన కిచెన్లు గా ఆధునీకరిస్తున్నాము**
**ప్రతి విద్యార్థికి రెండు జతల నైట్ డ్రెస్ అందిస్తున్నాము.**
**ప్రవేశపరీక్షల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు**
**అభినందనలు -డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ**
**స్వామి, సాంఘిక సంక్షేమం, వికలాంగులు మరియు**
**సీనియర్ సిటిజన్ సంక్షేమం, సచివాలయం మరియు**
**గ్రామ వాలంటీర్ల వ్యవహరాల శాఖా మంత్రి**

విజయవాడ చీఫ్ బ్యూరో మే 9 పల్లె వెలుగు సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని గురుకులాలపై ప్రజలకు నమ్మకం, విశ్వాసం పెరిగుతుందని, వారి నమ్మకాలను నిజం చేస్తూ విద్యాసంస్థల్లో అత్యుత్తమ బోధన అందేలా చర్యలు తీసుకుంటున్నామని సాంఘిక సంక్షేమ శాఖామాత్యులు డాక్టర్ శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థ కార్యాలయంలో బీఆర్ఏజీసీఈటీ-2025 ప్రవేశ పరీక్ష ఫలితాలను మంత్రి డాక్టర్ శ్రీ బాల వీరాంజనేయ స్వామి శుక్రవారం విడుదల చేశారు. ఈ సందరరేగా మంత్రి డాక్టర్ శ్రీ బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకులాల్లో ప్రవేశాలకు అధిక సంఖ్యలో విద్యార్థులు పోటీ పడటం హర్షనీయమన్నారు. రాష్ట్రంలో గురుకులాల స్కూళ్లు, సీట్లు పెంచాలని ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశించారని, అందుకు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డా. బిఆర్ అంబేద్కర్ గురుకుల విద్యాలయాల్లో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి 5వ తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు ఈ ఏడాది ఏప్రిల్ 13నబిఆర్ఏజీసీఈటీ-2025ను నిర్వహించడం జరిగిందన్నారు. 5వ తరగతి లో 15,020 సీట్లు అందుబాటులో ఉండగా 39,281 మంది దరఖాస్తు చేసుకున్నారని, అంటే పోటీ నిష్పత్తి 1:2.18 అని పేర్కొన్నారు. అలాగే ఇంటర్ మొదటి సంవత్సరం కు 13,680 సీట్లు అందుబాటులో ఉండగా 40,792 మంది దరఖాస్తు చేసుకున్నారని, అంటే పోటీ నిష్పత్తి 1:2.39గా ఉందని మంత్రి డోలా వివరించారు. ప్రవేశ పరీక్షలను ఆన్ లైన్ విధానం ద్వారా అత్యంత పారదర్శకంగా నిర్వహించామని మంత్రి డోలా తెలిపారు. 5వ తరగతి ప్రవేశ పరీక్షలో మొదటి మూడు స్థానాల్లో కర్నూల్ జిల్లాకు చెందిన కడవల సుమతి 49 మార్కులతో ప్రథమ స్థానంను, అనకాపల్లికి చెందిన వియ్యపు శరత్ 48 మార్కులతో ద్వితీయ స్థానంను, కర్నూల్ జిల్లాకు చెందిన బోయా విద్యా 48 మార్కులతో త ృతీయ స్థానంలో నిలిచారని తెలిపారు. అలాగే ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశ పరీక్షలో విశాఖపట్నం జిల్లాకు చెందిన రఘుపతి గీతిక 92.5 మార్కులతో మొదటి స్థానంను, కర్నూల్ జిల్లాకు చెందిన ఈపూరు సుహ ృతి 91.25 మార్కులు, పిజరి హాసీనా 90.5 మార్కులతో రెండవ, మూడవ స్థానాలను కైవసం చేసుకున్నారని మంత్రి డోలా వివరించారు. ప్రవేశ పరీక్షల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు మంత్రి అభినందనలు తెలిపారు. గురుకులాల్లో ఇకపై ప్రతి నెలా కెరీర్ గైడెన్స్ పై విద్యార్థులకు అవగాహన పెంచేలా ఒక క్లాస్ నిర్వహించాలన్న నిర?యం అమలు చేయనున్నామని మంత్రి డోలా తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో నిలిపివేసిన కాస్మోటిక్ కిట్లను ఇకపై ప్రతి నెలా అందిస్తామన్నారు. అలాగే ప్రతి విద్యార్థికి పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, యూనిఫామ్, ట్రంక్ బాక్స్, ప్లేట్, గ్లాస్, దుప్పట్లు, కార్పెట్, టవల్, స్టేషనరీ తదితర ఏమినిటీస్ ప్రతి ఏడాది అందిస్తున్నామన్నారు. విద్యార్థులకు అత్యవసరమైన పరిస్థితుల్లో వైద్య సదుపాయం, విషమ పరిస్థితుల్లో ఆర్థిక సహాయం సమకూర్చడానికి రూ. 5కోట్లతో నిధి ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్రంలోని వంద పాఠశాలల్లో రూ. 10 కోట్లతో అధునాతన కిచెన్ లను అప్ గ్రేడ్ చేసి విద్యార్థులకు పరిశుభ్రమైన, నాణ్యమైన భోజన వసతికి వెకనైజేషన్ ఆఫ్ కిచెన్ కు చర్యలు తీసుకున్నామని తెలిపారు. అలాగే ప్రతి విద్యార్థికి రెండు జతల నైట్ డ్రెస్ లు అందిస్తున్నామన్నారు. అంతేకాకుండ రాష్ట్రంలో 3 ఎక్సలెన్స్ సెంటర్ లు ఉండగా వాటిని 10కి పెంచుతున్నామన్నారు. పదవ తరగతి, ఇంటర్ లో ప్రతిభ చూపిన విద్యార్థులను ఎక్సలెన్స్ సెంటర్ ల ద్వారా వారికి మరింత మెరుగైన, ఉత్తమమైన శిక్షణ అందించనున్నామన్నారు. ఈ సమావేశంలో సెక్రటరీ వి. ప్రసన్న వెంకటేష్, అడిషనల్ సెక్రటరీ కె. సునీల్ రాజ్ కుమార్, జాయింట్ సెక్రటరీ ఎన్. సంజీవరావు పాల్గొన్నారు.



## నూతనంగా బాధ్యతలు చేపట్టిన వైద్యాధికారిగా డాక్టర్ ఆంజనేయులు



శిరివెళ్ళ :- పల్లె వెలుగు మే 9వ తేదీన శుక్రవారం నాడు శిరివెళ్ళ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు డాక్టర్ ఆంజనేయులు పబ్లిక్ హెల్త్ మరియు కుటుంబ సంక్షేమ డైరెక్టర్ గారి నుండి సివిల్ అసిస్టెంట్ సర్జన్ రిక్రూట్మెంట్ లో భాగంగా శిరివెళ్ళ ప్రాథమిక కేంద్రం 2 వ వైద్యాధికారిగా నియామకము పొంది డాక్టర్ ముఖేష్ కు నియామక పత్రం అందించినట్లు వైద్యాధికారి ముఖేష్ తెలిపారు. మరియు డాక్టర్ దివ్య గతంలో వైద్యాధికారిగా పనిచేసి ఉన్నత చదువుల కోసం వెళ్లినట్లు తెలిపారు. ఆ స్థానంలో డాక్టర్ ఆంజనేయులు నియామకం పొందినట్లు తెలిపారు .గతంలో డాక్టర్ ఆంజనేయులు యశోద సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి హైదరాబాదు నందు పనిచేసినట్లు తెలిపారు. డాక్టర్ ఆంజనేయులు మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తానని తెలియజేశారు. సి.హెచ్.ఓ రామ్మోహన్ రెడ్డి రవికిషోర్ ఉన్నారు.

## కౌలు రైతులు కౌలు గుర్తింపు కార్డును తీసుకోవాలి.



బేతంచెర్ల మే 9 పల్లె వెలుగు ). 2025 వ సంవత్సరంలో కౌలుకు పొలాలు చేస్తున్న కౌలు రైతులు వెంటనే కౌలు గుర్తింపు పత్రాలు తప్పకుండా తీసుకోవాలని బేతంచెర్ల మండల వ్యవసాయ అధికారి జి. కిరణ్ కుమార్ శుక్రవారం కౌలు రైతులకు తెలియ జేశారు.రాష్ట్ర ప్రభుత్వం కౌలు రైతులకు తగిన గుర్తింపు మరియు న్యాయం చేయాలనే ఉద్దేశం తో కౌలు రైతులకు కౌలు గుర్తింపు పత్రాలు ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసింది.కౌలు గుర్తింపు పత్రాలు వల్ల కౌలు రైతులకు ప్రభుత్వం ద్వారా వచ్చే పతకాలు మరియు లాభాలు పంట రుణాలు, పంట బీమా, పంట నష్ట పరిహారం , మద్దతు ధరకు పంటను అమ్ముకోవడం మొదలగు లాభాలు పొందు గలరని ఆగ్రికల్చర్ ఎఈ. కిరణ్ కుమార్ తెలిపారు.కౌలు గుర్తింపు పత్రాలు కావాలంటే వెంటనే సంబంధిత %ఎ=ా% లేదా రైతు సేవ కేంద్రం సిబ్బంది నీ సంప్రదించి వారికి ఆధార కార్డు , యజమాని పట్టాదారు పాస్ బుక్ , ఒక పాస్ పోర్ట్ సైజ్ ఫోటో సమర్పించి కౌలు పత్రం పొందవచ్చుననిమండలం లోని కౌలు రైతులకు ఎఓ. కిరణ్ కుమార్ తెలిపారు.

## యోగి వేమన యూనివర్సిటీ ఇంచార్జి వైస్ ఛాన్సర్ అల్లం శ్రీనివాస్ పై వెంటనే చర్యలు తీసుకోవాలి



కడప పల్లె వెలుగు ప్రతినిధి మే తొమ్మిది విద్యార్థి సంఘాలను చులకన స్వభావంతో మాట్లాడినందుకు ఆయన పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలి కడప జిల్లా యోగివేమన యూనివర్సిటీ ఇంచార్జ్ వైస్ ఛాన్సర్గా కొనసాగుతున్న అల్లం శ్రీనివాసరావు గారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని విద్యార్థి యువజన ప్రజాసంఘాల నాయకులు ఓబులేష్ కత్తి, గడ్డం నరసింహులు మాదిగ,జగన్,బయన్న మాట్లాడుతూ ప్రైవేట్ డిగ్రీ కాలేజ్ లపై అఫీలియేషన్ పాటించని డిగ్రీ కాలేజీలపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేస్తే విద్యార్థి సంఘాల పట్ల విద్యార్థి నాయకుల పట్ల అసభ్య పదజాలంతో మాట్లాడటం ప్రైవేటు డిగ్రీ బీఇడ్ కాలేజీలకు కొమ్ము కాస్తూ విద్యార్థి సంఘాల నాయకుల పట్ల దురాషలాడము చులకన స్వభావంతో మాట్లాడడం బ్లాక్మెయిల్ చేస్తున్నారంటూ విపరీత ధోరణితో మాట్లాడడం చాలా దుర్మార్గమైన చర్య కడప జిల్లా బ్రహ్మంగారిమఠం నందు ఓ సత్రంలో శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కాలేజ్ ఏర్పాటు చేసి డిగ్రీ సెమిస్టర్ ఎగ్జామ్ జరుగుతున్న సమయంలో ఎగ్జామ్ సెంటర్ గా ఉన్న సమయంలో అక్కడ భక్తులకు విహారయాత్రకులకు డిగ్రీ కాలేజీ సంబంధించిన రూములు కేటాయించి బాడువులకు ఇవ్వడం జరిగింది ఈ విషయంపై జిల్లా యోగి వేమన యూనివర్సిటీ ఇంచార్జ్ వైస్ ఛాన్సర్ అయినా అల్లం శ్రీనివాస్ రావు గారి ద ృష్టికి తీసుకువస్తే ఆయన విద్యార్థి సంఘాలను చులకన స్వభావం తో మాట్లాడడం జరిగింది తక్షణమే అయన పై చర్యలు తీసుకోవాలని ఆయనను యోగివేమన యూనివర్సిటీ నుండి తొలగించాలని రెగ్యులర్ వైస్ ఛాన్సర్ను యోగివేమన యూనివర్సిటీకి కేటాయించాలని ఉమ్మడి కడప జిల్లాకు అనేక డిగ్రీ కాలేజీలు బిఈడి కాలేజీలు లా కాలేజీలు ఉన్నాయని వీటిని పర్యవేక్షణ చేయడంలో ఇంచార్జ్ వి సీ గారు పూర్తిగా విఫలం చెందారని కావున రెగ్యులర్ వైస్ ఛాన్సర్ను యోగివేమన యూనివర్సిటీకి కేటాయించాలని ఆయనను నెల్లూరు జిల్లా విక్రమ సింహపురి యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ అనే కొనసాగించాలని రెగ్యులర్ యోగి వేమన యూనివర్సిటీ వీసీని కేటాయించాలని చెప్పేసి విద్యార్థి సంఘాలుగా ఈ ప్రభుత్వాన్ని జిల్లా కలెక్టర్ గారిని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారిని హైయర్ ఎడ్యుకేషన్ కమిషనర్ గారిని ఈ సందరరేగా కోరారు లేనిపక్షంలో జిల్లా వ్యాప్త రాష్ట్రవ్యాప్త ఉద్యమాలకు స్వఛరేదంగా పిలుపునిస్తామని ఈ సందరరేగా తెలియజేస్తున్నాం

## ఘనంగా ముగిసిన పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధన ఉత్సవాలు



బనగానపల్లె మే 9 పల్లె వెలుగు జగద్గురు విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి ప్రథమ పీఠం నేలమటంలో 332 ఆరాధన గురుపూజోత్సవ కార్యక్రమాలు శుక్రవారం ఘనంగా ముగిసాయి. చివరి రోజు వీరబ్రహ్మేంద్ర స్వామికి పంచామృత అభిషేక అష్టోత్తర శతనామ పూజలు, షోడష కుంభహారలతో వేదోక్త సహిత మహా నివేదన కార్యక్రమాన్ని ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాసాచార్య స్వామి, చైతన్య ఆచారి స్వామి, ఘనంగా నిర్వహించారు. ప్రధాన అర్చకులు శ్రీనివాసాచార్య స్వామి మాట్లాడుతూ ఆరాధన సందరరేగా మూడు రోజులు మూడు పూటలా భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఆరాధన కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

## చౌడేశ్వరి అమ్మవారికి పల్లకి సేవ

బనగానపల్లె మే 9 పల్లె వెలుగు నందవరం శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు శుక్రవారం సందరరే గా అమ్మవారి పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు.కార్యక్రమం లో ఆలయ సిబ్బంది, పూజారులు మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# రైతులు బహుళ పంటల(మల్టీక్రాప్)ను చేపట్టేలా అడుగులు వేయాలి..



**మేధోమదన సదస్సు ద్వారా మిర్చి టమాట**
**పంటలపై రైతులకు అవగాహన..**
**రైతులు పంటల సాగులో శాస్త్రీయ**
**విధానాన్ని పాటించాలి..**
**ప్రకృతి వ్యవసాయంతో అధిక**
**దిగుబడులు సాధించాలి..**
**నాణ్యమైన పంటలను పండిరచినప్పుడే**
**గిట్టుబాటు ధర లభిస్తుంది..**
**ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి. రాజశేఖర్.**

పల్లె వెలుగు నంది పత్రిక రైతులు పండిరచిన పంటలకు గిట్టుబాటు ధర పొందేలా బహుళ పంటల(మల్టీక్రాప్)ను చేపట్టాల్సిన అవసరం ఉందని టమాట, మిర్చి పంటల రైతులకు సాగులో శాస్త్రీయ విధానం, ప్రక ృతి వ్యవసాయం ద్వారా తక్కువ పెట్టుబడితో నాణ్యమైన దిగుబడులను సాధించి ఆర్థిక పురోగతిని సాధించేలా మేధోమదన సదస్సును నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి. రాజశేఖర్ తెలిపారు.
రాష్ట్ర ఉద్యానశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నగరంలోని జలవనరుల శాఖ కార్యాలయ ఆవరణంలోని రైతు శిక్షణ కేంద్రం నందు రాష్ట్రానికి చెందిన మిర్చి, టమాట రైతులకు అవగాహన కల్పించేందుకు ఉద్యాన అధికారులు, శాస్త్రవేత్తలు ఎగుమతి దారులతో నిర్వహించిన మేధోమదన సదస్సుకు ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి. రాజశేఖర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని జ్యోతిప్రజ్వలన చేసిన అనంతరం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల ప్రయోజనల పట్ల ప్రత్యేక ద ృష్టి పెట్టడం జరిగిందన్నారు. ఉద్యాన రైతులకు మార్కెట్ సౌకర్యం కల్పించి సరైన గిట్టుబాటు ధర కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారన్నారు. ఆయన ఆలోచనల మేరకు టమాట, మిర్చి పంటలను పండిరచే రైతులకు పంటల దిగుబడి, మార్కెటింగ్, గిట్టుబాటు ధర వంటి విషయాలలో అవగాహన కల్పించేందుకు మేధోమదన సదస్సును నిర్వహిస్తున్నామన్నారు. ముఖ్యంగా రైతులు ఎప్పుడు ఒకే రకమైన పంటలను కాకుండా బహుళ పంటలు (మల్టీక్రాప్)ను చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. చేపట్టే పంటలపై రైతుకు అవగాహన?? కలిగి ఉండాలన్నారు. నాణ్యమైన విత్తనం, మొక్కల ఎంపిక నుండి నాటడం, పోషణ వంటి విషయాలపై శాస్త్రీయ విధానాన్ని పాటించాలన్నారు. ప్రక ృతి వ్యవసాయ విధానాలను పాటించినప్పడే నాణ్యమైన దిగుబడులను పొందగలుగుతారని తద్వారా గిట్టుబాటు ధర లభించే అవకాశం ఉంటుందన్నారు. శాస్త్రీయ సాగు పద్ధతులు, ప్రక ృతి వ్యవసాయం, మార్కెట్ సౌకర్యం వంటి విషయాలపై రైతులు పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఏ సమయంలో పంటలు చేపడితే మార్కెట్లో డిమాండ్ కలిగి గిట్టుబాటు ధర లభిస్తుందనే విషయంలో వ్యవసాయ ఉద్యాన శాస్త్రవేత్తల అందించిన సలహాలు, సూచనలు పాటించాలన్నారు. ఉదాహరణకు ఇటీవల ఒకానొక సమయంలో టమాట ధర అధికంగా ఉండడంతో పంటకు కాపాలదారుడును ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఏర్పడిరదని అదే మరోక సమయంలో పంటకు ధర లేక పంట కోసి రోడ్లపై విడిచే పరిస్థితి ఏర్పడిరదన్నారు. ఇటువంటి వ్యత్యాసం రావడానికి గల కారణాలు రైతులకు తెలిసినప్పుడు గిటుబాటు ధర లభించే సమయానికి పంటలు చేపట్టే అవకాశం ఉంటుందన్నారు. సరైన గిట్టుబాటు ధర లభించాలంటే పండిరచే పంటలో నాణ్యత ప్రమాణాలు ఉండాలన్నారు. మోతాదుకు మించి రసాయనిక ఎరువులు పురుగుమందులు వాడడం వలన వాటి అవశేషాల కారణంగా పంట త్వరగా పాడైపోవడంతో పాటు ఎగుమతుల సమయంలో ధర తగ్గిపోవడం జరుగుతుందన్నారు. దీనిని నివారించేందుకు ప్రక ృతి వ్యవసాయ పద్ధతులను పాటిస్తూ నాణ్యమైన పంటలు పండిరచి గిట్టుబాటు ధర పొందడం ఒక్కటే మార్గమన్నారు. రైతులను ఆదుకునేందుకు స్థానికంగానే ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. వాతావరణ పరిస్థితులను ముందుగానే అంచనా వేసే సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో ఉన్నప్పటికి రైతులు పంట నష్టపోవడం దురద ృష్టకరమన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు శాస్త్రవేత్తల ద్వారా రైతులకు సరైన సమాచారం పొందాలన్నారు. ఈదురు గాలుల తీవ్రత నుండి పంటను రక్షించుకునేందుకు విండ్ బ్రేకర్లను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి. రాజశేఖర్ తెలిపారు. రాష్ట్ర ఉద్యాన, పట్టుపురుగుల పెంపక శాఖ డైరెక్టర్ డా. కె. శ్రీనివాసులు మాట్లాడుతూ టమాట మిర్చి రైతుల తో సదస్సు నిర్వహించడానికి గల ముఖ్య కారణం మిర్చి పంట సాగులో రైతులు ఎదుర్కొంటున్న సవాళ్ళను అధిగమించేలా అవగాహన కల్పించడమేనన్నారు. ప్రక ృతి వ్యవసాయం ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వ స్థాయిలో ప్రత్యేక మిషన్ ఏర్పాటు చేశారని తెలిపారు. మన రాష్ట్రంలో 12 లక్షల మంది రైతులు 6 లక్షల హెక్టార్లలో ప్రక ృతి సేద్యం నిర్వహిస్తున్నారన్నారు. ప్రపంచ వ్యాప్తంగా జపాన్, జర్మనీ, యూరప్ కు చెందిన అనేక మంది శాస్త్రవేత్తలు ప్రక ృతి సేద్యాన్ని ప్రసంశిస్తున్నారన్నారు. రైతులు మోనోక్రాప్ వైపు కాకుండా మల్టీక్రాప్ వైపు ద ృష్టి సారించాలన్నారు. ఒకే పంట కాకుండా రెండు నుంచి మూడు పంటలు పండిరచడం ద్వారా రైతు లాభాలు పొందే అవకాశం ఉంటుందన్నారు. డెల్టా ప్రాంత రైతులు అంతర పంటలగా ఆయిల్ ఫామ్, కోకో పంటలను పండిస్తున్నారని శ్రీనివాసులు తెలిపారు.
మేధోమదన సదస్సులో వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ రాష్ట్ర సంచాలకులు విజయ సునీత, ఉద్యాన శాఖ అదనపు సంచాలకులు యం. వెంకటేశ్వర్లు, డా. అశోక్కుమార్, హరినాథ్రెడ్డి, ఐసిఎఆర్ డైరెక్టర్ యం శేషుమాధవ్, డా. వై.యస్.ఆర్. ఉద్యాన విశ్వవిద్యాలయం ప్రిన్సిపాల్ డా. వెంకట రమణ, ఐటిసి మేనేజర్ విషు?వర్ధన్, ఉద్యాన శాఖ శాస్త్రవేత్త డా. శీరిష్, జిల్లా ఉద్యాన అధికారి బాలాజీ కుమార్, ఉద్యాన అధికారులు, రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన టమటా మిర్చి రైతులు, కొనుగోలు, ఎగుమతిదారులు, ప్రాసెసింగ్ యూనిట్ల ప్రతినిధులు పాల్గొన్నారు.




## బాలికలు, మహిళల ఉజ్వల భవిష్యత్తు కోసమే కిశోరి వికాసం

### బాల్య వివాహాల వలన ఎన్నో అనర్థాలు
### - దువ్వూరు 2 మహిళా సంరక్షణ కార్యదర్శి శ్వేత
### - ఏఎన్ఎం సుజిలలిత

దువ్వూరు పల్లె వెలుగు ప్రతినిధి మే 9 మండల కేంద్రంలోని దువ్వూరు టు సచివాలయ పరిధిలోని అంగన్వాడీ కేంద్రంలో కిశోరి వికాసం సమ్మర్ క్యాంపెయిన్ లో భాగంగా మహిళా సంరక్షణ కార్యదర్శి శ్వేత, ఏఎన్ఎం సుజిలలిత ఆధ్వర్యంలో పునరుత్పత్తి ఆరోగ్యం- బాల్య వివాహాల వలన కలిగే దుష్ప్రభావాల గురించి కిషోరి బాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందరరే గా వారు మాట్లాడుతూ ఆడపిల్లలకి18 సంవత్సరాల నిండే వరకు వివాహం చేయడం నేరమన్నారు.18 సంవత్సరాల లోపు పిల్లలందరూ తప్పనిసరిగా చదువుకోవాలని సూచించారు. అదేవిధంగా చిన్న వయసులో పెళ్లి చేసుకోవడం వల్ల అమ్మాయిలకు కలిగే నష్టాలు గురించి ప్రసవ సమయంలో ఎదుర్కొనే సమస్యల గురించి కూలంకుషంగా వివరించారు.ఎక్కడైనా బాల్య వివాహం జరుగుతున్నట్లు తెలిస్తే 1098 నెంబర్కు సమాచారం ఇవ్వాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. బాల్యవివాహ నిరోధక చట్టం, చైల్డ్ హెల్ప్లైన్ గురించి అవగాహన కలిగించారు.ఈ కార్యక్రమం లో అంగన్వాడి కార్యకర్తలు సుభద్రమ్మ,చంద్రలీలమ్మ,ప్రసన్న కుమారి, కిశోరి బాలికలు పాల్గొన్నారు.



# ఆపరేషన్ సింధూర్ ఉగ్రవాదం పై భారత చేసిన ఒక చారిత్రాత్మకమైన ఆపరేషన్.

## నాయకత్వం వహించిన ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోడీకి అభినందనలు. భారత జవానులకు సెల్యూట్. రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి ...

పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌లో ఉగ్రవాద శిబిరాలపై భారత త్రివిధ దళాలు నిర్వహించిన "ఆపరేషన్ సింధూర్" సాహసోపేత చర్యగా నిలిచిందని రాష్ట్ర గ ృహనిర్మాణ సమాచార పౌర సంబధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి పేర్కొన్నారు.

**ఏలూరు/నూజివీడు చీఫ్ బ్యూరో ,మే9, పల్లె వెలుగు** శుక్రవారం:నూజివీడు సబ్ కలెక్టరు కార్యాలయ సమావేశం మందిరంలో మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ పహల్గామ్ లో పర్యాటకుల మీద దాడి చేసి 26 మంది మరణానికి కారణమైన ఉగ్రవాదులకు సంబంధించి పాక్ ఆక్రమిత కాశ్మీర్ లోనీ శిబిరాలపైన ఈ ఆపరేషన్‌లో భారత సైన్యం, నావికాదళం,వైమానిక దళం సమన్వయంతో ఖచ్చితమైన దాడులు చేసి, ఉగ్రవాద సంస్థ జైష్ ఏ మొహమ్మద్ ప్రధాన కార్యాలయాన్ని,వారి శిబిరాలను ధ్వంసం చేశాయన్నారు.భారత జవానులు చేసిన పోరాటం చరిత్రలో సువర? అధ్యాయంగా నిలిచిందని సెల్యూట్ చేస్తున్నానని అన్నారు. భారతదేశం ఉగ్రవాదంపై ఎంత కఠినంగా వ్యవహరిస్తుందో మరోసారి స్పష్టం చేశాయని అన్నారు. భారత సైనికులు ధైర్య సహసాలు యువతకు దేశభక్తిని మరింత పెంచాయన్నారు.ప్రధానమంత్రి నరేంద్రమోడీ తీసుకుంటున్న చర్యల వల్ల అభివ ృద్ధి చెందిన దేశాల కంటే మన ఆర్థిక వ్యవస్థ ఎంతో మెరుగ్గా ఉందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం త్రివిధ దళ అధిపతిలతో కలసి ఎటువంటి నిర?యం తీసుకున్నను వారికి మనమంతా బాసటగా నిలవాలని రాష్ట్ర గ ృహనిర్మాణ సమాచార పౌర సంబధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి అన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టరు బచ్చు స్మరణ్ రాజ్,అర్బన్ హౌసింగు యస్ఇ యం. క ృష?య్య,హౌసింగు పిడి జి.సత్యనారాయణ,డిఆర్డిఏ పిడి ఆర్.విజయరాజు,జిల్లా, మండల వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## వ్యక్తి అదృశ్యం కేసు నమోదు చేసిన గడివేముల పోలీసులు .



**పల్లె వెలుగు గడివేముల.** నంద్యాల జిల్లా కే బొల్లవరం గ్రామానికి చెందిన రాజు ప్రస్తుతం ( గడివేముల గ్రామంలో) నివాసముంటూన్న గువ్వల రాజు , వయస్సు 38 సం. లు నకు వివాహ అయి సుమారు 20 సం. లు అయినదనీ, ఒక కుమారుడు సంతానం అని, ప్రస్తుతం భార్యాభర్తలు సంసార విషయంలో మనస్పర్థలు వచ్చి ప్రస్తుతం విడి విడిగా వుంటున్నారని, రాజు భార్య తన కొడుకు తో బండిఆత్మకూర్ మండలం ఎర్రగుంట్ల గ్రామంలో ఉంటుందని రాజు గడివేముల గ్రామనికి చెందిన కొందరి జీవాలకు మెపుటకు కూలీ కి వెళ్లేవాడని, తర్వాత రాజు కనపడక పోయేసరిగా రాజు అన్న సదరు జీవాలు ఉన్న వారిని అడగగా వారు కూడా జీవాలు మెపుటకు కూలీకి రావడం లేదని రాజు గడివేముల వైన్ షాపు ఎదురుగా గల సెల్ షాపు లో మొబైల్ ఫోన్ పెట్టడం, ఫోన్ మరమ్మత్తులు చేయించుకునే వాడని చెప్పడం తో సదరు ఫోన్ షాపు యజమాని ఇంతియాజ్ ను అడగగా రాజు సుమారు 14 రోజుల క్రితం అనగా 26.04.2025 వ తేదీన మొబైల్ ఫోన్ పెట్టి తర్వాత రాలేదని చెప్పినందున రాజు అన్న అయిన గువ్వల జనార్ధన్ సదరు రాజు కనపడడం లేదన్న విషయం కొడుకు అయిన వెంకటేశ్ కు ఫోను ద్వారా సమాచారం చెప్పిన రానందున జనార్ధన్ చుట్టూ పక్కల గ్రామాల్లో, బంధువుల ఇళ్ళ వద్ద వెతికిన ఆచూకీ లభించనందున శుక్రవారం నాడు గడివేముల పోలీస్ స్టేషన్ నందు మిస్సింగ్ అయిన గువ్వల రాజు యెక్క ఆచూకీ కనిపెట్టవలిసిందిగా రాజు అన్న గువ్వల జనార్ధన్ ఈ రోజు పోలీస్ స్టేషన్ నకు వచ్చి ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని గడివేముల ఎస్సై సి సి నాగార్జున రెడ్డి తేల్పడమైనది.

## జవాన్ వీరమరణం పొందడం బాధాకరం

### బిజెపి నేత డాక్టర్ రామకృష్ణ



**సిరివెళ్ల పల్లె వెలుగు):-** పాకిస్తాన్తో జరుగుతున్న యుద్ధంలో మురళి నాయక్ వీరమరణం పొందడం బాధాకరమని ఆళ్లగడ్డ బిజెపి నేత డాక్టర్ రామక ృష? ఒక ప్రకటన విడుదల చేస్తూ శ్రీ సత్య సాయి జిల్లా గోరంట్ల మండలం పుట్ట గుండ్లపల్లి తాండకు చెందిన మురళి నాయక్ దేశం కోసం వీరుని మరణం పొందడం మనసు కల చివేసింది అన్నారు. పాకిస్తాన్ భారత్ మధ్య జరిగిన యుద్ధంలో దేశం కోసం వీరమరణం పొందిన మురళి నాయక్ సత్యసాయి జిల్లా వాసి . మురళి నాయక్ వీరమరణం తెలుగు ప్రజలకే గాక దేశ ప్రజలందరికీ సూార్తి దాయకమన్నారు. యుద్ధంలో మురళి నాయక్ ప్రదర్శించిన ధైర్య సాహసాలకు సెల్యూట్ చేస్తున్నామన్నారు. మురళి నాయక్ పవిత్ర ఆత్మకు వారి కుటుంబానికి ఆళ్లగడ్డ బిజెపి తరఫున ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నామన్నారు.

## పెండింగ్ లో ఉన్న డ్రైనేజీ కాలువల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయండి.

### కమిషనర్ ఎన్.మౌర్య



**తిరుపతి చీఫ్ బ్యూరో మే 9 పల్లె వెలుగు** నగరంలో పెండింగ్ లో ఉన్న డ్రైనేజీ కాలువల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను, అఫ్కాన్స్ సంస్థ ప్రతినిధులను ఆదేశించారు. నగరంలోని కొర్లగుంట ఆరోగ్య ఫార్మసీ వద్ద, కరకంబాడి మార్గంలోని సిపిఆర్ అపార్ట్మెంట్ వద్ద, రామానుజ కూడలి నుండి శంకరంబాడి కూడలి వరకు పెండింగ్ లో ఉన్న డ్రైనేజీ కాలువల నిర్మాణ పనులను స్మార్ట్ సిటీ ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్, ఆప్కాన్స్ సంస్థ ప్రతినిధులతో కలసి శుక్రవారం ఉదయం పరిశీలించారు. ఈ సందరరేగా కమిషనర్ మాట్లాడుతూ అసంపూర్తిగా ఉన్న డ్రైనేజీ కాలువల వలన ప్రజలకు, వాహన చోదకులకు ఇబ్బందులు కలుగుతున్నాయని అన్నారు. అధికారులు, కాంట్రాక్ట్ సంస్థ ప్రతినిధులు సమన్వయం చేసుకుని త్వరగా పూర్తి చేయాలని అన్నారు. అలాగే గరుడ వారధి డివైడర్ల మధ్యలో ఎండిపోయిన మొక్కల స్థానంలో కొత్తవి నాటాలని, అలాగే పూల మొక్కలు కూడా ఎక్కువగా నాటి సుందరంగా ఉండేలా చూడాలని అన్నారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, డి.ఈ.లు రాజు, ఏసిపి లు బాలాజి, మూర్తి, సర్వేయర్ కోటేశ్వర రావు, ఆప్కన్స్, ఏఈకాం ప్రతినిధులు, తదితరులు ఉన్నారు.



## గృహ నిర్మాణ సంస్థ ఇన్చార్జి పిడి గజ్జెల పిచ్చయ్యకు ఈఈ గా ప్రదోన్నతి.



**భీమవరంచీఫ్ బ్యూరో మే 9 పల్లె వెలుగు** పశ్చిమగోదావరి జిల్లా గ ృహ నిర్మాణ సంస్థ ఇన్చార్జి ప్రాజెక్టు డైరెక్టర్ గా పనిచేస్తున్న గజ్జెల పిచ్చయ్యకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా పదోన్నత కల్పిస్తూ రాష్ట్ర గ ృహనిర్మాణ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్ ఉత్తర్వులను జారీ చేశారు. ఈ సందరరేలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణిని హౌసింగ్ ఇంచార్జ్ పిడి పిచ్చయ్య మర్యాదపూర్వకంగా కలిసి పదోన్నతి విషయాన్ని తెలియజేసినారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి%ఎ% పిచ్చయ్యను అభినందిస్తూ జిల్లాలో గ ృహ నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేసేందుకు కృషి చేయాలని, మే నెలాఖరు నాటికి ఇచ్చిన లక్ష్యాన్ని పూర్తి చేసి, జూన్ లో గ ృహ గ ృహప్రవేశాలకు సిద్ధం చేయాలని సూచించారు. డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నుండి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగా పదోన్నతి పొందిన గజ్జెల పిచ్చయ్యను గ ృహ నిర్మాణ సంస్థ అధికారులు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

## చెన్నకేశవ స్వామి కళ్యాణానికి ఏర్పాట్లు పూర్తి



**శిరివెళ్ల మే 9 పల్లె వెలుగు :** మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో వెలసినటువంటి శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి సర్వం సన్నద్ధం చేసినట్లు గ్రామ పెద్దలు ప్రముఖులు ప్రజలు తెలియజేశారు. వైశాఖ శుద్ధ త్రయోదశి శనివారం ఉదయం శ్రీ చెన్నకేశవ స్వామి వారికి సుప్రభాత సేవ అభిషేకం 12 గంటలకు చిత్తా నక్షత్రం నందు అభిజిత్ లగ్న పుష్కరాంశమందు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి వారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేశామని అన్నారు. ఉదయం సుప్రభాత సేవ మహా మంగళ హారతి మధ్యాహ్నం ఉచిత అన్నదాన కార్యక్రమం సాయంత్రం గ్రామఉత్సవం నిర్వహించడం జరుగుతుందని కోటపాడు గ్రామ పెద్దలు తెలియజేశారు. ఆదివారం 11వ తేదీ వసంతోత్సవ కార్యక్రమం తో కళ్యాణ మహోత్సవ వేడుకలు ముగుస్తాయని అన్నారు. శ్రీ చెన్నకేశవ స్వామి మరియు శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానములు రంగురంగుల విద్యుత్ దీపాలంకరణలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. గ్రామంలోని ప్రతి కుటుంబం పండుగ వాతావరణం లో బంధుమిత్రులతో కళకళలాడుతోంది స్వామివారి కల్యాణ వేడుకలకు భక్తులు పెద్ద ఎత్తున హాజరవుతారని తెలియజేశారు.

## సీసీ కెమెరాల ద్వారా ప్రత్యేక నిఘా నిరంతరం ఉండాలి.

### కమిషనర్ ఎన్.మౌర్య



**తిరుపతి చీఫ్ బ్యూరో మే 9 పల్లె వెలుగు** గంగ జాతరలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిరంతరం సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షణ చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. గంగ జాతర సందరరేగా ఆలయంలో జరుగుతున్న ఏర్పాట్లను శుక్రవారం వివిధ శాఖల అధికారులతో కలసి కమిషనర్ పరిశీలించారు. ఈ సందరరేగా కమిషనర్ మాట్లాడుతూ గంగ జాతరను వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని అన్నారు. 12 వ తేదీ సాయంత్రం నుండి 14 వ తేదీ ఉదయం వరకు భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని అందుకు తగ్గట్టుగా ఏర్పాట్లు చేశామని అన్నారు. గ్యాలరీలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. భక్తులు పొంగళ్ళు పెట్టుకునేందుకు మార్కెట్ లో అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. భక్తులు అందరూ ప్రశాంతంగా వచ్చి అమ్మవారిని దర్శించుకుని వెళ్ళాలని అన్నారు. వ ృద్ధులు, వికలాంగులు, పిల్లలు జాగ్రత్తగా ఉండాలని అన్నారు. ట్రాఫిక్ పోలీసులు కూడా వాహనాలు లోనికి రాకుండా తగు చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, డీఎస్పీ లు భక్తవత్సలం, రామక ృష? ఆచారి, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, రెవెన్యూ ఆఫీసర్ సేతుమాధవ్, ఆలయ ఈవో జయకుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, ఏసీపీ బాలాజి, తదితరులు ఉన్నారు.





## బాల్య వివాహాలనుప్రోత్సహించొద్దు.

### -బాల్యవివాహాలు చట్ట రీత్యా నేరం, చేస్తే చట్ట రీత్యా చర్యలుంటాయి ప్రాజెక్ట్ ఎన్టిపిసి, పిఓ. దుర్గయ్య



**బేతంచెర్ల మే పల్లె వెలుగు ).** బాల్యవివాహాలను ప్రోత్సహించడం చట్ట రీత్యా నేరమని, చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయని,ప్రాజెక్ట్ ఆఫీసర్, ఎన్ టి సి దుర్గయ్య, ఐసిడిఎస్ సూపర్వైజర్ తిప్పమ్మ అన్నారు. శుక్రవారం నాడు బేతంచెర్ల పట్టణం, సిమెంట్ నగర్ అంగన్వాడి సెంటర్లలో,కిషోర్ వికాసం కౌమార బాలికల సాధికారత , బాలికలకు గుడ్ టచ్ -బ్యాడ్ టచ్ లా పై ఏఎన్ఎం రేణుక, ఫరీదా భాను ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ కార్యక్రమంలో ఎన్ టి సి ,పిఓ.దుర్గయ్య, ఏఎన్ఎంలు మాట్లాడుతూ, తల్లిదండ్రులు కిశోర బాలికలకు సెల్ ఫోన్లో సాధ్యమైనంత వరకు దూరంగా ఉంచడం చాలా మంచిది ,యుక్త వయసులోఉన్న బాలికలు సెల్ ఫోన్లు వినియోగించడం వలన మానసిక సమస్యలు, చెడు ఆలోచనలు చెడు అలవాట్లు, చదువుపై అశ్రద్ధ వహించడం వంటి పరిణామాలు చేసుకుంటారని అన్నారు. బాలికలకు 18 సంవత్సరాలు, అబ్బాయిలకు 21 సంవత్సరం నిండిన తరువాత తల్లిదండ్రులు వివాహాలు చేస్తే మంచిదని అలా కాకుండా వివాహ వయసు రాకముందే,పెళ్లి చేస్తే వారికి పుట్టబోయే పిల్లలు అనారోగ్యంగాఉంటారని అన్నారు రన్నారు. అలాగే తల్లి కూడా అనారోగ్య పరిస్థితి లో ఉంటుందని అన్నారు. కనుక ప్రతి తల్లిదండ్రి బాల్య వివాహాలు చేయకుండా వివాహ వయసు 19 సంవత్సరాలు పైబడిన తర్వాత చేస్తే, పుట్టబోయే పిల్లలకు,తల్లికి ఎటువంటి ఇబ్బందులు ఉండవని వారు తెలిపారు. బాలికలు కూడా స్పర్శ విషయంలో చాలా జాగ్రత్తగా అవగాహన కలిగి ఉండాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు గుల్జార్బి, నారాయణమ్మ, విజయలక్ష్మి, ఆర్ అంజలి, ఎంకే నాగలక్ష్మి, మహాలక్ష్మి, రోజా, లక్ష్మీ, మహిళా పోలీస్ సింధు, మాధవి, ఆశ బేగం, ఆశ వర్కర్లు ఉమాదేవి, మహేశ్వరి, కిశోర బాలికలు, బాలికల తల్లులు వెంకటేశ్వరమ్మ, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

## గడివేముల మండలానికి కౌలు కార్డుల మంజూరు.



**పల్లె వెలుగు గడివేముల** నంద్యాల జిల్లా గడివేముల మండలం వ్యవసాయ శాఖ సిబ్బంది మరియు రెవెన్యూ శాఖ సిబ్బందికి మండల వ్యవసాయ అధికారి మరియు మండల రెవెన్యూ అధికారి గడివేముల వారు మండలానికి కౌలు కార్డులు 1027 నమోదు చేయడానికి విధి విధానాలు వచ్చి ఉన్నాయి. వాటి పైన సిబ్బందికి సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. అర్హులైనటువంటి రైతు సోదరుల నుంచి ఆధారం కార్డు, 1బి, బ్యాంక్ అకౌంట్ బుక్ , ఫోటోలు , ఓనరు మరియు కౌలుదారుడు ఇద్దరు వచ్చి వ్యవసాయ మరియు రెవెన్యూ శాఖ సిబ్బంది సమక్షంలో అగ్రిమెంట్ చేసుకుని లేదా అప్లికేషన్ ఫారం ఇద్దరి సమ్మతితో ఇచ్చి అర్హులైనటు వంటి వారు కౌలు కార్డు పొందవలసిందిగా తెలియజేయడమైనది. అన్నదాత సుఖీభవ మరియు పీఎం కిసాన్ పథకం కింద అర్హులైనటువంటి సెంటు పొలములేని రైతులకు సంవత్సరానికి మూడు విడతలు లో 20 వేల రూపాయలు జమ అవుతుంది. ఒక కుటుంబానికి ఒకరికి మాత్రమే అర్హత ఉంటుంది . కాబట్టి ఈ సదవకాశాన్ని రైతు సోదరులు ఉపయోగించి కోవాలని మండల తాసిల్దార్ వెంకటరమణ, వ్యవసాయ అధికారి హేమ సుందర్ రెడ్డి తెలిపారు.

## ఆరు గంటల పాటు విద్యుత్ అంతరాయం

కొత్తపల్లి%--% నంది పత్రిక: నేడు మండలంలో ఆరు గంటలపాటు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ఏఈ అబ్దుల్ అబీద్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. నేడు రెండవ శనివారం కావడంతో మరమ్మత్తులు చేపడుతున్నట్లు వెల్లడించారు. అందువల్ల ఉదయం 8 గంటల సమయం నుంచి మధ్యాహ్నం 2 గంటల సమయం వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఆయన చెప్పారు. ప్రజలందరు సహకరించాలని కోరారు.

# విపత్తులను ఎదుర్కొనేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలి చదలవాడ నాగరాణి





**భీమవరం చీప్ బ్యూరోమే 9 పల్లె వెలుగు** విపత్తులను సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు జిల్లా, మండల, గ్రామ స్థాయి అధికారులు, సిబ్బంది అవగాహనతో ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. శుక్రవారం భీమవరం కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి విపత్తుల నిర్వహణపై అవగాహన శిక్షణా తరగతులను గూగుల్ మీట్ ద్వారా జిల్లా, డివిజన్, మండల, స్థాయి అధికారులు, సిబ్బందికి నిర్వహించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ విపత్తుల కారణంగా జిల్లాలో ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలను ఈరోజు శిక్షణా తరగతుల ద్వారా తెలియజేయడం జరుగు చున్నదన్నారు. ప్రతి ఒక్కరు ప్రతి అంశాన్ని కూలంకషంగా అర్థం చేసుకొని క్షేత్రస్థాయిలో అమలు చేసేలా అవగాహన పొం దాలన్నారు. మన జిల్లాలో వరదలు, తుఫానులు, ఉరుములు, మెరుపులు కారణంగా ఏ ఒక్క ప్రాణిని కోల్పోకూడదని, విపత్తుల సమాచారం మారుమూల ప్రాంతాలకు సైతం చేరే అంతగా వ్యవస్థను సిద్ధం చేసుకోవాలన్నారు. ఉరుములు, మెరుపులకు సంబంధించిన సందేశాలు రాష్ట్ర విపత్తుల శాఖ నుండి ఎప్పటికప్పుడు అందుకోవడం జరుగుచున్నదని, ఇటువంటి సమాచారాన్ని వ్యవసాయ భూముల్లో పనిచేస్తున్న కూలీలు, రైతులు, గొర్రెలు, పశువుల కాపరులు, అలాగే ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలకు వెంటనే చేరే విధంగా సిబ్బందిని కేటాయించాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి మే 4న అకస్మిక వర్షాలు కారణంగా నష్టాన్ని సమీక్షిస్తూ ఈ విషయమై స్పష్టమైన ఆదేశాలను జారీ చేయడం జరిగిందన్నారు. ఎవరైనా పిడుగు వలన చనిపోతే ఆ కేసును ఆడిట్ చేయాలని ఆదేశించారన్నారు. ఆడిట్ అంటే అక్కడ పనిచేస్తున్న వారికి పిడుగుల సమాచారం అందిందా లేదా, ఏమైనా ముందస్తు హెచ్చరికలు ఉన్నాయా ఇటువంటి సమాచారాన్ని క్రోడీకరించి నివేదికను అందజేయాల్సి ఉందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్రజలను అప్రమత్తం చేయడంలో జాగర్తగా వ్యవహరించాలని, అలసత్వంగా ఉంటే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చ రించారు. ఈరోజు నిర్వహించిన అవగాహన తరగతులను గ్రామస్థాయిలో కూడా ఏర్పాటు చేసి తెలియజేయాలన్నారు. ఉరుములు లేదా పిడుగులతో కూడిన వర్షం సాధారణంగా 30 నిమిషాల నుండి గంట వరకు ఉంటాయని, ఎక్కడైనా కొద్దిసేపు భారీ వర్షం కురిపిస్తుందన్నారు. ఉరుములు/ పిడుగులతో కూడిన వర్షం పడటానికి వెచ్చని, తేమతో కూడిన పరిస్థితులు అత్యంత అనుకూలమైనవన్నారు. ఉరుములు/ పిడుగులలో దాదాపు 10 శాతం తీవ్రమైనవిగా వర్గీకరించబడి, కనీసం మూడు వంతుల అంగుళం వ్యాసం కలిగిన వడగళ్లను ఉత్పత్తి చేస్తుందని, గంటకు 58 మైళ్ల లేదా అంతకంటే ఎక్కువ వేగంతో గాలులు వీస్తాయన్నారు. బహిరంగ ప్రదేశంలో ఎత్తైన, విడిగా ఉన్న చెట్టు వంటివి మెరుపుకు సహజ వాహకాలుగా ఉంటాయన్నారు. బహిరంగ పొలాలు, బీచ్, నీటి మీద పడవలో ప్రయాణిస్తున్నప్పుడు, విడిగా, దూరంగా ఉన్న షెడ్ల లేదా బహిరంగ ప్రదేశాలలోని ఇతర చిన్న నిర్మాణాలు, ఏదైనా మెటల్-ట్రాక్టర్లు, వ్యవసాయ పరికరాలు, మోటార్ సైకిళ్ళు, సైకిళ్ల పడే అవకాశం ఎక్కువ ఉందన్నారు. పిడుగు లేదా మెరుపు పడుతున్న సందరరేలో యంత్రాలు వాడడం, ఎత్తైన ప్రదేశాలకు వెళ్ళటం, గాలిపటం లాంటివి ఎగరవేయడం, నీటిలో ఈదడం, పొడవైన స్తంభాలు, చెట్లు వాటి కింద నిలబడడం ఎట్టి పరిస్థితుల్లో చేయకూడదన్నారు. ఉరుములు, మెరుపులు సమయంలో సురక్షిత భవనాలు, తదితర ప్రాంతాలకు చేరుకోవాలని, కారు లోపల ఉండడం, కిందకి వంగి కూర్చుని చెవులను మూసుకోవడం తదితరు జాగ్రత్తలను పాటించాలన్నారు. జూమ్ కానారేన్స్ లో డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, జిల్లా గ్రామ వార్డు సచివాలయాల అధికారి వై.దోసిరెడ్డి, డ్వామా పి.డి డాక్టర్ కెసిహెచ్ అప్పారావు, డిపిఓ బి.అరుణశ్రీ, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి బి.శ్రీనివాసరావు, జిల్లాలోని అన్ని మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, వైద్య శాఖ సిబ్బంది, డ్వామా శాఖ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

# సాంకేతిక పరిజ్ఞానంతో నేరాలకు అడ్డుకట్ట. ఫోరెన్సిక్ ఎవిడెన్స్ మేనేజ్మెంట్ పై వర్క్ షాప్ .






**కర్నూలు పల్లె వెలుగు** నేరం చేసిన నిందితులు తప్పించుకోవడానికి వీలులేకుండా శిక్షలు పడే విధంగా చేయడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం. సాంకేతిక పరిజ్ఞానంతో నేరాలకు అడ్డుకట్ట వేస్తామని కర్నూలు అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా తెలిపారు.నేరస్థులు తప్పించుకోకుండా నేర స్థలంలో సాక్ష్యా ధారాల సేకరణ, వాటి భద్రతా ప్రమాణాలు ఎలా పాటించాలనే విషయంపై పోలీసు అధికారులు, దర్యాప్తు అధికారులు ప్రత్యేక శ్రద్ధపెట్టాలని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ గౌరవ ముఖ్యమంత్రి , ఆంధ్రప్రదేశ్ డిజిపి ల ఆదేశాల మేరకు ఫోరెన్సిక్ ఎవిడెన్స్ మేనేజ్మెంట్ పై వర్క్ షాప్ నిర్వహించారు. శుక్రవారం కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో ఫోరెన్సిక్ ఎవిడెన్స్ మేనేజ్మెంట్ పై ఉమ్మడి కర్నూలు జిల్లాలోని వివిధ పోలీసుస్టేషన్ల అధికారులు, దర్యాప్తు అధికారులు, స్టేషన్ రైటర్లకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందరరేగా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ మాట్లాడుతూ... నేరగాళ్ళ సాంకేతికతను ఉపయోగిస్తున్న నేపథ్యంలో వారిని ఎదుర్కొనేందుకు పోలీసులు అత్యాధునిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలన్నారు. ఫోరెన్సిక్ నిపుణులు మాట్లాడారు. సాక్షులు రాజీ అయినా కూడా నిందితులకు సైంటిఫిక్ ఎవిడెన్స్ తో శిక్షలు పడేవిధంగా చేయడమే ఈ కార్యక్రమమని తెలిపారు. పోలీసు అధికారులకు, దర్యాప్తు అధికారులకు, స్టేషన్ రైటర్లకు పలు విషయాల పై దిశా నిర్దేశం చేశారు. సందేహాలను నివ ృత్తి చేశారు. హత్యలు, పోక్సో కేసులు, సైబర్ క్రైమ్ వంటి నేరాలు జరిగినప్పుడు దర్యాప్తులు పకడ్బందీగా చేపట్టాలన్నారు. ఫోరెన్సిక్ సంబంధించి సాక్ష్యాలను ఏవిధంగా సేకరించాలనే విషయాల పై అవగాహన చేశారు. డిఎన్ఎ విశ్లేషణ , వేలిముద్రలు , రక్తపు మరకల నమూనాల లో సాక్ష్యాదారాలు సేకరించడం, కేసుల నమోదు , సంబంధిత ప్రోసిజర్ సీజ్ చేసిన సెల్ ఫోన్లు, మొబైల్ నెంబర్లు, సిసిటివి ఫుటేజి లు, సంఘటన ప్రాంతాలలో దొరికిన ప్రతి వస్తువులను, ఫోరెన్సిక్ ల్యాబ్ కు పంపించేటప్పుడు ఆ పత్రాల పై అధికారుల సంతకాలు, స్టాంప్ ముద్ర సీళ్ళు, పకడ్బందీగా 48 గంటలలో పంపించాలని ఫోరెన్సిక్ నిపుణులు పోలీసు అధికారులకు , దర్యాప్తు అధికారులకు తెలియజేశారు. అనంతరం డిప్యూటి డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ సరళాదేవి, ఎపిపి ఖాధర్ భాషా, డాక్టర్ రంగయ్య, డిఎస్పీలు ఫోరెన్సిక్ నిపుణులకు పోలీసు అధికారులు జ్ఞాపికలు అందజేశారు. అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా తో పాటు డిఎస్పీలు బాబు ప్రసాద్ , శ్రీనివాసాచారి ,ఉపేంద్రబాబు, వెంకట్రామయ్య, రామాంజినాయక్ , ఫోరెన్సిక్ ఎక్స్ పర్ట్స్ లు డా.ఎస్. అసీంబాషా, డా. ఎం. కిశోర్ కుమార్ రెడ్డి, జి.శ్యాంప్రసాద్, కుమారస్వామి , జిజిహెచ్ డాక్టర్లు, పిపిలు, ఎపిపిలు, సిఐలు, ఎస్సైలు, ఫోరెన్సిక్ విభాగం మరియు ఫింగర్ ప్రింట్ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామీణ పంచాయతీ ఆస్తుల రక్షణకు తక్షణ చర్యలు చేపట్టాలి



## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం చీఫ్ బ్యూరో మే 9, పల్లె వెలుగు** గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీ ఆస్తుల రక్షణకు తక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరము నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధ్యక్షతన గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీ ఆస్తుల రక్షణకు ఏర్పాటుచేసిన జిల్లా స్థాయి హై పవర్ కమిటీ సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ మూడు వర్గాలుగా పంచాయతీ ఆస్తులను వర్గీకరించడం జరిగిందని, ఆస్తుల రక్షణకు ప్రతి మూడు నెలలకు ఒకసారి సమావేశమై ఆక్రమణల గుర్తింపు మరియు తొలగింపు పురోగతిని సమీక్షించడానికి హైకోర్టు ఉత్తర్వులు మేరకు జిల్లా స్థాయి హై పవర్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కేటగిరి "ఏ" లో స్వంతం మరియు భూ సేకరణలోని ఆస్తులకు సంబంధించిన సాధారణ రోడ్లు మరియు డ్రెయిన్లు, పశువుల పౌండ్లు, పశువుల షెడ్లు, సాధారణ మార్కెట్ ప్రాంతాలు, లేఅవుట్లలో 10% ఖాళీ స్థలాలు, ఉన్న పార్కులు, గ్రామ పంచాయతీలు కొనుగోలు చేసిన భూములు ఉంటాయని, కేటగిరి "బి" లో బహుమతులు, విరాళాలు, గ్రామ పంచాయతీలకు భూముల బదిలీ ద్వారా వచ్చినవి ఉంటాయని, అలాగే కేటగిరీ "సి" లో గ్రామ పంచాయతీలతో కూడినవి అనగా అన్ని ప్రభుత్వ వాటర్ వర్క్స్, అన్ని ప్రభుత్వ కోర్సులు, స్ప్రింగ్‌లు, రిజర్వాయర్‌లు, ట్యాంకులు, సిస్టర్న్‌లు, ఫౌంటైన్‌లు, బావులు, స్టాండ్ పైపులు మరియు ఇతర నీటి పనులు (ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ చట్టంలోని సెక్షన్ 80 ప్రకారం) మైనర్ ఇరిగేషన్ ట్యాంకులు, ట్యాంక్ బండ్‌లు మరియు అన్ని నీటి వనరులు మరియు పోరంబోకులు (మేత భూములు నూర్పిడి అంతస్తులు) దహనం మరియు శ్మశాన వాటికలు, పశువుల స్టాండ్‌లు, బండి స్టాండ్‌లుగా వర్గీకరించడం జరిగిందన్నారు. కేటగిరీలు ఎ %ఉ% బి కింద గుర్తించబడిన భూములకు సంబంధించిన భూముల రక్షణ బాధ్యత గ్రామ పంచాయతీపై మాత్రమే ఉంటుందని, కేటగిరీ 'సి' భూములకు సంబంధించిన భూముల రక్షణ గ్రామ పంచాయతీకి మాత్రమే కాకుండా రెవెన్యూ శాఖకు కూడా ఉంటుందని స్పష్టం చేశారు. గ్రామ పంచాయతీ పంచాయతీ కార్యదర్శి ఫీల్డ్ మెజర్‌మెంట్ బుక్, ఫీల్డ్ సర్వే అట్లాస్ మరియు ఫీల్డ్ ఇన్‌స్పెక్షన్‌ల ఆధారంగా గ్రామ పంచాయతీల భూమి ఆస్తుల జాబితాను సిద్ధం చేయాలన్నారు. ఈ సందరరేలో పంచాయతీ కార్యదర్శికి అవసరమైన సమాచారాన్ని అందించాలని తహసిల్దార్లకు సూచించారు. భూమి జాబితా వివరాలను పొందిన తర్వాత పంచాయతీ కార్యదర్శి గ్రామ సభను సమావేశపరిచి సమాచారాన్ని ధ్రువీకరించాలన్నారు. తరువాత గ్రామ పంచాయతీ సమావేశాన్ని ఏర్పాటు చేసి, భూమి జాబితా వివరాలను చర్చించి, తీర్మానం చేయడం ద్వారా ఆమోదించాలని తెలిపారు. గ్రామసభ మరియు గ్రామ పంచాయతీ సమావేశాలలో ఏవైనా అభ్యంతరాలు వస్తే, నమోదు చేయబడిన ఆధారాల ప్రకారం వాటిని పరిష్కరించడం జరుగుతుందన్నారు. గ్రామ పంచాయతీ ఆమోదించిన గ్రామ పంచాయతీ భూమి జాబితా వివరాలను జిల్లా గెజిట్‌లో ప్రచురించాలని, ఆ సమాచారాన్ని వెబ్‌డొమైన్‌లో ఉంచి ఎప్పటికప్పుడు నవీకరించవచ్చు అన్నారు. పంచాయతీ యొక్క ఏదైనా ఆస్తి ఎవరైనా వ్యక్తి ఆక్రమణలో ఉందని ద ృష్టికి తీసుకురాబడినప్పుడు పంచాయతీ కార్యదర్శి సంబంధిత పార్టీకి నోటీసును అందించి, తొలగింపుకు ముందు క్లుప్త విచారణ చేయాలన్నారు. వాస్తవ తొలగింపు జరిగే ముందు పంచాయతీ కార్యదర్శి తగిన ఉత్తర్వులను జారీ చేయాలన్నారు. ఆక్రమణలు తొలగింపు సందరరేలో పోలీస్ సహకారం తీసుకోవాలని తెలిపారు. తొలగింపు ప్రక్రియను పర్యవేక్షించడం ద్వారా తన అధికార పరిధిలోని గ్రామ పంచాయతీ ఆస్తులను రక్షించడానికి డివిజనల్ పంచాయతీ అధికారి ఈ కేసులపై నెలవారీ సమీక్ష నిర్వహిస్తారన్నారు. డిఎల్పిఓ జిల్లా పంచాయతీ అధికారికి ఇచ్చి నివేదికలను అనుసరించి రెండు నెలలకు ఒకసారి డిపిఓ కేసులను సమీక్షిస్తారని తెలిపారు. గ్రామ పంచాయతీ తొలగించబడిన ఆస్తిని ఆస్తి విలువను బట్టి కంచె వేయడం ద్వారా లేదా కాంపౌండ్ వాల్ నిర్మించడం ద్వారా మరియు నోటీసు బోర్డును ప్రదర్శించడం ద్వారా రక్షించాలని సూచించారు. పంచాయతీ ఆస్తుల ఆక్రమణపై శాశ్వత రిజిస్టర్‌ను అన్ని గ్రామ పంచాయతీలలో నిర్వహించాలని, దానిని సంవత్సరంలో కనీసం రెండుసార్లు గ్రామసభ, గ్రామ పంచాయతీ సమావేశాలలో ధ్రువీకరించాల్సి ఉంటుందన్నారు. గ్రామపంచాయతీల పరిధిలో, గ్రామపంచాయతీ పరిధిలోని ఆర్ అండ్ బి రోడ్లుకు ఇరువైపులా, సాగునీటి డ్రైన్స్, కాలువలకు సంబంధించిన ఆక్రమణలను గుర్తించి, సర్వే చేసి జాబితాను రూపొందించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు జిల్లా అడిషనల్ ఎస్.పి వి.భీమారావు, జిల్లా పంచాయతీ అధికారి బి.అరుణశ్రీ , ఆర్ అండ్ బి ఎస్.ఇ ఎ.శ్రీనివాస్, ఇరిగేషన్ ఎస్.ఇ పి.నాగార్జున రావు, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి కె.ఎస్.ఎస్.శ్రీనివాసరావు, జిల్లా గనులు, భూగర్భ శాఖ అధికారి బి.రవికాంత్, జిల్లా సర్వే అధికారి కె.జాషువా, పాల్గొన్నారు.



# వెలవెల బోతున్న సచివాలయ పాలన



**శిరివెళ్ల మే 9 ( పల్లె వెలుగు):** మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో గల సచివాలయంలో అధికారులు సిబ్బంది లేక సచివాలయ పాలన వెలవెలబోతున్నదని గ్రామస్తులు గ్రామ సచివాలయంలో శనివారం సంబంధిత అధికారులు గానీ సిబ్బంది గానీ ఒక్కరు కూడా తమకు కేటాయించిన సీట్లలో కూర్చొని విధులు నిర్వహించకపోవడం పట్ల మండల స్థాయి అధికారుల పర్యవేక్షణ లోపం అని గ్రామస్తులు ఆరోపించారు. కూటమి ప్రభుత్వం గ్రామ వార్డు సచివాలయాల పరిధిలోని ప్రజలకు సచివాలయం ఉద్యోగులు సిబ్బంది అందుబాటులో ఉండాలని ప్రతిష్టాత్మకంగా ఇటీవల విడుదల చేసినటువంటి అభివ ృద్ధి సంక్షేమ కార్యక్రమాలతోపాటు నూతన రైస్ కార్డుల నమోదు ప్రక్రియను అర్హులైన ప్రతి లబ్ధిదారుల్లో లబ్ధి పొందేలా అందుబాటులో ఉండాలని ఆదేశించగా ఇక్కడ సచివాలయ సిబ్బంది మాత్రం సహచర ఉద్యోగులతో ఇతర కార్యాలయాల్లోకి వెళ్లి కాలక్షేపం కబుర్లు మాట్లాడుకోవడం అవసరమైతే సెలవులు పెట్టి వెళ్లడం కోటపాడు సచివాలయంలో ఒక ఆనవాయితీగా మారిందని గ్రామస్తులు తెలియజేశారు. కోటపాడు సచివాలయంలో ప్రజలకు అందుబాటులో ఉండాలని నిబంధనల మేరకు సమయాభావం పాటించాలని అధికారులు చెబుతున్న ఆదేశాలు తుంగలో తొక్కి ప్రవర్తిస్తున్నారన్న ఆరోపణలు అధికంగా వినిపిస్తున్నాయి ఎంపీడీవో ఈవోపీఆర్డి ఇతర మండల స్థాయి అధికారులు తరచూ సచివాలయాల తనిఖీలు పరిశీలనలు విధుల పట్ల బాధ్యతలు అప్పగించడం వంటి పరిపాలన పారదర్శకత చర్యలు చేపట్టాలని కోటపాడు గ్రామ ప్రజలు తెలియజేశారు.

# పూడికతీత పనులు పకడ్బందీగా చేపట్టాలి

## నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు



**కర్నూలు పల్లె వెలుగు..** నగరంలోని 52 వార్డుల్లో చేపట్టిన పూడికతీత పనులను పకడ్బందీగా నిర్వహించాలని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన పెద్దపడఖాన, దండెగేరి, తదితర ప్రాంతాల్లో పూడికతీత పనులను పరిశీలించారు. ఈ సందరరేగా కమిషనర్ మాట్లాడుతూ.. నగరంలో మెరుగైన పారిశుద్ధ్యాన్ని అందించేందుకు చర్యలు చేపట్టామని, అందులో భాగంగా రూ.1.06 కోట్లతో పూడికతీత పనులకు శ్రీకారం చుట్టామన్నారు. ప్రతి వార్డులో 15 మందికి పైగా ప్రత్యేక సిబ్బందితో ప్రధాన మురుగు కాలువల్లో వ్యర్థాల తొలగింపు పనులు చురుగ్గా జరుగుతున్నాయని వెల్లడించారు. అలాగే సుద్దవాగులో తొలి దశ పూడికతీత పనులు పూర్తి అయ్యాయని, కెసి కెనాల్‌లో సైతం పూడికతీత పనులకు శ్రీకారం చుట్టామన్నారు. నగర ప్రజలు నగరపాలకకు సహకరించాలని, వ్యర్థాలను మురుగు కాలువల్లో, నదుల్లో వేయొద్దని, వాటిని పారిశుద్ధ్య సిబ్బందికే అప్పగించాలని కమిషనర్ కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్ కురుబ పరమేష్, డిఈఈ గంగాధర్, ట్రైనీ ఏఈ మహేష్, శానిటేషన్ ఇంస్పెక్టర్ జిలాని, తదితరులు పాల్గొన్నారు.

# గోగి శెట్టి నరసింహారావు జన్మదిన వేడుకలు



**సిరివెళ్ల పల్లె వెలుగు** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, హైకోర్టు అడ్వకేట్ శ్రీ గోగిశెట్టి నరసింహారావు గారి పుట్టినరోజు పురస్కరించుకొని ఈరోజు నంద్యాల పట్టణంలోని శ్యామల హాస్పిటల్ ఎం.డి.డాక్టర్ సంజీవ గారి ఆధ్వర్యంలో నంద్యాలలోని ఎస్సార్బీసీ కాలనీ నందు ఉన్న పరివర్తన్ లైవ్ సెంటర్ నందు ఎయిడ్స్ బాధిత పిల్లలకి అన్నదాన కార్యక్రమం నిర్వహించి అలాగే నంద్యాల శ్యామా కాలువ దగ్గరున్న ఉష మనోవికాస కేంద్రంలో ఉన్న మానసిక వికలాంగులకు అన్నదాన కార్యక్రమము నిర్వహించి అలాగే నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రి నందు పేద రోగులకు పండ్లు మరియు బ్రెడ్లు అందించి దాంతోపాటు నంద్యాల విజయ బ్లడ్ బ్యాంక్ నందు తలసేమియా వ్యాధిగ్రస్తు పిల్లలకు, గర్భిణీలకు రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి రక్తదానం చేయడం జరిగింది అలాగే మెట్ల మార్గం ద్వారా తిరుమలకు వెళ్లే భక్తులకు అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించడం జరిగింది. ఈ సందరరేగా డాక్టర్ సంజీవ మాట్లాడుతూ ఈరోజు పుట్టినరోజు జరుపుకుంటున్న మా అన్న గోగిశెట్టి నరసింహారావు గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ నంద్యాలలో ఆయన పేరు మీద వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. అలాగే భవిష్యత్తులో ఆయన పేరు మీద ఇలాంటి ఎన్నో సేవ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియజేసారు. అలాగే గోగిశెట్టి నరసింహారావు గారు భవిష్యత్తులో ఇంకాఎన్నో అత్యుత్తమ పదవులను అధిరోహించాలని మనసూర్తిగా కోరుకుంటున్నానని తెలియజేసారు.

# గేట్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలి- చీఫ్ ఇంజనీర్



**పాములపాడు మే 9 పల్లె వెలుగు –:** మండలం పరిధిలోని భానుకచర్ల హెడ్ రెగ్యులేటర్ సముదాయంలో గల కెసిసి ఉపకాలువ పాత గేట్లను తొలగించి కొత్త గేట్లను నిర్మించాలని నిధులు మంజూరు కావడంతో జిల్లా అధికారులు నిర్మాణ పనులను పరిశీలించారు ఈ సందరరేగా చీఫ్ ఇంజనీర్ కబీర్ భాష మాట్లాడుతూ కేసిసి ఉపకాలువ గేట్లు దెబ్బతినడంతో పాత గేట్లను తొలగించి కొత్త గేట్ల నిర్మాణానికి ప్రభుత్వానికి నివేదికలు పంపగా ప్రభుత్వ స్పందించి గేట్ల నిర్మాణానికి నిధులు కేటాయించింది అని అన్నారు గేట్ల నిర్మాణ పనులు నాణ్యతగా నిర్మించాలని గుత్తేదారుల్ని కోరారు ఈ కార్యక్రమంలో ఈ నాగేంద్ర కుమార్ డి నగేష్ ఏఈలు దేవేందర్ విశ్వనాథ్ ఏజెన్సీ సిబ్బంది ఎస్ పి ఎం శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు

# ప్రొఫెసర్ నాయక్ ను తక్షణమే విధుల నుండి తొలగించాలి



**కర్నూలు పల్లె వెలుగు** .....రాయలసీమ విద్యాలయంలో పనిచేస్తున్నటువంటి ప్రొఫెసర్ రెక్టారు %చీ.ం.ఖ% నాయక్ ను తక్షణమే విధుల నుండి తొలగించాలని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి-కుల- ప్రజా-మహిళా సంఘాల ఐక్య వేదిక నాయకులు శేషఫణి, పట్నం రాజేశ్వరి, నక్కలమిట్ట శ్రీనివాసులు, ఖధీరుల్లా, సీమక ృష?, వెంపేంట రాంబాబు,భరత్ కుమార్ ఆచారి,నంది విజయలక్ష్మి , పెరుగు శివక ృష?, కరుణాకర్, నాగభూషణం లు డిమాండ్ చేస్తూ వైస్ ఛాన్సలర్ డాక్టరు వెంకట బసవరావు మరియు రిజిస్ట్రార్ విజయకుమార్ నాయుడు లకు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ రాయలసీమ విశ్వవిద్యాలయం విద్యాలయ కేంద్రంగా కాకుండా అక్రమార్కులకు అవినీతిపరులకు అసాంఘిక కార్యకలాపాలకు కేంద్రంగా మారడం బాధాకరం అని వారు తెలిపారు. రాయలసీమ ప్రాంతానికి తలమానికంగా నిలిచిన రాయలసీమ విశ్వవిద్యాలయం అభివ ృద్ధికి నోచుకోక పోవడం శోచనీయమని వారు అన్నారు. రాయలసీమ విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్ గా, ఇంఛార్జి వైస్ ఛాన్సలర్ గా పనిచేసి ప్రస్తుతం రెక్టారుగా పనిచేస్తున్న %చీ.ం.ఖ% నాయక్ అవినీతి అక్రమాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించకుండా, రోస్టర్ అమలు చేయకుండా ఇష్టం వచ్చినట్లు ఉద్యోగాల భర్తీ చేసుకుని తనకంటూ ఒక కోటరీ ఏర్పాటు చేసుకుని నియంతలా యూనివర్సిటీలో చలామణీ అవుతున్నాడని వారు తెలిపారు. ప్రశ్నించిన వారిపై దాడులు చేయిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తు తనకు తిరుగు లేకుండా చేసుకున్నాడని వారు అన్నారు. ప్రొఫెసర్ %చీ.ం.ఖ% నాయక్ పై %జ.దీ.జ×ణ% వారు మరియు విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ వారు విచారణ జరిపి అవినీతికి పాల్పడినది వాస్తవమని ఉన్నత విద్యా మండలి వారికి నివేదిక అందజేస్తూ చర్యలకు సిఫారసు చేశారు.ఉన్నత విద్యా మండలి వారు %చీ.ం.ఖ% నాయక్ అవినీతిపై ప్రభుత్వానికి నివేదిక ఇవ్వగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం %చీ.ం.ఖ% నాయక్ పై క్రిమినల్ చర్యలు చేపట్టాలని అడిషనల్ జాయింట్ డైరెక్టర్ ఆఫ్ పోలీసు వారికి ఎండార్స్మెంట్ పంపించడం జరిగింది అని వారు తెలిపారు.అయితే గత ప్రభుత్వ అండతో %చీ.ం.ఖ% నాయక్ అన్నీ తొక్కి పెట్టించు కున్నాడు కానీ యూనివర్సిటీ పాలకమండలి %చీ.ం.ఖ% నాయక్ కు రెండు ఇంక్రిమెంట్స్ కట్ చేసి అడ్మినిస్ట్రేషన్ పరంగా,ఆర్థికపరంగా ఏలాంటి అధికారి పదవులు లేకుండా ప్రొఫెసర్ గా (రెక్టారు) మాత్రమే అవకాశం ఇచ్చి శాఖాపరమైన చర్యలు తీసుకున్నట్లు తీర్మానం చేశారని వారు అన్నారు. %చీ.ం.ఖ% నాయక్ అవినీతి అంతా ఇంతా కాదు కొన్ని కోట్ల రూపాయలు అవినీతికి పాల్పడ్డారని, యూనివర్సిటీ భూములు సుమారు 150 ఎకరాలు కూడా గత ప్రభుత్వ రాజకీయ నాయకులకు అప్పనంగా కట్టబెట్టారని వారు తెలిపారు. %చీ.ం.ఖ% నాయక్ చేసిన అవినీతి అక్రమాల పై చర్యలు చేపట్టాలని లేని పక్షంలో యూనివర్సిటీ ముందు ప్రజా కుల సంఘాలు పోరాటం చేయాల్సి వస్తుందని వారు తెలుపుతూ రాయలసీమ విశ్వవిద్యాలయం ఉద్యోగులతో కలిసి ఉపకులపతి కి, రిజిస్ట్రార్ గారికి వినతిపత్రాన్ని అందజేయడం జరిగింది.

## దేశ రక్షణకు ప్రాణాలర్పించిన అమరవీరుడు మురళీ నాయక్ కు ఘనంగా నివాళులు అర్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు



**కర్నూలు పల్లె వెలుగు** ....దేశ రక్షణకు ప్రాణాలర్పించిన అమరవీరుడు మురళీ నాయక్ కు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడుఘనంగా నివాళులు అర్పించారు.. శుక్రవారం అనంతపురం జిల్లా పర్యటన అనంతరం సాయంత్రం 5.55 గంటలకు కర్నూలు ఎయిర్ పోర్ట్ చేరుకున్న ముఖ్యమంత్రి కర్నూలు ఎయిర్ పోర్ట్ లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో దేశ రక్షణ కోసం ప్రాణాలు అర్పించిన శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కల్లితాండ పంచాయతీకి చెందిన వీర జవాన్ మురళీ నాయక్ నివాళులు అర్పించే కార్యక్రమంలో పాల్గొన్నారు..వీర మరణం పొందిన మురళీ నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రార్థిస్తూ, వారి చిత్రపటం ముందు పుష్పగుచ్ఛాన్నీ ఉంచి, ఘనంగా నివాళులు అర్పించారు..ముఖ్యమంత్రి తో పాటు ఈ కార్యక్రమంలో కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, మాజీ రాజ్యసభ సభ్యులు టి.జి.వెంకటేష్, డీఐజీ కోయ ప్రవీణ్, నంద్యాల జిల్లా ఎస్పీ, కర్నూలు జిల్లా ఇంచార్జి ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా, జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ మంత్రి కేఈ ప్రభాకర్ తదితరులు కూడా వీర సైనికుడు మురళీ నాయక్ కు నివాళులు అర్పించారు. అనంతరం కర్నూలు ఎయిర్ పోర్టు నుండి ముఖ్యమంత్రి బయలుదేరి వెళ్ళారు...



# సమస్యలు ఫుల్ -పరిష్కారం నీల్





## వాడి వేడిగా మండల సర్వసభ్య సమావేశం

**పాములపాడు మే 9 పల్లె వెలుగు** -పాములపాడు లోని, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ- టీ.సరోజినీ వర్జినియా అధ్యక్షతన ఎంపీడీవో-ఎం.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో వాడివేడిగా సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఆర్డబ్ల్యూఎస్ డిఈ- శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మండలంలో లెట్రిన్ బాత్రూంలో లేని వాళ్ళు దరఖాస్తు చేసుకొని కట్టుకోవాలని అన్నారు. మండలంలో ఉన్న 5 పాత ఆర్వో ప్లాంట్లు పునరుద్ధరిస్తున్నామని, పాములపాడు కి కొత్తగా ఒక ఆర్ ఓ ప్లాంట్ మంజూరు అయిందని అన్నారు. ఎంపీపీ-1 బండ్లమూరి. వెంకటేశ్వర్లు ఆర్డబ్ల్యూఎస్ డిఇ తో మాట్లాడుతూ మా భానుముక్కల గ్రామానికి వచ్చే నీళ్లు పచ్చగా వస్తున్నాయని, మంచినీళ్లు పంపిణీ చేయమని కోరారు. అదేవిధంగా మండల కో ఆప్షన్ మెంబర్ సయ్యద్.ముర్తుజావలి మాట్లాడుతూ ఎస్సీ కాలనీకి ఒక నీళ్ల ట్యాంకు, బీసీ, ఇతర కాలనీలకు కలిపి ఒక నీళ్ల ట్యాంకు ఉన్నదని, కే.జీ.రోడ్డు ఇవతల ఉన్న చెలిమిళ్ళ రస్తాలోని మైనార్టీ కాలనీకి, మరియు ఏఎన్ఆర్ కాలనీకి కలిపి ఒక నీళ్ల ట్యాంకును మంజూరు చేయాలనికోరడంజరిగింది. తహాస ి ల్దార్ జి.సుభద్రమ్మ మాట్లాడుతూ ఈనెల చివరి వరకు కొత్త రేషన్ కార్డుల కొరకు దరఖాస్తు చేసుకోవాలని, పాత వాటిలో మార్పులు చేర్పులకు కూడా అవకాశం ఉందని అన్నారు. అగ్రికల్చర్ ఏ ఈ ఓ- మద్దిలేటి మాట్లాడుతూ పాములపాడు మండలానికి సంబంధించి 11 వందల కౌలు రైతులు ఉన్నట్లు గుర్తించామన్నారు. రైతులకు ట్రాక్టర్ సామాన్లు అనగా గొర్రు. రోటమీటర్, తదితర పరికరాలు సబ్సిడీ కిందికి ప్రభుత్వం అందిస్తుందని రైతులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎవరో పంపించారు. వెటర్నరీ అధికారి మాట్లాడుతూ మండలంలో మూడు పశు వైద్యశాలలు ఉన్నాయని అన్నారు. ఇప్పటివరకు 13 పశువైద్య శిబిరాలు నిర్వహించామని, ప్రతి ఇంట్లో 10 పశువులకు బీమా చేసుకోవచ్చుని, ఒక్కో పశువుకు 150 రూపాయల ప్రకారం ఇన్సూరెన్స్ కట్టుకుంటే 30 వేల దాకా నష్టపరిహారం అందుతుందన్నారు. సెరికల్చర్ అధికారి ప్రసాద్ మాట్లాడుతూ మల్బరి సాగు చేసుకునే రైతులకు ఒక ఎకరాకు 22వేల ప్రకారము ప్రభుత్వం ఆర్థిక సహకారం అందిస్తుందన్నారు. వెలుగు ఏపిఎం- ఏ.ఉమామహేశ్వరి మాట్లాడుతూ మండలంలో 1075 పొదుపు గ్రూపులు ఉన్నాయని, 32 గ్రామ సంఘాలు ఉన్నాయన్నారు. పొదుపు మహిళలకు వ్యాపారాలకు లోన్లు ఇప్పిస్తామన్నారు. ఎంజిఎన్ఆర్ఇజిఎస్ ఏపీవో- అలివేలు మంగమ్మ ఉపాధి హామీ పథకంలో మొక్కలు నాటుకోవడానికి పంపిణీ చేస్తున్నామని అన్నారు. ఎంఈఓ- బాలాజీ నాయక్ మాట్లాడుతూ రుద్రవరం గ్రామంలో నేషనల్ హైవే లో ఎలిమెంటరీ స్కూల్ పోయిందని, పాఠశాల బిల్డింగ్ కట్టడానికి గ్రామంలోని దాతలు ముందుకు వచ్చి స్థలాన్ని కేటాయించాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ సూపర్వైజర్ అన్నమ్మ మాట్లాడుతూ గరపేతులు ప్రభుత్వ వైద్యశాలలో డెలివరీ చేసుకుంటే 6వేల రూపాయలు ప్రభుత్వం ఆర్థిక సహాయం ఇస్తుందన్నారు. విద్యుత్ శాఖ ఏఈ-రఫీ సూర్య ఘర్ యోజన గురించి మాట్లాడడం జరిగింది. ఏఈ తో ఇస్కాల గ్రామ సర్పంచ్ మౌలాలి మాట్లాడుతూ అదనపు ట్రాన్స్ఫార్మర్లు, స్తంభాలు మంజూరు చేయాలని, ఇది లేని కారణంగా గ్రామపంచాయతీ బోర్లు కాలిపోతున్నాయని అన్నారు. మరియు పాములపాడులోని, ఎస్సీ కాలనీకి విద్యుత్ స్తంభాలు వేసి, కనెక్షన్ ఇవ్వాలని కోరారు. హౌసింగ్ డిపార్ట్మెంట్ అధికారి మాట్లాడుతూ బిల్డింగ్ కొరకు ఎస్సీ, ఎస్టీ, బీసీ లకు రిజర్వేషన్ల ప్రకారం అదనంగా ప్రభుత్వం ఆర్థిక సహకారం ఇస్తుందన్నారు. ఐసిడిఎస్ అడిషనల్ సిడిపివో- మంగవల్లి మాట్లాడుతూ మండలంలో 51 అంగన్వాడి కేంద్రాలు ఉన్నాయన్నారు. కిశోర వికాసం కార్యక్రమం ద్వారా బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన సదస్సులు ప్రతి చోట నిర్వహిస్తున్నామన్నారు. మండలంలో సాక్ష్యం అంగన్వాడీల కింద జూటూరు, మిట్టకందాల వంటి ఆర్ కేంద్రాలకు ప్రక ృతి వ్యవసాయం ద్వారా కూరగాయలు పండించడానికి పదివేల రూపాయలు ఆర్థిక సహకారం అందించడం జరిగిందన్నారు. హార్టికల్చర్ అధికారి చందన ప్రభుత్వ పథకాల గురించి రైతులకు అవగాహన కల్పించారు. పి ఆర్ జెఈ- బి.వీ.ఎన్.రాఘవేంద్రప్రసాద్ అభివ ృద్ధి కార్యక్రమాల గురించి తెలియజేశారు. ఇరిగేషన్ డిపార్ట్మెంట్ నుండి కే.సి.కెనాల్ ఏఈ నీటిపారుదల గురించి అవగాహన కల్పించడం జరిగింది. అదేవిధంగా రోడ్డు భవనాల శాఖ, ప్రభుత్వ శాఖల అభివ ృద్ధి నివేదికల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వేంపెంట గ్రామ సర్పంచ్ వై.మాణిక్యమ్మ, పాములపాడు గ్రామ సర్పంచ్ మేకల.భాగ్యమ్మ, పాములపాడు పంచాయతి కార్యదర్శి పి.నాగ శేషులు, తుమ్మలూరు గ్రామ సర్పంచ్ ప్రసాదరావు, మిట్టకందాల గ్రామ సర్పంచ్ చింతల. నారాయణ, చెలిమిళ్ళ పంచాయతీ కార్యదర్శి క ృష?ప్రియ, ఎంపీడీవో కార్యాలయ ఎస్ఓ- గాయత్రి, సీనియర్ అకౌంటెంట్ సి. రామసుబ్బయ్య, స్వఛభారత్ ఎంసిఓ- చెంచయ్య, ఎంపీటీసీ- కలబండి.రమాదేవి, ఎంపీటీసీలు, గ్రామ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్యశాల నిర్మాణ పనులను పరిశీలించిన ఆరోగ్య శాఖప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి కృష్ణబాబు



**ఏలూరు , చీఫ్ బ్యూరో మే 9: పల్లె వెలుగు** ఏలూరులోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో నిర్మిస్తున్న ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణం పనులను పరిశీలించేందుకు శుక్రవారం ఏలూరు విచ్చేసిన వైద్య ఆరోగ్యశాఖ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటి క ృష? బాబుకి జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి పూలమొక్కలను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం వైద్య కళాశాలకు సంబంధించి అదనంగా హాస్టల్ భవనాల నిర్మాణానికి సంబంధించి పలు అంశాలపై వారి సమీక్షించారు. అందుకు సంబంధించిన మ్యాప్ ద్వారా సంబంధిత వివరాలను కలెక్టర్ కె.వెట్రిసెల్వి వైద్య ఆరోగ్యశాఖ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి క ృష?బాబుకు వివరించారు.

## ట్రాఫిక్ నియంత్రణకు వీధి వ్యాపారస్తులు సహకరించాలి
## నగరపాలక సంస్థ కమిషనర్ యస్.రవీంద్ర బాబు



**కర్నూలు పల్లె వెలుగు** నగరంలో ట్రాఫిక్ నియంత్రణకు వీధి వ్యాపారులందరూ సహకరించాలని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు కోరారు. శుక్రవారం నగరపాలక కార్యాలయంలో టౌన్ వెండింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా కమిషనర్ మాట్లాడుతూ.. వీధి వ్యాపారస్తులకు ఐడి కార్డులు, వెండింగ్ సర్టిఫికెట్లు అందజేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. వెంకటరమణ కాలనీ, సి.క్యాంపు, బిర్లా కాంపౌండ్ ప్రాంతాల్లో సుమారు 100 మంది వ్యాపారం చేసుకునే విధంగా స్మార్ట్ స్ట్రీట్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, వెండింగ్ కమిటీ ఈ ప్రదేశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, తదుపరి సమావేశంలో నిర?యం తీసుకుంటామని తెలిపారు. ఈ నెల 12 నుండి వీధి వ్యాపారస్తుల రీసర్వే ప్రారంభం అవుతుందని, వీధి వ్యాపారస్తుల వద్దకు సచివాలయ సిబ్బంది వచ్చినప్పుడు వాస్తవ సమాచారం ఇచ్చి సహకరించాలని కోరారు. ఇప్పటికే నమోదైన వారు ఏవైన మార్పులు చేర్పులు ఉంటే చేసుకోవచ్చని సూచించారు. కార్యక్రమంలో వెండింగ్ కమిటీ సభ్యులు కార్పొరేటర్ పరమేష్, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, సిటి మిషన్ మేనేజర్ భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే ఐరా లక్ష్యం..!!

**ఐరా రాష్ట్ర కమిటీ సభ్యులు ఎంపిక..!!**
**ప్రతి జర్నలిస్టు స్వేఛగా వార్తలు రాయడం హక్కు..!!**
**ఐరా జాతీయ ప్రధాన కార్యదర్శి యలనాటి జాషువా..!!**



**నంద్యాల ప్రతినిధి. మే 09 . పల్లె వెలుగు** ):రాష్ట్రంలో ఫోర్త్ ఎస్టేట్ గా భావించే ప్రతి జర్నలిస్టు సభ్యుల సమస్యలను పరిష్కరించడమే ఇండియన్ రిపోర్టర్స్ అసోసియేషన్ (ఐరా) లక్ష్యమని నూతనంగా ఎంపికైన ఐరా రాష్ట్ర అధ్యక్షులు సీనియర్ జర్నలిస్టు జయప్రకాష్ నారాయణ(జేపీ) అన్నారు. నంద్యాల ఐరా కార్యాలయంలో ఐరా జాతీయ ప్రధాన కార్యదర్శి జహంగీర్ ఆదేశాల మేరకు జాతీయ కార్యదర్శి యలనాటి జాషువా ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ సభ్యుల ఎంపిక కార్యక్రమం నిర్వహించారు.. ఇండియన్ రిపోర్టర్ అసోసియేషన్ మొదటి సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రనికి ప్రతినిధులుగా ఎన్నికైన పి.జయప్రకాష్ నారాయణ,యం.శరత్ బాబు,విజయ్ బాబులతో సమావేశమై కమిటీ కార్యచరణ విషయంపై మాట్లాడుతూ ఇండియన్ రిపోర్టర్స్ అసోసియేషన్ జాతీయ కమిటీ తమకు రాష్ట్ర బాధ్యతలు అప్పగించడంతో జాతీయ అధ్యక్షులు మరియు జాతీయ ప్రధాన కార్యదర్శి మహ్మద్ జహంగీర్ కు మరియు జాతీయ కమిటీ సభ్యులకు మరియు ఆంధ్రప్రదేశ్ ఇంచార్జి జాతీయ కార్యదర్శి యలనాటి జాషువా బాబుకు ప్రత్యేక క ృతజ్ఞతలు తెలియజేసారు..

ఈ సందరరేగా వారు మాట్లాడుతూ ఇండియన్ రిపోర్టర్ అసోషియేషన్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల సంక్షేమానికి నిష్పక్షపాతంగా క ృషి చేస్తామని జర్నలిస్టుల న్యాయమైన కోరికలను హక్కులను సాధించేవరకు పోరాడుతామని రాష్ట్రంలో జర్నలిస్టుల సంక్షేమానికి ప్రత్యేక నిధిని ఏర్పాటు దశగా పోరాటం చేస్తామని, వర్కింగ్ జర్నలిస్టుల సొంత ఇంటి కల నెరవేర్చేందుకు అలాగే పాత్రికేయ పిల్లలకు ఉచిత విద్య,వైద్యం, ఉచిత ప్రమాద బీమా సౌకర్యాలను కల్పించాలని అలాగే వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడేషన్ సౌకర్యాన్ని సకాలంలో అందించే విధంగా క ృషి చేస్తామని, 50 సంవత్సరాలు దాటిన పాత్రికేయులకు పెన్షన్ సౌకర్యాలను రాష్ట్ర ప్రభుత్వం కల్పించే విధంగా పోరాడుతామని, ప్రతి జిల్లాలో మండలాల్లో ప్రెస్ క్లబ్ ఏర్పాటు దశగా తమ వంతు క ృషి చేస్తామని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఐరా అధ్యక్షులు పి.జయప్రకాష్ నారాయణ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం.శరత్ బాబు,రాష్ట్ర ఉపాధ్యక్షులు విజయ్ బాబు తెలుపుతూ సమావేశంలో తీర్మానం చేస్తూ ప్రతి జిల్లాలో ఇండియన్ రిపోర్టర్స్ అసోసియేషన్ కమిటీలు వేసి జర్నలిస్టుల సంక్షేమానికి క ృషి చేస్తామని వారు తెలిపారు.. నంద్యాల జిల్లాకు అధ్యక్షులుగా సిఎం శ్రీనివాసులు (లెజెండ్ శ్రీను),మరియు ప్రధాన కార్యదర్శిగా పి.వి.రంగా రావును ఎన్నుకున్నందుకు ఇండియన్ రిపోర్టర్స్ అసోసియేషన్ జాతీయ కమిటీకి మరియు జాతీయ అధ్యక్షులు మరియు ప్రధాన కార్యదర్శి మహ్మద్ జహంగీర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# పకడ్బందీగా భద్రతాచర్యలు







(శ్రీశైలం మే 9 పల్లె వెలుగు )దేవస్థానం పరిధిలో భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టంగా అమలు చేయాలని కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు భద్రతా విభాగాన్ని ఆదేశించారు. ఈ సందరరేగా కార్యనిర్వహణాధికారివారు మాట్లాడుతూ అన్నిచోట్ల కూడా భద్రతా తనిఖీలు పకడ్బందీగా ఉండాలని ఆదేశించారు. భద్రతా చర్యలలో పోలీస్ శాఖవారి పూర్తి సహాయ సహకారాలు పొందాలని భద్రతా విభాగపు పర్యవేక్షకులకు సూచించారు. ముఖ్యంగా దేవస్థానం టోల్ గేట్ వద్ద క్షుణ?ంగా తనిఖీలు చేపట్టాలన్నారు. అదేవిధంగా క్యూకాంప్లెక్సు, క్యూలైన్ల ప్రవేశద్వారం, ప్రధానాలయం, క్షేత్రపరిధిలోని జనసమ్మర్ధ ప్రదేశాలు, సాక్షిగణపతి, హఠకేశ్వరం, పాలధార పంచధార, శిఖరేశ్వరం మొదలైనచోట్ల కూడా భద్రత కట్టుదిట్టంగా ఉండాలన్నారు. భద్రతా సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. కంట్రోల్ రూము సిబ్బందికూడా జాగరూకతతో అన్ని ప్రాంతాలను పరిశీలిస్తూ, ఆయా ప్రదేశాలలో విధులు నిర్వహిస్తున్న భద్రతా సిబ్బందికి తగు సూచనలు ఇస్తుండాలన్నారు. క్షేత్రపరిధిలోని ఆయా ప్రదేశాలన్నీ ప్రస్ఫుటంగా కనపడేవిధంగా సీసీ కెమెరాల నిఘాను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలని కూడా కార్యనిర్వహణాధికారివారు ఆదేశించారు. కాగా భద్రతా చర్యలలో భాగంగా (09.05,2025) ఉదయం నుంచే దేవస్థానం టోల్ గేట్ వద్ద భద్రతా చర్యలు మరింత పకడ్బందీగా చేపట్టబడ్డాయి. శ్రీశైలక్షేత్రానికి వచ్చే ప్రతీ వాహనాన్ని కూడా భద్రతా సిబ్బంది క్షుణ?ంగా తనిఖీ చేయడం జరుగుతోంది. ఇటీవల దేవస్థాన భద్రతా సిబ్బందికి అయిదురోజులపాటు శిక్షణా కార్యక్రమాలు కూడా నిర్వహించబడ్డాయి. భద్రతా విషయమై సిబ్బందికి మరింత అవగాహన కలిగించేందుకు శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటు చేయవలసినదిగా జిల్లా పోలీస్ శాఖ వారిని దేవస్థానం కోరడం జరిగింది. తదమగుణంగా జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ శ్రీ అధిరాజ్ సింగ్ రాణా మరియు ఆత్మకూరు. డీఎస్పీ శ్రీ ఆర్.రామాంజీనాయక్ ఆదేశాల మేరకు పోలీస్ శాఖవారు ఈ శిక్షణా కార్యక్రమంలో సిబ్బందికి అవగాహనను కల్పించారు. దేవస్థానంలో విధులు నిర్వహించే మొత్తం భద్రతా సిబ్బందిని రెండు బ ృందాలుగా విభజించి ఈ శిక్షణను ఇవ్వడం జరిగింది. శిక్షణా కార్యక్రమములో క్యూలైన్ల నిర్వహణ, ఉత్సవాల సమయాలలో రోప్ పార్టీ విధులు, పెట్రోలింగ్ చేసే విధానం, వైద్యపరంగా అత్యవసర పరిస్థితులలో ( మెడికల్ ఎమర్జెన్సీ సమయాలలో చేయాల్సిన ప్రథమచికిత్స, సీసీ కెమెరాల సర్వేలెన్స్, అగ్నిమాపక పరికరాల వినియోగం, ఇన్సిడెంట్ రిపోర్టింగ్ తదితర

## కారుణ్య నియామక పత్రాలు అందజేత



కర్నూలు పల్లె వెలుగు.. కర్నూలు నగరపాలక సంస్థ నందు పారిశుద్ధ్య కార్మికురాలుగా పనిచేస్తూ డిసెంబర్ 21, 2023న అనారోగ్యంతో మరణించిన పి.మాదక్క కుమారుడికి కారుణ్య నియామకం కింద ఉద్యోగ అవకాశాన్ని కల్పిస్తూ కమిషనర్ యస్.రవీంద్ర బాబు ఉత్తర్వులు జారీ చేశారు. శుక్రవారం నగరపాలక కార్యాలయంలో కమిషనర్ మాదక్క కుమారుడు పంభ శేఖర్‌కు ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, సూపరింటెండెంట్ స్వర?లత, తదితరులు పాల్గొన్నారు.

## త్రుటిలో తప్పిన బస్సు ప్రమాదం ఊపిరి పీల్చుకున్న ప్రయాణికులు..



పల్లె వెలుగు గడివేముల ( రాజేష్ బాబు రిపోర్టర్) నంద్యాల జిల్లా గడివేముల మండలం శుక్రవారం ఉదయం 9:30 సమయంలో తుడిచర్ల నుంచి తిరుగు ప్రయాణంలో పెసర వాయి గ్రామానికి చేరుకోగానే ఆర్టిసి బస్సు ముందు ఉన్న చక్రము పట్టాలు అదుపుత ్పడంలో ఊడిపోవడంతో బస్టాండ్ సమీపంలోని ఘోర రోడ్డు ప్రమాదం తప్పిందని ప్రయాణికులు ఒక్కసారిగా భయాందోళనలకు గురి కావడం జరిగినది , ఈ ప్రమాదము గ్రామ బస్టాండ్లో కాకుండా ఊరు బయట ప్రయాణంలో జరిగి ఉంటే బస్సులో సుమారు దాదాపు 60 మంది పైన ప్రయాణికులు తో ప్రయాణిస్తూ నంద్యాలకు వెళుతున్న సమయం లో జరిగే ఉంటే ఘోర రోడ్డు ప్రమాదం జరిగి ఉండేదని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేశారు డ్రైవర్ అప్రమత్తంతో పెసరవాయి గ్రామంలోని ప్రమాదాన్ని గుర్తించి చాకచక్యంగా బస్సును కంట్రోల్ చేయడం జరిగింది . అనంతరము నంద్యాల ఆర్టీసీ డిపో వారికి సమాచారం ఇవ్వగా హుటాహుటిన గ్రామానికి చేరుకుని ప్రయాణికులకు సురక్షితంగా నంద్యాలకు సురక్షితంగా ప్రయాణికులను తరలించడం జరిగినది ఇందులో ఎలాంటిది ప్రమాదము ఎవరికి ప్రాణ హాని జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

## మాతృదినోత్సవ శుభాకాంక్షలు.



అలేరు పల్లె వెలుగు ప్రతినిధి మే: 9 తన గరరే నుండి భూమి మీదకి తీస్కుకొచ్చి లోకాన్ని పరిచయం చేస్తుంది అమ్మ..! కనులు తెరిచిన క్షణం నుంచి చివరి దుప్పటి కప్పుకొనే వరకు బంధం కోసం కుటుంబం కోసం అందరికి ఆత్మీయత పంచి, అహర్నిశలు కష్టించి, తన ఇంటిని నందనవనం చేస్తుంది అమ్మ..! నీడలా వెన్నంటే ఉంటూ జ్ఞానాన్ని అందించే సరస్వతీ దేవిలా పెంచుతుంది అమ్మ..! గురువులా లోకం పోకడలు, నవసమా నిర్మా ణానికి అవసరమైన అన్ని అర్హతలు కలిగి ఉన్న ఒక బాధ్యత గల పౌరురాలుగా, పౌరుడిగా పెంచుతుంది అమ్మ..! తొలి అడుగు తానై నడిపిస్తు మంత్రిగా, మార్గదర్శిగా లోపాల్ని సరిదిద్దుతూ మన జీవితానికి పునాదులు ఏర్పరుస్తు పెంచుతుంది అమ్మ..!

పచ్చని చెట్ల మద్య గంతులు వేసే జింకపిల్లలా పెంచుతుంది అమ్మ..! తరతరాల చరిత్రకు సాక్ష్యం అమ్మ, అమ్మ లేకపోతే జననం లేదు. అమ్మ లేకపోతే గమనం లేదు. అమ్మ లేకపోతే స ృష్టిలో జీవం లేదు. అమ్మ లేకపోతే అసలు స ృష్టే లేదు".. కంటిపాపలా కాపాడే అమ్మకి మాత ృ దినోత్సవ శుభాకాంక్షలతో శ్రీమతి మంజుల పత్తిపాటి (కవయిత్రి). మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్. యాదాద్రి భువనగిరి జిల్లా, తెలంగాణ రాష్ట్రం. చరవాణి 9347042218.

## సిమెంట్ రోడ్లు ను ప్రారంభించిన తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు





సిద్ధవటం పల్లె వెలుగు మే 09 : రాజంపేట నియోజకవర్గ పరిధిలోని సిద్ధవటం మండలం పెద్దపల్లి గ్రామ పంచాయతీలోని భాకరాపేట లో నూతనంగా ఏర్పాటు చేస్తున్న సిమెంట్ రోడ్లకు శుక్రవారం తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంటు అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు భూమి పూజ చేసి ప్రారంభించారు. చమర్తి రాక సందరరేగా గ్రామస్తులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున బాణాసంచా పేలుస్తూ ఘన స్వాగతం పలికారు. అనంతరం జగన్మోహన్ రాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో రాష్ట్రం తోపాటు రాజంపేట నియోజకవర్గం అభివ ృద్ధి వైపు దూసుకెళ్తుందన్నారు. గ్రామ పంచాయతీలో ఉన్న ప్రతి పల్లె అభివ ృద్ధి చెందాలన్న లక్ష్యంతో సిమెంట్ రోడ్లను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రాజంపేట నియోజకవర్గంలో గత వైసిపి ప్రభుత్వ హయాంలో ఏ ఒక్క పల్లె కూడా అభివ ృద్ధి చెందలేదని, ఒక తట్టడు మట్టి కూడా వేసిన పాపాన పోలేదని ఆయన వైసీపీ పై ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రమంతా అభివ ృద్ధి బాటలో నడుస్తుందని, కూటమి అంటే అభివ ృద్ధి అని అభివ ృద్ధి అంటే కూటమి అని ప్రజలు నమ్ముతున్నారని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు శనివారపు మోహన్ రెడ్డి, సిద్ధవటం ఎస్ఐ మహమ్మద్ రఫీ, మండల క్లస్టర్ ఇంచార్జ్ దశరథ రామానాయుడు, రాష్ట్ర బీసీ సెల్ కార్యవర్గ కార్యదర్శి కాడే శ్రీనివాసులు నాయుడు, గ్రామ సర్పంచ్ ప్రతినిధి, తుర్రా ప్రతాప్ నాయుడు, ఉప సర్పంచ్ ప్రతినిధి, నాగం నరసింహారెడ్డి, మాజీ జెడ్పిటిసి చలమయ్య యాదవ్, మాజీ సర్పంచ్ శ్రీనివాసరాజు, నియోజకవర్గ మైనారిటీ నాయకులు డాక్టర్ వీరభద్రుడు, సాదక్ భాష, మాజీ మండల కన్వీనర్ మామిడి సుబ్బారెడ్డి, నిత్యపూజ స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ జంగిటి రాజేంద్రప్రసాద్ యాదవ్, మండల సీనియర్ నాయకులు పుత్త బాబు, మండల బీసీ నాయకులు గాలి సుబ్బయ్య యాదవ్, నియోజకవర్గ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి క ృష?యాదవ్, సుబ్బరాయుడు యాదవ్, బొద్దే వెంకటరమణ నాయుడు, రాసాల కదిరయ్య, వీరనాల రామచంద్ర, మహేశ్వర్ రెడ్డి, వెంకట్రామయ్య, గిరియం నరసింహులు, శివరామక ృష?, పుత్త విజయ్, హరి, మురళి, భాస్కర్ నాయుడు, కూటమి నాయకులు, కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య యంత్రసామాగ్రి వినియోగం



(శ్రీశైలం మే 9 పల్లె వెలుగు )స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు నిన్నటి రోజున (08.05.2025) పారిశుద్ధ్య విభాగంలో వినియోగించేందుకు ఒక ఆటోను మరియు పారిశుద్ధ్య యంత్రసామాగ్రిని విరాళంగా అందజేశారు. వీటి విలువ రూ. 6,06,500/- లని స్థానిక బ్యాంకు అధికారులు తెలియజేశారు. క్షేత్రపరిధిలో ఫాగింగు చేసేందుకుగాను రూ. 3.10 లక్షలు విలువ గల ఆపి ఎక్స్ట్రా క్లాసిక్ ఆటోను, క్యూకంపార్టుమెంట్ నందు భక్తులు వేచి వుండే గదులను శుభ్రపరిచేందుకు రూ.1 లక్ష విలువగల స్క్రబ్బింగ్ అండ్ డ్రైయింగ్ మిషన్ను, చెత్తాచెదారాలను, వ్యర్థ పదార్థాలను తొలగించేందుకు రూ. 1.65 విలువగల లిట్టర్ పిక్కర్ మిషన్ను, మరియు పార్కింగ్ ప్రదేశాలు మొదలైన చోట్ల వ్యర్థ పదార్థాలను తొలగించేందుకు రూ.31,500 విలువగల వ్యాక్యూమ్ క్లీనర్లను వీరు అందజేయడం జరిగింది. కాగా ఈ రోజు నుంచి ఈ సామాగ్రి వినియోగాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందరరేగా ఆలయ ప్రాంగణములో పిక్కర్ మిషన్ మరియు వ్యాక్యూమ్ మిషన్ పనితీరును కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ పరిశీలనలో ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరు పి. మురళీ బాలక ృష?, పారిశుద్ధ్య విభాగపు సహాయ కార్యనిర్వహణాధికారి బి. మల్లికార్జునరెడ్డి, పారిశుద్ధ్యపు విభాగపు పర్యవేక్షకులు డి. రాధాక ృష?, సంబంధిత గుమాస్తా ఎమ్. కార్తీక్, తదితర సిబ్బంది పాల్గొన్నారు.



## కిశోర బాలికలకు ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం

సిద్ధవటం పల్లె వెలుగు మే 9 కిశోర బాలికల వికాస కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని మాచుపల్లి, శాంతినగర్ గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో కిషోర వికాస కార్యక్రమాన్ని నిర్వహించారు.గ్రామ సచివాలయ పోలీసు సాయి దివిజ యుక్త వయసు గల బాలికలకు కౌమార దశలో వారు తీసుకోవలసిన జాగ్రత్తలు,ఆరోగ్య సలహాలను వీడియో ద్వారా శుక్రవారం వివరించారు.పునరుత్పత్తి బాల్యవివాహాల వలన సంభవించే నష్టాలు బాల్య వివాహాలు చేసుకుంటే ప్రభుత్వం విధించే శిక్షలు గురించి విషదీకరించారు.ఆడపిల్లలను 18 సంవత్సరాల వరకు చదివించాలని అనంతరమే వివాహం జరిపించాలని తల్లిదండ్రులకు సూచించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త వసుంధర దేవి కిశోర బాలికలు మహిళలు పాల్గొన్నారు.

## దుమ్ము ధూళితో ప్రజల అవస్థలు



మహానంది, మే 09 పల్లె వెలుగు :- మహానంది మండలం గాజులపల్లె గ్రామ పరిధిలోని మెట్ట యందు దుమ్ము ధూళితో ప్రజలు,ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు.గాజులపల్లె - నంద్యాల జాతీయ రహదారిలోని మెట్టయందు గుంతల రోడ్డుకు మరమ్మత్తుల కోసం చిప్స్ తో కలిగిన డస్టును రోడ్డు మీద చదును చేశారు.దీంతో రాకపోకలు సాగించే వాహనాల వెంబడి లేచిన దుమ్ము ధూళి షాపుల్లో,ప్రజల మీద పడి అవస్థలు పడుతున్నామన్నారు.అధికారులు స్పందించి, సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ కార్యక్రమం



చిత్తూరు జిల్లా బ్యూరో, ( పల్లె వెలుగు) మే 9 : కుప్పం నియోజక వర్గం, శిగ లపల్లి గ్రామంలో ప్రక ృతి వ్యవసాయంపై 49 మంది మహిళలకు కుప్పం వ్యవసాయ అధికారి అమ ృతవల్లి ఆధ్వర్యంలో గురువారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. క ృష?మూర్తి వ్యవసాయ పొలంలో వ్యవసాయ అధికారులు ప్రక ృతి వ్యవసాయం గురించి అవగాహన కల్పించారు. బీజామ ృతం, ద్రవ జీవామ ృతం, ఘనజీవామ ృతం విత్తన గుళికలు చేయడం కషాయాలు తయారు చేసి చూపించడం వంటి శిక్షణ కార్యక్రమాలపై వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించారు. అనంతరం ప్రక ృతి వ్యవసాయం చేసే క ృష?మూర్తిని కుప్పం వ్యవసాయ అధికారులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రక ృతి వ్యవసాయ దారుడు క ృష?మూర్తి, కుప్పం రైతులు పాల్గొన్నారు.

## పల్లకిలో విహరించిన మహానందీశ్వరుని దంపతులు

మహానంది మే 09 పల్లె వెలుగు):- మహానంది క్షేత్రంలో వెలసిన శ్రీ కామేశ్వరి సహిత మహానందీశ్వర స్వామివారికి శుక్రవారం సందరరేగా వైభవంగా పల్లకి సేవ నిర్వహించారు.ముందుగా స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకిలో కొలువుదీర్చి,ఆలయ వేద పండితులు,అర్చకులు శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు.పూజలు అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తిశ్రద్ధలతో మేళతాళాల నడుమ పల్లకి సేవ నిర్వహించారు.ఈ పల్లకి ఉత్సవ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు, సిబ్బంది, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## నేడు కుప్పంలో విద్యుత్తు అంతరాయం



చిత్తూరు జిల్లా బ్యూరో, ( పల్లె వెలుగు మే 9 : కుప్పం పట్టణ పరిధిలో శనివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2:30 గంటల వరకు విద్యుత్ అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని విద్యుత్ రెస్కో డి ఈ ప్రభాకర్ ఓ ప్రకటనలో తెలిపారు. కుప్పం మండలం, గుడిపల్లి మండలాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తామన్నారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

## కాశ్మీర్ ఉగ్రవాదుల దాడికి నిరసనగా,ప్రాణం కోల్పోయిన వీర జవాన్ లందరికి సంఘీభావంగా క్యాండిల్ ర్యాలీ నిర్వహించిన మంత్రి సవిత





పెనుకొండ చీఫ్ బ్యూరో మే 9 పల్లె వెలుగు పాకిస్థాన్ సైన్యం జరిపిన కాల్పుల్లో వీరమరణం పొందిన వీర జవాన్ లు మరణం పొందగా సంఘీభావంగా పెనుకొండ లోని ఎన్టీఆర్ సర్కిల్ నుండి అంబేద్కర్ సర్కిల్ మీదుగా దర్గా సర్కిల్ తెలుగు తల్లి సర్కిల్ వరకు క్యాండిల్ ర్యాలీ నిర్వహించిన రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రిసవిత ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ పెనుకొండ నియోజకవర్గం గోరంట్ల మండలం కల్లితాండ గ్రామానికి చెందిన మురళి నాయక్ వీర మరణం పొందడం బాధాకరమని వారి ఆత్మకు శాంతి కలగాలని మంత్రి సవిత తెలిపారు .ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

# పేదల ఇళ్ల పథకంలో ప్రారంభించిన ఇళ్లను జూన్ నెలాఖరులోగా పూర్తిచేయాలి




**ప్రణాళిక బద్ధంగా నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు నిబద్ధతతో పనిచేయాలి**

**ఉద్దేశించిన లక్ష్యాన్ని సకాలంలో పూర్తి చేయకపోతే చర్యలు తీసుకునేందుకు వెనుకాడేది లేదు**

**ఇంటి స్థలం ఇంకా స్వాధీనం కానివారికి కొత్త నిబంధనల ప్రకారం 3 సెంట్లు మంజూరు చేస్తాం**

**రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారథి**

ఏలూరు/నూజివీడు చీఫ్ బ్యూరో , మే, 9 : పల్లె వెలుగు నూజివీడు నియోజకవర్గంలో పేదలకు నిర్మిస్తున్న గ ృహాల నిర్మాణ పనులు జూన్ నెలాఖరులోగా పూర్తిచేయాలని రాష్ట్ర గ ృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారథి అధికారులను ఆదేశించారు. నూజివీడు సబ్ కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం నూజివీడు నియోజకవర్గంలో ఇళ్ల నిర్మాణ ప్రగతిపై హౌసింగ్, డ్వామా, ఆర్ డబ్ల్యూ ఎస్,డి ఆర్ డి ఏ, ఏపీ ఇపిడిసిఎల్,సర్వే, మెప్మ, ఆర్ అండ్ బి , పంచాయతీరాజ్ మరియు నియోజకవర్గం లోని నాలుగు మండలాల తహశీల్దార్లు,యం పి డి వో లు తదితరులు.అధికారులతో మంత్రి పార్థసారథి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ అర్హుడైన ప్రతీ పేదవాడికి స్వంత ఇంటిని మంజూరు చేస్తామన్నారు. వేసవి సమయం నిర్మాణ పనులకు అనుకూలమైనదని , కావున పేదలకు స్థలం మంజూరుచేసి, ఇళ్ల నిర్మాణ పనులను ప్రారంభించిన ఇళ్లను జూన్ నెలాఖరు నాటికి పూర్తిచేసి గ ృహ ప్రవేశాలు చేసుకునే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పేదల గ ృహ నిర్మాణ పథకాన్ని గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, కేంద్ర ప్రభుత్వం మంజూరుచేసిన నిధులను సక్రమంగా వినియోగించలేదన్నారు. గత ప్రభుత్వ సమయంలో గ్రామీణ ప్రాంతాలలోని పేదలకు ఇళ్ల కోసం 2 సెంట్లు భూమి మంజూరు చేసి, ఇంకా భూమిని లబ్దిదారులకు భూమిని స్వాధీనం చేయని వారికి, కొత్తగా నిబంధనల ప్రకారం 3 సెంట్లు భూమిని ఇళ్ల నిర్మాణం కోసం మంజూరు చేయాలనీ అధికారులను మంత్రి ఆదేశించారు. ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం అందిస్తున్న ఉచిత ఇసుక, సబ్సిడీ పై సిమెంట్, వంటి నిర్మాణ సామాగ్రి గురించి లబ్దిదారులకు తెలియజేసి, ఇళ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేసేలా లబ్దిదారులను ప్రోత్సహించాలన్నారు. గ ృహ నిర్మాణ శాఖ అధికారులు ప్రతీ లబ్దిదారుడిని కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకుని, వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం ఇచ్చిన లక్ష్యం మేరకు గ ృహ నిర్మాణం పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో చర్యలు తీసుకోవడానికి వెనుకాడబోమని మంత్రి పార్థసారథి స్పష్టం చేశారు. నియోజక వర్గంలోని నాలుగు మండలాలతో పాటు నూజివీడు పట్టణంలో నిర్మించే గ ృహ నిర్మాణాల ప్రగతి పనులపై ఒక్కొక్కటిగా అధికారులతో మంత్రి సమీక్షిస్తూ పనులు పురోగతిపై దిశా నిర్దేశం చేశారు. సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గ ృహనిర్మాణం పై కొన్ని సమస్యలు మంత్రి ద ృష్టికి తీసుకుని రాగా తక్షణమే వాటి పరిష్కారం మార్గం చూడలని అధికారులకు మంత్రి ఆదేశించారు. అర్హత ఉన్న ప్రతి పేదవారికి ఇల్లు ఉండాలనేదే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ప్రణాళిక బద్ధంగా నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు నిబద్ధతతో పనిచేయాలన్నారు.నియోజకవర్గంలో గతంలో తాము ఇచ్చిన ఇళ్ల నిర్మాణ స్కీం టార్గెట్ ఎందుకు పూర్తి చేయలేక పోయారని అధికారులను నిలదీశారు. నిర్దేశించిన సమయానికి ఇళ్ల నిర్మాణ పనులు పూర్తి చేయకపోతే తగిన చర్యలు తప్పవని అధికారులను హెచ్చరించారు.నియోజక వర్గంలో ఎన్ని ఇళ్ళు నిర్మించారు, ఇంకా ఎన్ని నిర్మించవలసి ఉంది సమగ్ర వివారాలు అందించాలన్నారు. పేదలకు ప్రభుత్వం ఇచ్చిన పథకాలను లబ్ధిదారులకు సకాలంలో అందజేయకపోతే అంతిమంగా లబ్ధిదారుడు నష్టపోతాడని ఇచ్చిన టార్గెట్ నిరీ?త సమయంలో పూర్తి చేయడంలో అలసత్వం ,నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. పేదల ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం ఇచ్చే సబ్సిడి నగదు సకాలంలో అందించాలని సరైన సమయంలో సొమ్ము అందకపోతే ఇళ్ళు నిర్మించే లబ్దిదారుడు నష్టపోతాడని ఏ ఒక్క లబ్దిదారుడు నష్టపోకుండా చూసే బాధ్యత మీదేనన్నారు.జిల్లా గ ృహనిర్మాణ ప్రాజెక్ట్ డైరెక్టర్, అసిస్టెంట్ ఇంజినీర్లు, వర్క్ ఇన్స్పెక్టర్లు, అందరూ కలిసి సమన్వయంతో పని చేయాలని సూచించారు. సమన్వయంతో అందరూ కలసి పనిచేసి మీకు ఇచ్చిన టార్గెట్ను నిరీ?త సమయానికి పూర్తి చేయాలని గ ృహనిర్మాణ అధికారులను ఆదేశించారు. గ్రామనాయకులు జాగ్రత్త వహించి లబ్దిదారుకు సకాలంలో గ ృహాలు నిర్మించేలా పర్యావేక్షణ చేయాలన్నారు, నిబంధనలు అనుసరించి పక్కా గ ృహాలు నిర్మించాలని అధికారులకు ఆదేశించారు, ఎస్, సి, బి, సి,లకు అదనంగా రూ,50 వేలు ప్రభుత్వం అందిస్తుందని గ ృహాలు నిరీ?త సమయంలో నిర్మించాలని అధికారులకు చూసించిన మంత్రి,లబ్ధిదారులకు సిమెంట్, ఇసుక తో పాటు డ్వాక్రా మహిళలకు అదనంగా రూ,35 వేలు ప్రభుత్వం అందిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకొనే విధంగా లబ్ధిదారులకు అధికారులు అవగహన కల్పించాలని మంత్రి ఆదేశించారు, ప్రధానిమంత్రి ఆవాస్ యోజన పథకంలో నిర్మించే గ ృహా నిర్మాణాలు నిరీ?త సమయంలో పూర్తిచేయాలని మంత్రి అన్నారు, పేదవారికి సకాలంలో పథకాలు అందించే బాధ్యత ప్రభుత్వ అధికారుల పై ఉందని మంత్రి పేర్కొన్నారు, క్షేత్ర స్థాయిలో పరిశీలించి హర్హులైన ప్రతీ ఒక్కరికీ పథకాలు అందేలా చూడాలని అధికారులను మంత్రి ఆదేశించారు. అర్హులైన అందరికీ ఇంటి ఎళీళీణం మంజూరు చేయాలని అధికారులకు సూచించారు, అర్హత లేకుండా ఇంటి స్థలం పొందిన పట్టాలన్ని రద్దు చేయాలని మంత్రి ఆదేశించారు,కొత్తగా నిర్మించే గ ృహాలకు విద్యుత్,రహదారులు, మంచినీటి సదుపాయాలు, ఇతర మౌలిక సదుపాయాలు సకాలంలో అందేలా చూడాలని మంత్రి పేర్కొన్నారు, విధి నిర్వహణలో అలసత్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని అధికారులను హెచ్చరించారు.సమావేశంలో నూజివీడు సబ్ కలెక్టర్ బి, స్మరణ్ రాజ్, హౌసింగ్ అర్బన్ ఎస్ ఈ ఎం. క ృష?య్య,గ ృహనిర్మాణ ప్రాజెక్టు డైరెక్టర్ జి.వి.వి.సత్యనారాయణ, డి ఆర్ డి ఏ పిడి ఆర్.విజయరాజు, అర్ డాబ్ల్యూఎస్ ఎస్ ఈ సత్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి,అసిస్టెంట్ ఇంజినీర్లు,తహశీల్దార్లు, ఎంపీడీవోలు,ఇతర ప్రభుత్వ అధికారులు , వర్క్ ఇన్స్పెక్టర్లు,పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహానందిలో భక్తుల సందడి



మహానంది ఏప్రిల్ 9 పల్లె వెలుగు :- మహానంది క్షేత్రంలో శనివారం భక్తుల సందడి నెలకొంది. మహానందిలో సుమారు 20 పైగా వివాహాలు జరగడంతో ఆలయ ప్రాంగణం వధూవరుల బంధుమిత్రులు,భక్తులతో కళకళలాడింది.అధిక సంఖ్యలో భక్తులు తెల్లవారుజాము నుంచే శ్రీ కామేశ్వరి సహిత మహానందీశ్వర స్వామివారి దర్శనానికి బారులు తీరారు.భక్తులు స్వామివారికి అభిషేకం,అమ్మవారికి కుంకుమార్చన పూజలు నిర్వహించారు.



## పాకిస్థాన్ యుద్ధంలో వీరమరణం పొందిన మురళీ నాయక్ కు నివాళులు అర్పించిన ముఖ్యమంత్రి.

**ఏపీ మార్క్ ఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసిరెడ్డి నీ ఆప్యాయంగా పలకరించిన ముఖ్యమంత్రి.**



నంద్యాల ప్రతినిధి. మే 09 . పల్లె వెలుగు ):పాకిస్తాన్ యుద్ధంలో జవాన్ వీరమరణం పొందడం బాధాకరమని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.అనంతపురం లో జరిగిన ఒక కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరయ్యారు.ఈ సందర్భంగా శ్రీ సత్య సాయి జిల్లా గోరంట్ల మండలం పుట్ట గుండ్ల పల్లి తండాకు చెందిన వీర జవాన్ మురళి నాయక్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.పాకిస్తాన్ యుద్ధంలో వీర జవాన్ మురళీ నాయక్ వీర మరణం పొందడం బాధాకరం అన్నారు. మురళీ నాయక్ వీర మరణం తెలుగు ప్రజలకే కాక దేశ ప్రజలకు గర్వకారణం అన్నారు.వీర మరణం పొందిన జవాన్ కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని అన్నారు.అనంతరం కొందరు మార్క్ ఫెడ్ డైరెక్టర్లు ముఖ్యమంత్రిని కలిశారు.నంద్యాలకు చెందిన మార్క్ ఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసిరెడ్డి నీ భుజం పై చెయ్యి వేసి ఆప్యాయంగా పలకరించారు.జొన్న రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వ పథకాలు, నంద్యాల రాజకీయం పై చర్చించినట్టు సమాచారం.టీజీ వెంకటేష్,కే ఈ ప్రభాకర్,సోమిశెట్టి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నియంత్రణపై కార్యాచరణ ప్రణాళిక రూపొందించండి





**-మత్తు పదార్థాల నియంత్రణకు చర్యలు చేపట్టండి**
**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

నంద్యాల ప్రతినిధి. మే 09 . పల్లె వెలుగు ):భారత ప్రభుత్వం మాదకద్రవ్యాల నియంత్రణకు నషా ముక్త్ భారత్ అభియాన్ అనే కార్యక్రమం ప్రవేశపెట్టిందని ఈ మేరకు మాదకద్రవ్యాలకు యువత, విద్యార్థులు బానిస కాకుండా సంపూర? అవగాహన కల్పించేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించి ప్రభుత్వానికి సమర్పించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని వీడియో కానారేన్స్ హాలులో విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నషా ముక్త్ భారత్ అభియాన్ వార్షిక కార్యాచరణ ప్రణాళిక 2024-25 పై సమావేశం నిర్వహించారు. సమావేశంలో విభిన్న ప్రతిభావంతుల శాఖ సహాయ సంచాలకులు రయిజ్ ఫాతిమా, ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ రవికుమార్, డిఈఓ జనార్ధన్ రెడ్డి, డిఐఓ సునీత, ఐసిడిఎస్ పిడి లీలావతి, జువైనల్ హెూం సూపరింటెండెంట్ హుస్సేన్ భాష తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ దేశంలో మత్తు పదార్థాల నివారణకు భారత ప్రభుత్వం నషా ముక్త్ భారత్ అభియాన్ అనే కార్యక్రమాన్ని 2020లో ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ఈ మేరకు మాదకద్రవ్యాల నివారణకు సంబంధిత అధికారుల నుండి నివేదికలు సేకరించి పకడ్బందీ ప్రణాళిక రూపొందించి ప్రభుత్వానికి సమర్పించాలన్నారు. అదే విధంగా పాఠశాల, కళాశాలలు, విద్యాసంస్థల్లో మాదకద్రవ్యాల వ్యసనాలకు బానిసైతే కలిగే దుష్ప్రభావాలపై వీడియోలు ప్రదర్శించి విద్యార్థులకు అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జన సమూహ ముఖ్య కూడలి ప్రాంతాలలో హెూర్డింగులు ఏర్పాటుతో పాటు, వాల్ పోస్టర్లు ప్రదర్శించాలన్నారు. కళాజాత బ ృందాల ద్వారా మత్తు పదార్థాల నియంత్రణకు అవగాహన కల్పించాలన్నారు. మాదకద్రవ్యాల నియంత్రణ కరపత్రాలు కళాశాలలోని ఆడిటోరియం, క్యాంటీన్, లైబ్రరీలలో ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. స్వఛరేద సంస్థలు, స్వయం సహాయక బ ృందాలను భాగస్వామ్యం చేసి మత్తు పదార్థాల నియంత్రణపై అవగాహన కల్పించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. మాదకద్రవ్యాల నివారణ కోసం జూన్ 1వ తేది నుండి జూన్ 26వ తేది వరకు సంబంధిత అధికారులు బ ృందాలుగా వెళ్లి నిర్దేశించిన కార్యక్రమాలను చేపట్టి అవగాహన తీసుకురావాలన్నారు. మత్తు పదార్థాల నియంత్రణపై విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకుగాను వ్యాసరచన పోటీలు, వక్త ృత్వ పోటీలను నిర్వహించాలని డీఈఓ ను కలెక్టర్ ఆదేశించారు. బలహీన వర్గాల కాలనీల్లో తల్లిదండ్రులు మద్యం సేవిస్తే పిల్లలపై కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కల్పించాలన్నారు. ఏ మత్తు పదార్థం సేవిస్తే ఎలాంటి దుష్ప్రభావాలు, అనారోగ్యాలు కలుగుతాయో అన్న అంశాలపై అవగాహన తీసుకురావాలన్నారు.అనంతరం నషా ముక్త్ భారత్ అభియాన్ వార్షిక కార్యాచరణ ప్రణాళిక 2024-25లో చేర్చాల్సిన అంశాలపై డిఈఓ, ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్, ఐసిడిఎస్ పిడి, జువైనల్ హెూం సూపరింటెండెంట్, డిఆర్డిఎ కోఆర్డినేటర్, డిఐఓ, మెప్మా, వైద్య సిబ్బంది జిల్లా కలెక్టర్ కు వివరించారు.

## అత్యంత ఘనంగా మంత్రి మేనల్లుడి కుమార్తె లిషామైరారెడ్డి జన్మదిన వేడుకలు



రాయచోటి పల్లె వెలుగు ప్రతినిధి మే 9 రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మేనల్లుడు టిడిపి నాయకులు మౌర్యరెడ్డి కుమార్తె లిషామైరారెడ్డి జన్మదిన వేడుకలు రాయచోటి పట్టణంలోని అభి కన్వెన్షన్ హాల్లో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ జన్మదిన వేడుకలకు రాయచోటి నియోజకవర్గంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు, ప్రజలు భారీ సంఖ్యలో హాజరై చిన్నారి లిషామైరారెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మరియు టిడిపి నాయకులు, మౌర్యరెడ్డి, మండిపల్లి కుటుంబ సభ్యులు, చిన్నారి లిషామైరారెడ్డి చేత భారీ కేక్ కట్ చేయించారు.

## ధోలాసాదియా వంతెన లేదా భూపేన్ హజారికా వంతెన -భారతదేశంలోని ఒక వంతెన,



మంత్రాలయం మే09 పల్లె వెలుగు (ప్రతినిధి) ధోలా-సాదియా వంతెన. భారతదేశంలోని ఒక వంతెన. బ్రహ్మపుత్ర, అస్సాం మరియు అరుణాచల్ ప్రదేశ్ యొక్క ఈశాన్య రాష్ట్రాలను కలుపుతుంది. దీనికి ఒక చివర అరుణాచల్ ప్రదేశ్‌లోని ధోలావద్ద మరియు మరొక చివర అస్సాంలో టిన్సుకియా జిల్లాలోని సాదియా వద్ద ఉంది. ఈవంతెన ఉత్తర అస్సాం మరియు తూర్పు అరుణాచల్ ప్రదేశ్ మధ్య మొదటి శాశ్వత రహదారి లింక్. ఇది అరుణాచల్ ప్రదేశ్ మరియు అస్సాం మధ్య ప్రయాణ సమయాన్ని 4 గంటలు తగ్గిస్తుంది. 9.15 కిలోమీటర్లు (5.69 మైళ్ళు) పొడవుతో, ఇది భారతదేశంలో నీటిపై ఉన్న అతి పొడవైన వంతెన. స్థానిక యూనిట్ల డిమాండ్లను అనుసరించి, రోడ్డురవాణా మరియు రహదారుల మంత్రిత్వశాఖ ఆగస్టు 2003లో ఈప్రాజెక్టు కోసం సాధ్యాసాధ్యాల అధ్యయనాన్నిప్రారంభించింది. జనవరి 2009లో, అరుణాచల్ ప్రదేశ్ కోసం రోడ్లు మరియు రహదారుల ప్యాకేజీలో భాగంగా భారతప్రభుత్వం నుండి నిధులతో వంతెన నిర్మాణానికి ఆమోదం లభించింది. నవయుగ ఇంజనీరింగ్ కంపెనీతో ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యంలో నవంబర్ 2011లో నిర్మాణం ప్రారంభమైంది. అయితే, నిర్మాణ జాప్యాలు మరియు వ్యయం పెరుగుదల కారణంగా, వంతెన పూర్తి తేదీని 2017కి వాయిదా వేశారు. ఈప్రాజెక్టుకు రు10 బిలియన్లు ఖర్చయిందని అంచనా వేయబడింది మరియు పూర్తి కావడానికి 5సంవత్సరాలు పట్టింది. ఇది బాంద్రా వర్లి సముద్ర వంతెన కంటే 3.55 కిలోమీటర్లు (2.21 మైళ్ళు) ఎక్కువ. ఈవంతెనను 2017 మే 26న భారత ప్రధానమంత్రి శ్రీనరేంద్రమోదీ మరియు శ్రీనితిన్గడ్కరీ (రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రి) ప్రారంభించారు. ఈవంతెనకు అస్సాంకు చెందినకళాకారుడు మరియు చలనచిత్ర నిర్మాత శ్రీభూపేన్ హజ్రికాపేరుపెట్టారు.

## అత్తిపత్తి ఆకు విశిష్టత



మంత్రాలయం మే09 పల్లె వెలుగు (ప్రతినిధి) పుడికా అంటే లేటిన్ భాషలో సిగ్గు అని అర్థం అందుకే దీనికి ఉన్న ఇంగ్లీషు పేర్లలో మొక్కను సిగ్గరి అనీ, సున్నితం అయిన చక్కిలిగింత ఇలా పిలుస్తారు. తెలుగులో అత్తిపత్తి ఆకు, సిగ్గాకు, నిద్ర గన్నిక , నీ సిగ్గు చితక ఇలా కొన్ని పేర్లు ఉన్నాయి. ఇది ఫేబెసి కుటుంబానికి చెందింది. ఇందులో నాలుగు వేల రకాలు ఉన్నాయి. ఈమొక్కను హిందీలో లాజవంతి అంటారు. ఈమొక్కకి వయొలెట్ లేదా పింక్ రంగు పూలు ఉంటాయి. ఆకులు తాకిన వెంటనే లోనికి ముడుచు కుంటాయి. ఎందుకంటే అవి వాటిని తినే జంతువులుకు అందకుండా, ఆకు ముడుచు కోడం వల్ల ఎండింది అని భ్రమ కలిగించడం ఒక కారణం. ఇంకా కీటకాలు చేరకుండా ఉండటం ఇంకో కారణం. ఇది భక్షక జంతువుల నుంచి రక్షక చర్య ఇలా ఆకులు లేదా శరీర భాగాలు బాహ్య ప్రేరణకి ప్రతిస్పందించ దాన్ని అదిశ ప్రేరణ గతి అంటారు. ఇక్కడ ఈమొక్కలో ఉన్నట్టు స్పర్శ కి, లేదా గాలికి స్పందిస్తే దాన్ని అనీ, వేడికి స్పందిస్తే అనీ, రాత్రి వేళ ముడుచు కుంటే సిగ్గు అని అంటారు. ఇక్కడ ఈ మొక్కలో స్పర్శ , నిశా ప్రేరిత చలనం ఉంటుంది ఇలాంటి ప్రక్రియలు ఇంకా కొన్ని మొక్కలలో మనకి కనిపిస్తాయి. పొద్దుతిరుగుడు మొక్క, పువ్వుని సూర్యుడి వేపే ఉంచుతుంది. మాంసాహారి మొక్కలు, కీటకాలని పట్టిబంధించేందుకు మొక్క భాగాల్ని త్వరగా కదిలించి బంధిస్తాయి(వీనస్ ఫ్లై ట్రాప్, డ్రాసిరా , నేపెంతిస్). ఇక ఇందులో ఉన్న క్రియా విధానం లో జీవరసాయనిక, జీవ విద్యుత్ చర్యలు జరుగుతాయి. ముఖ్యంగా ఈఆకుల బుడిపె లోపల కణద్రవ్యంలో వత్తిడి వల్ల ఆకులు ముడుచు కోడం, తెరుచుకోడం చేస్తాయి. ఇందువల్ల మొక్కకి కిరణజన్య సంయోగ క్రియ జరగడంలో జాప్యం కలుగుతుంది కూడా. ఒక రకంగా మన నాడీ కణాల మాదిరిగానే , ఈమొక్క కణాలు ప్రతిస్పందిస్తాయి అనుకోవచ్చు.ఆయుర్వేదంలో దీనివల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయి అని చెప్తారు.

## వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన మునిసిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు రెడ్డి

ప్రొద్దుటూరు పల్లె వెలుగు ప్రతినిధి మే 9 ప్రొద్దుటూరు ఎర్రగుంట్ల రోడ్డులో గల రెడ్ల కళ్యాణ మండపము నందు శంకరాపురం గ్రామ వాస్తవ్యులు బోడెల బాబుల్ రెడ్డి కుమార్తె వివాహ వేడుకలో పాల్గొని వధూ-వరులను ఆశీర్వదించిన ప్రొద్దుటూరు మునిసిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు రెడ్డి . ఈ కార్యక్రమంలో ఎంపీపీ శేఖర్ యాదవ్ ,మునిసిపల్ వైస్- చైర్మన్ ఖాజా ,యువజన విభాగం అధ్యక్షులు ద్వార్షల గురునాథ్ రెడ్డి మరియు వైయస్ఆర్సీపీ నాయకులు సుబ్బయ్య పాల్గొనటం జరిగింది.



# పాడి పంటల అభివృద్ధే ద్వారా దేశాభివృద్ధి

### 50 శాతం సబ్సిడితో ప్రభుత్వం అందించే వ్యవసాయ పనిముట్లు, పచ్చి రొట్ట, పశువుల దాన అందజేసిన రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి ప్రభుత్వం సబ్సిడి పై ఇచ్చే పథకాన్ని ప్రతీ రైతు సద్వినియోగం చేసుకోవాలి

**నూజివీడు చీఫ్ బ్యూరో ,మే,9 పల్లె వెలుగు** నూజివీడు మండలం యనమందల గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం పశు సంవర్ధక శాఖ ద్వారా 50 శాతం సబ్సిడీ పై పశువుల ధానా,వ్యవసాయ పనిముట్లు పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులకు ధానా, మరియు పనిముట్లను రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ ద్వారా 50 శాతం సబ్సిడి పై అందించే ధానా, పచ్చి రొట్ట విత్తనాలు, పిల్లిపిసర, జనుము, జీలుగ, విత్తనాలు, వ్యవసాయ పనిముట్లు, ట్రాక్టర్లు, రోటవేటర్లు,పవర్ స్ప్రేయర్లు, రైతులు అందరూ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. 50 శాతం సబ్సిడితో ప్రభుత్వం అందించే ఈ పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలన్నారు, రైతులు సహకరించి తద్వారా పశువుల పెంపకం,వ్యవసాయ అభివృద్ధికి దేశాభివృద్ధికి తోడ్పడాలన్నారు. వ్యవసాయ అభివృద్ధే దేశాభివృద్ధి అన్నారు, ఆధునిక వ్యవసాయ యాంత్రిక శక్తిని అందిపుచ్చుకుని వ్యవసాయాన్ని లాభసాటిగా చేయాలని మంత్రి కోరారు, రైతు పండించిన పంటకు సరైన రేటు రాకపోడం వ్యవసాయ ఖర్చు పెరగడం దృష్టిలో ఉంచుకొని, ఆ నష్టాన్ని భర్తీ చేయడానికి ఖర్చు తగ్గించడానికి యాంత్రిక శక్తిని వినియోగించుకోవాలని మంత్రి రైతులకు పిలుపునిచ్చారు.

ఏలూరు జిల్లాకు 50 శాతం సబ్సిడి పై 1500 మంది రైతులకు సుమారు రూ.4కోట్లతో సబ్సిడితో వ్యవసాయ ఆధునిక యంత్రాలు అందించారన్నారు,మన జిల్లాకు పచ్చి రొట్ట విత్తనాలు సుమారు రూ.7 కోట్లు కేటాయించిందని, రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు, నూజివీడు నియోజవర్గంలో సుమారు 2425 క్వింటాలు పచ్చి రొట్ట విత్తనాలు అందుబాటులో ఉన్నాయని సకాలంలో రైతులు వినియోగించుకోవాలని మంత్రి అన్నారు, వ్యవసాయ ఖర్చు తగ్గాలంటే ఎరువుల వాడకం తగ్గించి సేంద్రియ పద్ధతి అవలంభిచాలన్నారు, మామిడి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు ప్రభుత్వంతో మాట్లాడి అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు.



నియోజకవర్గ పరిధిలో అటవీ భూముల సాగు చేసే రైతులు అధికంగా ఉన్నారని వారికి సబ్సిడీ పై అందించే విద్యుత్ బోర్ల విషయంలో అధికారులు ఎలాంటి ఇబ్బంది పెట్టవద్దని మంత్రి సూచించారు.పశు సంవర్ధక శాఖ మరియు జాతీయ లైవ్ స్టాక్ మిషన్ ఆధ్వర్యంలో ఔత్సాహిక రైతులకు,పశువుల పెంపకం దారులకు నిరుద్యోగులకు ప్రోత్సాహంగా ప్రభుత్వము అనేక రుణాలు అందజేస్తుందని ,దీన్ని ప్రతీ ఒక్క పశువుల పెంపకం రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.సన్న ,చిన్న కారు రైతులు రాష్ట్ర ,కేంద్ర ప్రభుత్వాలు ఇచ్చే ఆర్థిక రుణాలను అంది పుచ్చుకోవలన్నారు. ప్రభుత్వం ఇచ్చే సబ్సిటీ రుణాలపై అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు సన్న, చిన్నకారు రైతులకు ప్రోత్సాహకరమైన ఎళీళీణాలు అందుబాటులో ఉన్నాయనీ ,వాటిపై అవగహన పెంచుకొని ఎళీళీణాలను పొందాలని తద్వారా వ్యాపారాభివృద్ధి చేసుకొని ఆర్థికంగా ఎదగాలని రైతులకు పిలుపునిచ్చారు. రైతులకు, ఎళీళీణాలపై అవగహన మరియు వాటి లబ్ధిపై, వాటిని పొందే విధానంపై బ్యాంకర్స్, మరియు, అగ్రికల్చర్, ఇతర ప్రభుత్వ అధికారులు కలిసి ప్రతీ నెల ఒక మీటింగ్ ఏర్పాటు చేసి రైతులకు,ముక్యంగా పశువుల పెంపకం దారులకు ఎళీళీణాలను అందించే భాద్యత మీ పై ఉందని పశు సంవర్ధక శాఖ అధికారులకు ఆదేశించిన మంత్రి, అలాగే ఆధునిక ప్రపంచంలో వ్యాపారంలో పోటీ పడాలంటే ఆధునిక టెక్నాలజీ జోడించి వ్యాపారం చేస్తే ఆర్థిక ఫలాలు లాభాలు పొందాలన్నారు. గొర్రెలు, మేకలు,పశువుల, మూగ జీవుల ఫామ్స్ నిర్మాణానికి 1 కోటి రూపాయలు వరకు ఎళీళీణం 50 శాతం సబ్సిడితో ప్రభుత్వం అందిస్తుందన్నారు. ప్రభుత్వం అందించే సబ్సిటీ ఎళీళీణాలను విస్తృతంగా గ్రామ స్థాయిలో ప్రచారం చేయవలసిన బాధ్యత బ్యాంకర్స్, మరియు ప్రభుత్వ అధికారులపై ఉందని ఆదేశించారు. దీన్ని పశు కాపరులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనుభవం కల్గిన వ్యవసాయ అధికారులు రైతులతో మాట్లాడి అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి వ్యవసాయం పై ఆధునిక పద్ధతులు వినియోగించేలా చూడాలన్నారు,రైతులు బ్యాంకులకు వెళ్లడం ప్రశ్నించే తత్వం మెరుగు పర్చుకోవలని చూసించారు ఏ ఒక్క రైతుకు,బ్యాంకర్స్ ఎళీళీణాలు ఇవ్వమని చెప్పిన పక్షంలో నా దృష్టికి తీసుకొస్తే తక్షణమే బ్యాంకర్స్ తో మాట్లాడి ఎళీళీణాలు ఇప్పించచే బాధ్యత నాది అని మంత్రి రైతులకు హామీ ఇచ్చారు. నా నియోజకవర్గ ప్రజలు వ్యవసాయంతో పాటు పాడి, వ్యాపారంలో కూడా ఆర్థికంగా ఎదగాలనే ఆకాంక్షతో బ్యాంకర్ల తో మాట్లాడి ప్రతీ ఒక్క పశువుల పెంపకం రైతులకు ఎళీళీణాలు ఇప్పించే బాధ్యత నాది అన్నారు దీన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. బ్యాంకర్లు అందించే ఎళీళీణాలపై అవగహన కల్పించేందుకు మరియు ఎళీళీణాలు పొందేందుకు త్వరలో ఒక అధికారిని నియమిస్తామని అందరూ సద్వినియోగం చేసుకోవలన్నారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక అధికారులు, తెలుగుదేశం, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అశ్వత్థామ హతః కుంజరహ



**మంత్రాలయం మే09 ( పల్లె వెలుగు ప్రతినిధి)** ద్రోణాచార్యుడిని అశ్వత్థామ అనే ఏనుగు చనిపోయిన వార్తను ధర్మరాజుతో అశ్వత్థామ హతః అని బిగ్గరగా అని, కుంజరః అని మెల్లిగా చెప్పించారు. దానితో తన కుమారుడు అశ్వత్థామే చనిపోయాడని నమ్మిన ద్రోణాచార్యుడు తనశరీరాన్ని విడిచిపెట్టాడు. ఇది మానసిక యుద్ధమే. అర్జునుడు తన కొడుకు అభిమన్యుడి మరణానికి కారణమైన సైంధవుడిని తర్వాతి రోజు సూర్యాస్తమయం లోపు చంపుతాననీ, లేకుంటే ప్రాయోపవేశం చేస్తాననీ భీషణ ప్రతిజ్ఞ చేశాడు. సైంధవుడిని సాయంకాలం లోగా కాపాడు కుంటే అర్జునుడు తనంత తానే చస్తాడు కదా అని కౌరవ సైన్యమంతా సైంధవుడిని కాస్తుంది. సాయంత్రం కావస్తొంటుంది. సూర్యుడు కుంగినట్టు అయింది. అర్జునుడి ప్రతిజ్ఞ పోయింది. ప్రాణం దక్కింది అన్న అత్యుత్సాహంతో సైంధవుడు వ్యూహం నుంచి బయటకు వచ్చిగెంతులేస్తాడు. హఠాత్తుగా అప్పటివరకూ సూర్యుడిని కమ్మి ఉంచిన కృష?డి చక్రం తొలగిపోయింది. అంటే సూర్యాస్తమయం కాలేదన్నమాట. సైంధవుడి తలను అర్జునుడి బాణం తెగవేసింది. సైంధవుడిని బయటకు రప్పించేందుకు చేసినమాయ కూడా మానసిక యుద్ధమే. శల్యుడి కథ మరింత ప్రత్యేకం. శల్యుడు మాద్రి సోదరుడు, పాండవులకు మామ. ఆయనకు గొప్ప సైన్యం ఉంది, స్వయంగా సుప్రసిద్ధుడైన రథ సారథి. ఆయన యుద్ధానికి ససైన్యంగా తరలి వస్తుండగా, ధర్మరాజులా నటించి, నమ్మించిన దుర్యోధనుడు గొప్ప విందు ఏర్పాటుచేసి, అతన్ని సంతృప్తిపరిచాడు. యుద్ధంలో నా సాయం నీకే అని మాట తీసుకున్నాడు. అప్పుడు చెప్పాడు తాను దుర్యోధనుడినని. శల్యుడు మాట మీరలేదు. ఇది మొదటి మానసిక యుద్ధం. ఇందులో విజయం దుర్యోధనుడిది. మామా! కరు?డికి సారథివి కమ్మని నిన్ను కోరుతారు. అంగీకరించి అతనిని యుద్ధంలో నీమాటలతో దుర్బలుడిని చేయి అని ధర్మరాజు శల్యుడికి చెప్పాడు. అనుకున్నట్టే శల్యుడిని యుద్ధంలో కరు?డికి సారధ్యం చేయమని దుర్యోధనుడు కోరాడు. దీనికి కారణం సూతపుత్రుడని అన్నవారి ఎదుటే సారధ్యంలో కృష?డు అంతటివాడైన శల్యుడిని తన సారథి చేసుకోవాలని ఆశించి దుర్యోధనుడిని అలా కరు?డు కోరుకోవడం. శల్యుడు కావడానికి మహా నిపుణుడైన సుప్రసిద్ధుడైన సారధియే. కానీ, ముందే చెప్పినట్టు వంచితుడు, మనసూర్తిగా కౌరవ పక్షం వహించినవాడు కాదు. దానితో "నేను ఏ మాట మాట్లాడినా ఊరుకోవాలి" అని షరతు పెట్టి మరీ సారధ్యం చేశాడు. శల్యుడు యుద్ధం సాగుతున్నంత సేపూ కరు?డిని ఆమాట ఈమాట అని మానసికంగా దెబ్బతీశాడు. అతని మానసిక స్థైర్యాన్ని ఎప్పటికప్పుడు హరించివేసి అతని చావులో తనవంతు పాత్ర పోషించాడు. అందుకే మన పక్కనే ఉంటూ నిరుత్సాహపరిచేవారిని "శల్య సారధ్యం" అని తిడతారు. ఇదీ దుర్యోధనుడు ప్రారంభించిన ఆ సైకలాజికల్ వార్‌ఫేర్‌కి ధర్మరాజు ఎదురుదెబ్బ.

## ఘనంగా శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన



**అమరాపురం పల్లె వెలుగు మే 08:** మండల పరిధిలోని వలస పంచాయతీ, నడులుడం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో శుక్రవారం ఉదయం శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన మరియు కలశ స్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా ఆలయ ప్రవేశం, శ్రీ గణపతి పూజ, వివిధ హెూమాలు నిర్వహించారు. ఉదయం 6 గంటల నుంచి అన్న సంతర్పణ చేపట్టారు. నేడు శుక్రవారం బ్రహ్మీ ముహూర్తంలో శ్రీ ఆంజనేయస్వామి నూతన విగ్రహం ప్రాణప్రతిష్ట కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా కోలాట, భక్తి భజన కీర్తనలు ఏర్పాటు చేశారు. అనంతరం 10న శనివారం శ్రీ ఆంజనేయ స్వామి ఉత్సవ మూర్తి ఊరేగింపు, 11న ఆదివారం స్వామి వారికి 101 ఏడే పూజ అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున వలస, విరుపసముద్రం, నడులుడం గ్రామాల ప్రజలతో పాటు, యావన్మ%శీ%ది భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాల్సిందిగా నిర్వాహకులు, గ్రామస్తులు కోరారు. ఉదయం నుంచి రోజంతా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వలస మాజీ సర్పంచ్ ఎల్.శివరుద్రప్ప, సర్పంచ్ నాగవేణి హితే%శీ%ద్ర, నడులుడం గ్రామ ఆలయ పర్యవేక్షకులు చిత్ర శేఖర్, వలస నాగేంద్రప్ప మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ములుగు గట్టమ్మ తల్లిని దర్శించుకున్న ములుగు జిల్లా ఇన్చార్జి జడ్జి

### ఘట్టమ్మ తల్లికి ముక్కులు చెల్లించుకున్న ములుగు జిల్లా జడ్జిలు . ఆదివాసి నాయకపోడ్ ములుగు జిల్లా అధ్యక్షులు కొత్త సురేందర్

**ములుగు జిల్లా బ్యూరో : మే 9 ( పల్లె వెలుగు** ములుగు జిల్లా కేంద్రంలోని ములుగు గట్టమ్మ దేవాలయం ఆదివాసీ నాయకుడు ఘట్టమ్మ పూజారుల ఆధ్వర్యంలో ములుగు జిల్లా జడ్జి ఇన్చార్జి డాక్టర్ కె పట్టాభి రామారావు మరియు ములుగు జిల్లా జడ్జి శ్రీ టి . కన్యలాల్ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి మరియు గుంటి జోత్స్న ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గట్టమ్మ దేవాలయం వద్ద పూజలు నిర్వహించిన ఆదివాసి నాయకపోడ్ గట్టమ్మ పూజారులు. ఆదివాసి ఆచార సంస్కృతి సంప్రదాయం ప్రకారం గట్టమ్మ పూజల నిర్వహించి శాలువతో సన్మానించిన ఘటన పూజారులు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి జడ్జికి ఆదివాసీ నాయకపోడు గట్టమ్మ చరిత్ర గురించి విశ్లేషించడం జరిగింది. తాతల తరం నాటి నుండి గట్టమ్మ పూజారులుగా కొనసాగుతున్నామని అన్నారు .



పూజారులుగా ఉండడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామని అన్నారు మేడారం వెళ్లే ప్రతి భక్తులు కూడా అమ్మవారిని దర్శించుకున్న తర్వాత మాత్రమే మేడారం వెళ్తారని అన్నారు మనసూర్తిగా మొక్కలు చెల్లించుకుంట భక్తులకు మొక్కుకున్న మొక్కలు త్వరగా తీరుతాయని అన్నారు ఈ కార్యక్రమంలో గట్టమ్మ ప్రధాన పూజారి కొత్త సదయ్య , కొత్త సురేందర్ అరిగెల సమ్మయ్య కొత్త రమేష్ అరిగెల రవి ఆకుల రవి కొత్త రవి పూజారులు పాల్గొనడం జరిగింది.

## భారత సైనికులకు మద్దతుగా సంఘీభావ ర్యాలీ జయప్రదం చేయండి

### మండల కన్వీనర్ గణేష్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఆర్ జయకుమార్ పిలుపు





**అమరాపురం పల్లె వెలుగు మే 09:** ఆపరేషన్ సింధూర్ పాకిస్తాన్ కు గట్టి బుద్ధి చెప్పాలని మన సైనికులు ప్రాణాలను పణంగా పెట్టి దేశ సత్తా చాటుతున్న సందర్భంగా మడకశిర పట్టణంలో సంఘీభావ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ఈ ర్యాలీకి మడకశిర శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పాల్గొంటారని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మండల కన్వీనర్ గణేష్ మరియు తెదేపా మడకశిర నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఆర్ జయకుమార్ మండల ప్రజలకు పిలుపునిచ్చారు. వారు మాట్లాడుతూ ఉగ్రవాదులను పెంచి పోషిస్తూ, అక్రమంగా మన దేశంలో చొరబడి దేశ పౌరులను అన్యాయంగా చంపి, దొంగ దెబ్బ తీసిన పాకిస్తాన్ కు తగిన గుణపాఠాన్ని చెప్పేందుకు భారత దేశ శక్తి సామర్థ్యాన్ని చాటి చెబుతూ ప్రాణాలను తెగించి పోరాడుతున్న భారత సైనికులకు మద్దతుగా నేడు శనివారం ఉదయం 10 గంటలకు ఆర్ అండ్ బి విశ్రాంతి భవనం నుండి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సర్కిల్ వరకు సంఘీభావ ర్యాలీ నిర్వహించనున్నట్లు నియోజకవర్గంలో ఉన్న యువకులు, రైతులు, మహిళలు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మిక సంఘాలు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని మండల కన్వీనర్ గణేష్ మరియు తెదేపా మడకశిర నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఆర్ జయ కుమార్ కోరారు.

# ఈ నెల 14న రామప్ప కు పర్యటకుల అనుమతి లేదు.



### మిస్ వరల్డ్ పోటీ మహిళలకు ప్రతి ఒక్కరు సహకరించాలి. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. జిల్లాఎస్పీ శబరిష్ ఐపిఎస్ విలేకర్ల సమావేశం

**ములుగు జిల్లా బ్యూరో: మే 9 పల్లె వెలుగు )** ఈ నెల 14వ తేదీన మిస్ వర్ల్డ్ లో పాల్గొనే పోటీ మహిళలు వెంకటాపూర్ మండలంలోని పాలంపేట లో గల యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయానికి సందర్శించనున్నారని, ఆరోజు రామప్ప సందర్శించడానికి పర్యాటకులకు అనుమతి లేదని అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ కానారేన్స్ హాల్లో జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ 14వ తేదీ సాయంకాలం నాలుగు గంటల సమయంలో 30 నుండి 35 మంది సుందరీమణులు రామప్ప దేవాలయాని సందర్శించనున్నారని, దాదాపు మూడు గంటల పాటు రామప్పలో ఉంటారని తెలిపారు. ఈ సందర్భంగా పర్యాటకులకు ఎలాంటి అనుమతి ఉండదని, పాలంపేట గ్రామం వద్ద గల ఆర్చి లోపలికి మధ్యాహ్నం 2 తర్వాత ఎవరికి అనుమతి ఉండదని, పర్యాటకులకు నిలిపివేస్తామని వివరించారు. దాదాపు 5 కిలోమీటర్ల వరకు డ్రోన్ కెమెరాలను ఎగుర్వేయడం నిషేధించడం జరిగిందని, రామప్ప దేవాలయం లోపల పాత్రికేయులు ఎలాంటి ఫోటోలు వీడియోలు తీయడానికి అవకాశం లేదని తెలిపారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మీడియా సెంటర్ లోనే పాత్రికేయులకు అనుమతి ఉంటుందని, ఇతర ప్రాంతాలకు వెళ్లడానికి ఏమాత్రం అవకాశం ఉండదని స్పష్టం చేశారు. రామప్పను సందర్శించనున్న మిస్ వరల్డ్ పోటీ మహిళలకు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు తెలిపే విధంగా చర్యలు తీసుకుంటున్నామని, సుందరిమనుల పర్యటన దృశ్య అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. విలేకరుల సమావేశంలో



జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ మాట్లాడుతూ మిస్ వరల్డ్ పోటీ మహిళలు రామప్పను సందర్శించనున్న సందర్భంగా భారీ బందోబస్తు ఏర్పాటు చేశామని, ఆరోజు పర్యాటకులకు ఎలాంటి అనుమతి ఉండదని వివరించారు. పలు దేశాలకు చెందిన సుందరీమణులు పర్యటిస్తున్న సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకుని విజయవంతం చేయడానికి కృషి చేస్తున్నామని అన్నారు. జిల్లా పోలీసు యంత్రాంగం తీసుకుంటున్న ముందస్తు చర్యలకు ప్రజలు, పాత్రికేయులు సహకరించాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా పౌర సంబంధాల అధికారి యం. డి. రఫిక్, సిబ్బంది, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## కిశోరి వికాసంపై అవగాహన సదస్సు..



**మంత్రాలయం పల్లె వెలుగు ప్రతినిధి:** కోసిగి.బాల్య వివాహాలపై కిశోర బాలికలకు, తల్లిదండ్రులకు అవగాహన తప్పనిసరితో పాటు,కిశోర బాలికల సాధికారత మనందరి బాధ్యత అంటూ ఐసిడిఎస్ మంత్రాలయం ప్రాజెక్టు సూపర్ వైజర్లు కాత్యాయని, భాగ్యలక్ష్మి బాయి తెలిపారు.శుక్రవారం మండల పరిదిలోని సజ్జలగుడ్డం , జంపాపురం గ్రామాల యందు వేర్వేరుగా ఏర్పాటు చేసిన కిశోరి వికాసంపై వేసవి సెలవుల కార్యక్రమంలో భాగంగా సజ్జలగుడ్డం నందు సూపర్ వైజర్ కాత్యాయని, జంపాపురం నందు సూపర్ వైజర్ భాగ్యలక్ష్మి బాయి ఆద్వర్యంలో కిశోర బాలికలకు,తల్లిదండ్రులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,బాల్య వివాహాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ,18 సంవత్సరాల లోపు బాలికలకు పెళ్లి చేస్తే ప్రభుత్వ పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని, బాల సంజీవని ద్వారా గర్భవతులకు,బాలింతలకు పౌష్టికాహారం అందించడం జరుగుతుందని,శిశు మరణాలు జరగకుండా ఉండేందుకు అవసరమైన ఐరన్,ప్రొటీన్లు అందించే ఆహారం తీసుకోవాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు వనజాక్షి, రామలక్ష్మి,సరోజ,లక్ష్మి, భాగ్యలక్ష్మి,పెద్దక్క తదితరులు పాల్గొన్నారు..



## గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి ఎమ్మెల్యేచింతమనేని ప్రభాకర్

**దెందులూరు చీఫ్ బ్యూరో మే 9 పల్లె వెలుగు** "తమ గ్రామాలలో పూర్తి పరిశుభ్ర వాతావరణం నెలకోల్పే దిశగా కృషి చేయాలని" గ్రామ పంచాయతీ, సచివాలయ అధికారులకు, సిబ్బందికి , కూటమి నాయకులకు, కార్యకర్తలకు దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సూచించారు పెదవేగి మండలం వేగివాడ గ్రామంలోని బీసీ కాలనీలో శుక్రవారం ఉదయం స్థానిక కూటమి నాయకులతో కలిసి దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పర్యటించారు. గ్రామంలో ఉన్న రోడ్ల ను డ్రైనేజీలను దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా అధ్వానంగా ఉన్న రోడ్లపై సత్వరమే గ్రావెల్ ఏర్పాటు చేసి కాలనీవాసులకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని, అధ్వానంగా ఉన్న మురుగు నీటి డ్రెయినేజీ ల విషయంలో కూడా మరమ్మత్తులు చేపట్టాలని, గ్రామాల్లో ఎవరూ కూడా చెత్తను బహిరంగ ప్రదేశాల్లో వేయకుండా ఉండేలాగా ప్రజలకు అవగాహన కలిగించడంతోపాటు, చెత్తను తొలగించే విషయంలో కూడా పంచాయతీ అధికారులు ప్రత్యేక చొరవ చూపి గ్రామాలను అందంగా, ఆకర్షణీయంగా తీర్చిదిద్దడంలో కృషి చేయాలని, ఒక్క వేగివాడ గ్రామంలోనే కాకుండా దెందులూరు నియోజకవర్గ పరిధిలోని 85 గ్రామాల కూటమి నాయకులు, అధికారులు కూడా తమ గ్రామాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యేచింతమనేని ప్రభాకర్ సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు, పంచాయతీ, సచివాలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు



# అనంతపురం జిల్లాను అన్ని రంగాల్లో మూడవ స్థానానికి వచ్చేలా ప్రణాళిక వేసుకుని పని చేయాలి







## రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

అనంతపురం చీఫ్ బ్యూరో , మే 9 : పల్లె వెలుగు

అనంతపురం జిల్లాను అన్ని రంగాల్లో మూడవ స్థానానికి వచ్చేలా ప్రణాళిక వేసుకుని పని చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. గురువారం సాయంత్రం వజ్రకరూర్ మండలం, ఛాయాపురం గ్రామంలో హంద్రీనీవా సుజల స్రవంతి ( హెచ్ఎన్ఎస్ఎస్) కాలువ వెడల్పు పనులను పరిశీలించి అనంతరం ప్రజా వేదిక కార్యక్రమం అనంతరం హెలిప్యాడ్ వద్ద ఆర్టికల్చర్, ఏపీఎంఐపి, డ్వామా, గ్రౌండ్ వాటర్, అగ్రికల్చర్, డిఆర్డిఏ, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ, పిఆర్ ఎస్ఈ తదితర జిల్లా అధికారులతో రాష్ట్ర ముఖ్యమంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముందుగా తెలుగు జవాన్ మురళి నాయక్ చిత్రపటానికి పూలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ముఖ్యమంత్రివర్యులు మాట్లాడుతూ.. ఇరిగేషన్ కు సంబంధించి డ్రోన్స్ ను భిన్నమైన టైమ్స్ లో డిఫరెంట్ లేయర్స్ పెట్టుకొని, ప్రతిరోజు ఒక పని పెట్టుకొని రోజుకు ఎంత పనికి వినియోగించాము అనేది చూసుకోవాలన్నారు. మాన్యువల్ కి, డ్రోన్ వినియోగించడానికి తేడా ఉందో లేదో అని చూసుకోవాలన్నారు. ఐటీ టీం ద్వారా వీటిని ఎలా వినియోగించాలో తెలుసుకోవాలన్నారు. సాంకేతికను ఉపయోగించి డ్రోన్స్ పెట్టి రోజువారి ఒక పని అనుకొని బ్రేకప్ చేసి పీరియాడికల్ గా డ్రోన్స్ చెకప్ చేసుకుంటే మీకు ఒక అవగాహన వస్తుందన్నారు. కాబట్టి ఆ పని అనుకున్న సమయంలో అవుతుందా కాదా అని అంచనా వేసి దానిని బట్టి కాంట్రాక్టర్, సర్వీస్ ప్రొవైడర్ ని ముందుకు తీసుకెళ్ళేలా చేయాలన్నారు. అనుకున్న తేదీకన్నా ఒక రోజు ముందే పని పూర్తి అయ్యే విధంగా ఉండాలన్నారు. ఇక్కడ ఉన్న మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు కలిసి సమన్వయం చేసుకొని విజన్ 2047 కి సంబంధించి స్వరా?ంధ్రప్రదేశ్ లో భాగంగా వారు తమ నియోజకవర్గాలను ఏ విధంగా అభివృద్ధి చేసుకోవచ్చో అవగాహన వస్తుందన్నారు. ప్రాధాన్యత క్రమంలో ఏది ఎప్పుడు చేయాలనేది చూసుకోవాలని, ఆర్థిక పరంగానే కాకుండా మాములుగా అయ్యే పనులు చాలా ఉన్నాయని, వాటన్నింటినీ పూర్తిచేస్తే మంచి పేరు వస్తుందన్నారు. స్వరా?ంధ్రప్రదేశ్ బంగారు కుటుంబంకు సంబంధించి దత్తత తీసుకోవాలని, ఏఏ గ్రామాలు ఎక్కడెక్కడ ఉన్నాయో చూసుకోవాలని, ఆ లబ్ధిదారులను గుర్తించి దత్తత తీసుకోవాలన్నారు. ఇందుకోసం నియోజకవర్గం స్థాయిలో ఐదు మంది అధికారులను నియమిస్తున్నామని, జిల్లాలో ఉత్తమ అధికారిని స్పెషల్ అధికారిగా నియమిస్తామన్నారు. ఆంధ్రప్రదేశ్ లో పదివేల కిలోమీటర్లకుగాను 1,50,000 కోట్లు రోడ్ల నిర్మాణం కోసం ఖర్చు పెడతున్నామరన్నారు. రాష్ట్ర రహదారులను, పంచాయతీ రహదారులను కూడా అభివృద్ధి చేస్తామని, హైవే రోడ్లను పూర్తిగా ఔట్ సోర్సింగ్ కు ఇస్తామన్నారు. ప్రభుత్వం సమన్వయం చేసుకొని వాటిని నిర్వహణ ఉంటుందన్నారు. అవకాశాలను ఉపయోగించుకొని సక్రమంగా ప్రణాళిక వేయగలిగితే ఉద్యాన రంగంలో పురోగతిని సాధించవచ్చని, పౌల్ట్రీ రంగం తక్కువ ఉందని, పరిశ్రమ రంగాన్ని, సర్వీస్ సెక్టార్ కు సంబందించి అభివృద్ధి చేయాలన్నారు. అనంతపురం జిల్లాను అన్ని రంగాల్లో మూడవ స్థానానికి వచ్చేలా ప్రణాళిక వేసుకుని పని చేయాలన్నారు. జిల్లాలో అన్ని చెరువులకు నీరందించగలిగితే భూగరజేలాలు పెరుగుతాయని, ఇందుకు ప్రణాళికలు తయారు చేయాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఆర్థిక %ం% ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్, జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ప్రభుత్వ విప్ మరియు రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, జల వనరుల శాఖ సెక్రెటరీ సాయిప్రసాద్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, ఆర్టికల్చర్, ఏపీఎంఐపి, డ్వామా, గ్రౌండ్ వాటర్, అగ్రికల్చర్, డిఆర్డిఏ, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ, పిఆర్ ఎస్ఈ, తదితర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.









# ఎలక్ట్రానిక్స్ హెల్త్ మేనేజ్మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం మీద టెలికాన్ఫరెన్స్ సమీక్ష సమావేశం



## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి: డాక్టర్ గోపాలరావు

ములుగు జిల్లా బ్యూరో : మే 9 (పల్లె వెలుగు

ములుగు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం నుండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న వైద్యాధికారులతో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. గోపాలరావు నూతనంగా ప్రవేశపెట్టిన ఎలక్ట్రానిక్స్ హెల్త్ మేనేజ్మెంట్ ఇనార్మేషన్ సిస్టం మీద టెలికానారేన్స్ ద్వారా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు .ఈ సమీక్ష సమావేశంలో వైద్య అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ, ఈ. హెచ్. ఎం. ఐ. ఎస్ బిఎలక్ట్రానిక్స్ హెల్త్ మేనేజ్మెంట్ ఇనార్మేషన్ సిస్టం అనే కొత్త పోర్టల్ ను రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా చేపట్టిందని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వైద్య సేవల కొరకు వచ్చే వ్యాధిగ్రస్తులు, తమవెంట ఆధార్ కార్డుతో రావాలని, వారి వివరాలను మొదలు రిజిస్ట్రేషన్ యందు నమోదు చేసుకున్న తర్వాత వైద్యాధికారి వద్దకు పోవాలని, అచట రోగి లక్షణాలను అడిగి తెలుసుకుని, అట్టి వివరాలను వైద్యాధికారి ఈ పోర్టల్ లో నమోదు చేసి, ఏదేని పరీక్షలు అవసరమైనచో ల్యాబ్ టెక్నీషియన్ వద్దకు పంపించాలని, ల్యాబ్ టెక్నీషియన్ రోగి పరీక్షల వివరాలను పోర్టల్ లో నమోదు చేసుకొని, వైద్యాధికారి వద్దకు పంపించాలని అటు తరువాత వైద్యాధికారి రోగి లక్షణాలను బట్టి రాసిన మందుల కొరకు ఫార్మసీ ఆఫీసర్ వద్దకు పంపించాలని, అక్కడ కూడా రోగి తీసుకున్న మందుల వివరాలను పోర్టల్ యందు నమోదు చేసి మందులతో వ్యాధిగ్రస్తులకు చికిత్సను అందించాలని వైద్యాధికారులకు డి.ఎం. అండ్. హెచ్ .ఓ డాక్టర్. గోపాల్ రావు వివరించారు. ఈ ఎలక్ట్రానిక్స్ హెల్త్ మేనేజ్మెంట్ ఇనార్మేషన్ సిస్టం ద్వారా రోగి వివరాలు, రోగి వ్యాధి, చికిత్స వివరాలు ఈ పోర్టల్ లో సంక్షిప్తమై ఉంటాయని దీని ద్వారా మళ్లీ ఏదేని అవస్థతో గాని ,వ్యాధితో గాని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చినప్పుడు ఈ పోర్టల్ లో నిక్షిప్తమైన వివరాలు రోగికి ఉపయోగపడతాయని తెలిపారు. కావున ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్యాధికారులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే వ్యాధిగ్రస్తులకు ఆధార్ కార్డుతో రావాలని, వారికి అవగాహన కల్పించాలని టెలికానారేన్స్ ద్వారా వైద్యాధికారులకు డి.ఎం. అండ్ .హెచ్. ఓ వివరించారు. కార్యక్రమంలో ప్రోగ్రామ్స్ డాటా ఎంట్రీ ఆపరేటర్స్ సతీషులు పాల్గొన్నారు.

# భూమి కొలతలు లైసెన్స్ సర్వేయర్ల ఎంపిక

## మీసేవ కేంద్రాల ద్వారా మే 5 నుండి మే 25 వరకు దరఖాస్తులు చేసుకోవచ్చును

ములుగు జిల్లా బ్యూరో : మే 9 ( పల్లె వెలుగు



0oతంతంత లైసెన్స్ సర్వేయర్ల ఎంపిక మరియు శిక్షణ కొరకు భూమి కొలతలు మరియు రికార్డుల శాఖ వారిచే నోటిఫికేషన్ ఇవ్వబడినది. దిగువ తెలిపిన అర్హతలు గల అభ్యర్థులు మీ సేవా కేంద్రాల ద్వారా తేది 5 మే 25నుండి 17 మే 25 వరకు దరఖాస్తులుసమర్పించవచ్చును అని తెలియజేసినారు. అభ్యర్థుల అర్హతలు:ఇంటర్మీడియట్ (గణిత శాస్త్రం ఒక అంశంగా ఉండాలి) %--% కనీసం 60% మార్కులతో ఐటిఐ డ్రాఫ్ట్మెన్ (సివిల్) డిప్లొమా (సివిల్) బి టెక్ (సివిల్) లేదా ఇతర సమానమైన అర్హత ఎంపిక ఐన అభ్యర్థులకు జిల్లా ప్రధాన కేంద్రాలలో 50 పని దినాలు శిక్షణ ఇవ్వబడుతుంది అని తెలియజేశారు మరియు శిక్షణ రుసుము ఓసీ అభ్యర్థులు రూ.10,000, బీసీ అభ్యర్థులు రూ.5,000, ఎస్సీ / ఎస్ టి అభ్యర్థులు రూ: 2,500 చెల్లించవలసి ఉంటుంది అని తెలియజేసినారు. మరిన్ని వివరాల కోసం అభ్యర్థులు అసిస్టెంట్ డైరెక్టర్ సర్వే మరియు భూ రికార్డుల కార్యాలయము ములుగు 9440954673,9493316892 నంబర్లకు సంప్రదించ వచ్చునని జిల్లా కలెక్టర్ ములుగు ఒక ప్రకటనలో తెలియజేసినారు.

# ఆపరేషన్ సిందూర్'పై స్పందించిన ఆరెస్సెస్ అధినేత మోహన్ భగవత్

పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతిగా భారత బలగాలు చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' విజయవంతం కావడంపై రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆరెస్సెస్) సర్ సంఘ్‌చాలక్ మోహన్ భగవత్ హర్షం వ్యక్తం చేశారు. ఈ చర్య ద్వారా ఉగ్రవాదులకు గట్టి సమాధానం చెప్పిన భారత సైనిక దళాలను, కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన అభినందించారు. దేశ భద్రతను కాపాడే క్రమంలో పాకిస్థాన్‌పై కఠిన చర్యలు, అవసరమైతే దాడులు కూడా తప్పవని ఆయన అభిప్రాయపడ్డారు. కరా?టకలోని బెళగావిలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, పహల్గామ్‌లో అమాయక పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిని ఒక హేయమైన, పిరికిపంద చర్యగా అభివరి?ంచారు. దీనికి ప్రతిస్పందనగా చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' ద్వారా పాకిస్థాన్‌కు భారత్ సరైన రీతిలో బుద్ధి చెప్పిందని అన్నారు. "ఈ ఆపరేషన్, పహల్గామ్ దాడి బాధితులకు న్యాయం చేయడమే కాకుండా, దేశ ప్రజల ఆత్మగౌరవాన్ని, ధైర్యాన్ని ఇనుమడింపజేసింది" అని పేర్కొన్నారు. ఉగ్రవాద నిర్మూలనకు భారత సైనిక బలగాలు తీసుకుంటున్న అన్ని చర్యలకు తమ పూర్తి మద్దతు ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఇలాంటి క్లిష్ట సమయాల్లో భారతీయులందరూ ఏకతాటిపై నిలిచారని, దేశం మొత్తం సైన్యానికి అండగా ఉందని మోహన్ భాగవత్ అన్నారు. భారత సరిహద్దుల్లోని దేవాలయాలు, పౌర నివాసాలపై పాకిస్థాన్ సైన్యం జరుపుతున్న దాడులను ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ప్రస్తుత ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో, దేశ పౌరులందరూ ప్రభుత్వ మార్గదర్శకాలను, హెచ్చరికలను పాటించాలని సూచించారు. ఇలాంటి సమయాల్లోనే దేశ వ్యతిరేక శక్తులు పన్నే కుట్రలను సమర్థవంతంగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. జాతీయ భద్రతను పరిరక్షించుకోవడానికి పౌరులందరూ సమష్టిగా కృషి చేయాల్సిన ఆవశ్యకతను ఆయన నొక్కిచెప్పారు.

# భారతదేశ సైన్యానికి,ప్రభుత్వానికి సంఘీభావంగా ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ



ప్రొద్దుటూరు పల్లె వెలుగు మే 9 ప్రొద్దుటూరు గాంధీ రోడ్డు లోని గాంధీ విగ్రహం వద్ద నుంచి పుట్టపర్తి సర్కిల్ వరకు ప్రాణాలు కోల్పోయిన దేశ సైనికులకు నివాళులు అర్పిస్తూ భారత్ – పాకిస్తాన్ మధ్య జరుగుతున్న యుద్ధంలో భారత దేశ సైన్యానికి,ప్రభుత్వానికి సంఘీభావంగా ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ జెండాలతో,కాగడాలతో,కొవ్వొత్తులతో భారీ ర్యాలీ ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం పుట్టగుండ్లపల్లి తాండా గ్రామం నందు నివాసం ఉండే మన జవాన్ మురళి నాయక్ మన దేశం కోసం వీర మరణం పొందారు వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని రెండు నిమిషాలు మౌనం పాటించడం జరిగింది.తమ ప్రాణాలను పణంగా పెట్టి దేశానికి రక్షణ కవచంగా నిలుస్తున్న మన భారత జవాన్లకు మనమందరం సంఘీభావం తెలపాలని అందరికీ తెలియజేయడం జరిగింది తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి మాట్లాడుతూ పాకిస్తాన్ లో కొంతమంది ఉగ్రవాదులు ఆ ప్రభుత్వం అండదండలతో గాని మిల్ట్రీ అండదండలతో గాని అక్కడ పెంచి పోషించి మన భారత గడ్డ మీదకి వచ్చి మన ప్రజలకు మన సైనిక స్థావరాలకు ఇబ్బంది కలుగజేసినప్పుడు మాత్రం దీటుగా జవాబు ఇవ్వాల్సిన అవసరం మన దేశానికి ఉంది.ఈ సమయంలో మనం యావత్ భారతం కులాలకు అతీతంగా మన భారతదేశ సైన్యానికి అండదండగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సైనికులు,నాయకులు,కార్యకర్తలు,ప్రజలు భారీగా పాల్గొన్నారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1 Phone No 9849499960,9059696959 Email id: pallevelugunews9@gmail.com